ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

ఉదయం ★ ★ Regd A-309.

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

110566

సంపుటి: 3 సంచిక 161 * సికిందరాబాద్ 15-3-1963 శుక్రవారం * 6 పేజీలు 7 నయా పైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు 28–00	రు. 23–00
అర్ధ సంవత్సరానికి	రు 15–00	రు 12–50
మూడు నెలలకు	రు. 8–00	రు. 6–20

ప్రతిఒక్కరు కోరునది...
గవర్నర్ జోడీ బీడీలు
ముఖ్యమైన రైల్వే స్టేషన్ కోట్లలోను దొరుకును
GOVERNOR BEEDI FACTORY, MADRAS-12
Distributors. S. K పాషా
1854 మహాన్‌రోడ్ సికిందరాబాద్ A.P

ఆహారోత్పత్తి దెబ్బతినని విధంగా నదీజలాల వివాద పరిష్కారం

కేంద్ర ప్రభుత్వానికి, ప్లానింగ్ కమిషన్‌కు ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి అభ్యర్థన

పట్టుదలకువస్తే ఆంధ్రులు వెనుకంజ వేయటం ఎంతమాత్రం జరగదని హెచ్చరిక

హైదరాబాద్ మార్చి 14

కేంద్రం, ప్లానింగ్ కమిషన్ గుల్జారీ నివేదికపై నిర్ణయం గైకొనేటప్పుడు మొత్తం దేశ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకోవాలని, ఆహారోత్పత్తికి భంగకరమైన నిర్ణయాన్ని గైకొనరాదని రాష్ట్రఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖా మాత్యులు శ్రీ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు ఇక్కడ అన్నారు.

"మహారాష్ట్ర మైసూరు రాష్ట్రాలు పొరుగు రాష్ట్రాలు, ఆంధ్రులు శాంతిప్రియులు అని కేంద్రం భావించే అది కేవలం పొరపాటేనని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి హెచ్చరించారు

మహారాష్ట్ర మైసూరు రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఏమాత్రం తీసిపోయింది కాదని ఆయన అన్నారు.

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల పద్దులపై మూడురోజులపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పైవిధంగా ఉద్ఘాటించారు

గుల్జారీ నివేదికపై నిర్ణయం గైకొనడంలో అన్యాయం జరిగితే దానిని ప్రతిఘటించడానికి ప్రజల్ని సమీకరించడంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు సూచనకు సమాధానమిస్తూ అలా జరిగే సమస్య మరింత క్లిష్టతరం కాగలదనే అంటూ అవసరమైతే న్యాయమైన లక్ష్యాన్ని సాధించటానికి రాష్ట్ర ప్రజలందరిని సమీకరించటానికి వెనుదీయబోమని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అన్నారు

1951 ఒప్పందంపై ఆంధ్రప్రభుత్వ వైఖరిని మంత్రి పునరుద్ఘాటించారు 1951 ఒప్పందాన్ని తోసి రాజనానికి మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వము యత్నిస్తున్నవని ఆయన అన్నారు. కృష్ణాగోదావరి నదీజలాల సంపదిని అనవసరాలను జాగ్రత్తగా పరిశీలించిన పిదప ఈ నదుల ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను కూడా జాగ్రత్తగా యోచించిన పిదప 1951 ఒప్పందాన్ని చేయకోడం జరిగిందని మంత్రి వివరించారు. రాష్ట్రాల సరిహద్దుల పునర్విభజన ఫలితంగా ఏర్పడిన కొన్ని విషయాలలో కొన్ని సర్దుబాటు చేసుకోడానికి అభ్యంతరమేమీ లేదని ఆయన అన్నారు

మేము ఆంధ్రులము సౌమ్యులము

(మిగతా రేవ పేజీలో)

శాస్త్రీయ దృక్పథం ఆవశ్యకత

ప్రధాని నెహ్రూ అభిభాషణ

రాయపూర్ మార్చి 14 (పి టి ఐ)

మానవాభ్యున్నతికోసం విజ్ఞాన శాస్త్రాన్ని వీలైనంత ఎక్కువగా వినియోగం చేసుకొనే దృష్ట్యా దేశంలో "శాస్త్రీయ వాతావరణాన్ని" నెలకొల్పవలసిన అవశ్యకతను ప్రధాని మంత్రి నెహ్రూ నొక్కి చెప్పారు. ఈ వాతావరణాన్ని కల్పించడంలో ప్రస్తుతతరం వారు ముందడుగు వేయాలని అన్నారు.

దాదాపు 87 లక్షల రూపాయల వ్యయంతో ఇక్కడ నిర్మితమైన ఇంజనీరింగ్ కాలేజీ భవనానికి ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు.

అదనపు శిస్తుచటం చెల్లదంటూ హైకోర్టులో రిట్ పిటిషన్

హైదరాబాదు, మార్చి 14 (ఎ.ఎన్.ఎస్.)

ఇటీవల సవరించిన రూపంలో 1912 సంవత్సరపు అదనపు శిస్తుచటం చెల్లదంటూ శ్రీ యుతులు వి లక్ష్మీనారాయణ డి సూర్యనారాయణమూర్తి గోకేంద్రమహంతి అనే శ్రీకాకుళం జిల్లా పోంపేట గ్రామస్థులైన రైతులు కాకులదేవిన రిట్ పిటిషను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ జానిరెడ్డి నిన్న పరిశీలనకు స్వీకరించారు

అదనపు భూమిశిస్తు వసూలును నిలిపివేయాలని కోరుతూ దాఖలు చేసుకొన్న దరఖాస్తుపై న్యాయమూర్తి ప్రతివాదులైన రాష్ట్ర ప్రభుత్వానికి (శ్రీ) శాకుంతలజిల్లా కలెక్టర్‌కు నోటీసు జారీచేశారు.

(శ్రీ) పి.ఎ. చౌదరి శ్రీమతి వెంకాయమ్మ దరఖాస్తుదారుల తరపున హాజరైనారు.

గుల్జారీ సంఘం ఇంజనీర్ల బృందంగాకాక రాజకీయ వాదులవలె వ వహరించినదని వ్యాఖ్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 14

"మహారాష్ట్ర మైసూరు రాష్ట్రాలు పొరుగు రాష్ట్రాలు, ఆంధ్రులు శాంతిప్రియులు అని కేంద్రం భావించే అది కేవలం పొరపాటేనని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి హెచ్చరించారు

మహారాష్ట్ర మైసూరు రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఏమాత్రం తీసిపోయింది కాదని ఆయన అన్నారు.

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల పద్దులపై మూడురోజులపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పైవిధంగా ఉద్ఘాటించారు

గుల్జారీ నివేదికపై నిర్ణయం గైకొనడంలో అన్యాయం జరిగితే దానిని ప్రతిఘటించడానికి ప్రజల్ని సమీకరించడంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు సూచనకు సమాధానమిస్తూ అలా జరిగే సమస్య మరింత క్లిష్టతరం కాగలదనే అంటూ అవసరమైతే న్యాయమైన లక్ష్యాన్ని సాధించటానికి రాష్ట్ర ప్రజలందరిని సమీకరించటానికి వెనుదీయబోమని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అన్నారు

1951 ఒప్పందంపై ఆంధ్రప్రభుత్వ వైఖరిని మంత్రి పునరుద్ఘాటించారు 1951 ఒప్పందాన్ని తోసి రాజనానికి మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వము యత్నిస్తున్నవని ఆయన అన్నారు. కృష్ణాగోదావరి నదీజలాల సంపదిని

(మిగతా రేవ పేజీలో)

ఇండియా ఆఫీసు లైబ్రరీ యాజమాన్యంపై టిల్నీ ప్రకటన

నిరసన తెలియజేసే ప్రశ్నలాదని రాజ్యసభలో శ్రీ కబీర్ వివరణ

న్యూఢిల్లీ మార్చి 4 (పి.టి.ఐ)

బ్రిటన్ కామన్వెల్త్ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ జాన్ టిల్నీ ఇటీవల చేసిన ప్రకటనవల్ల ఇండియా ఆఫీసు లైబ్రరి గురించి ఇండియా అభిప్రాయంలో ఎట్టి మార్పు ఉండబోదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖామంత్రి (శ్రీ) హుమాయూన్ కబీర్ నేడు రాజ్యసభలో అన్నారు.

ఇండియా ఆఫీసు లైబ్రరి అవిభక్త భారత దేశానికి చెందినదికాబట్టి దాని యాజమాన్యం ఇండియా పాకిస్తాన్‌లకు సంక్రమించాలన్న ఇండియా అభిప్రాయమని ఆ అభిప్రాయంలో ఎట్టి మార్పులేదని ఆగస్టు (శ్రీదయాల్ భాయి పటేల్‌కు సమాధానమిస్తూ అన్నారు.

లైబ్రరి బ్రిటిష్ ప్రభుత్వ ఆస్తి అని బ్రిటిష్ ప్రభుత్వ న్యాయవాదులు ప్రభుత్వానికి సూచించినట్లు శ్రీ జాన్ టిల్నీ ప్రకటించారు. ఆయన ప్రకటనవల్ల ఇండియా అభిప్రాయంలో మార్పుకలిగినదేమీ లేదు కాబట్టి ఈ ప్రకటనకు వ్యతిరేకంగా నిరసన తెలియజేసే ప్రశ్న లాదని శ్రీ కబీర్ అన్నారు.

జంట నగరాలలో బంగారం, వెండి దుకాణాల మూసివేత

హైదరాబాద్, మార్చి 14

బంగారం కంట్రోలు ఉత్తర్వులపట్ల నిరసనతో జంట నగరాలలోని బంగారం, వెండి, ఎఱ్ఱల వర్తకులు తమదుకాణాలను నేడు మూసివేశారు.

మరో రెండు రోజులపాటు ఈ హరాళ్ కొనసాగుతుంది. బంగారం కంట్రోలు బోర్డువెఖ్ఖ సహాయకారిగా లేనందున ఈ హరాళ్‌ను జయప్రదం చేయాలని హైదరాబాద్ వ్యాపారస్థుల సంఘం కార్యదర్శి వర్తకులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ నరోన్హా మొంబాసాలోని సమితి రహదారా శిబిరం సందర్శన

న్యూఢిల్లీ మార్చి 14 యు ఎన్.ఐ

సమితి దళానికి చెందిన భారత బ్రిగేడి కమాండర్ బ్రిగేడియర్ ఆర్. ఎన్. నరోన్హా మొంబాసాలోని సమితి రహదారాశిబిరాన్ని నేడు సందర్శించారు. ఆయన భారత దేశానికి తిరిగి వస్తూ ఆయన మొంబాసాలో ఆశిబిరాన్ని సందర్శించారు.

గత వారంలో నెలకొల్పిన ఈ శిబిర నిర్వహణాంశాలు ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్టు పత్రికలకు విడుదల చేసిన అధికార ప్రకటనవల్ల తెలుస్తున్నది.

శ్రీ జె.వి. నరసింగరావుకు విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షపదవి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14

రాష్ట్రప్రభుత్వ నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖ మాజీ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులుగానియమితులైనారు.

(శ్రీ) జె. వి. నరసింగరావు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగా వున్నప్పుడు తెలంగాణా ప్రాంతంలో గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరా పథకాలను అమలు పరచడానికి విశేషకృషి సలిపారు.

ఏప్రిల్ 21 న కరాచీలో కాశ్మీర్ సమస్యపై మరో సమావేశం

అభిప్రాయ భేదాలు తొలగకపోగా చర్చలు కొనసాగించడానికిఉభయపక్షాలఅంగీకారం

కలకత్తా మార్చి 14 (పి. టి ఐ)

కాశ్మీర్ తత్సంబంధ విషయాలపై ఏప్రిల్ 21వ తేదీనాడు కరాచీలో ఐదవదఫా చర్చలు జరపడానికి భారత పాకిస్తాన్ ప్రతినిధి వర్గాలు నిర్ణయించినట్టు ఉభయ ప్రతినిధి వర్గాలకు సన్నిహితమైన వర్గాలవారు నేటిరాత్రి ఇక్కడ విలేకరులకు తెలిపారు.

చాల్గపమట్టం చర్చలుకరాచీ సమావేశంనాటి భిన్నాభిప్రాయాలు ఏమాత్రం తగ్గకుండానే ముగిసినది ఉభయ పక్షాలమధ్య అంగీకారం కుదిరిన ఒకేఒక అంశం చర్చలు కొనసాగించాలన్నదే అ ప్రకారమే సర్దార్ స్వరణ్ సింగ్ (శ్రీ) బుల్చార్ అలీ భుట్టో ఏప్రిల్ 21వ తేదీనాడు కరాచీలో చర్చలు ఐదవ ఘట్టం కొనసాగించడానికి నిర్ణయించారు.

పాక్ సూచనలు

నేటి చర్చలలో కాశ్మీర్ పై సంభాషణల భాగంచాలా తక్కువ. పాకిస్తాన్ ప్రతినిధులుకొన్నిసూచనలుచేశారు కాని ఆ సూచనలు నేటి సమావేశంలో చర్చనీయాంశాలు కాలేకపోయినవి. అందువల్ల చర్చలను వాయిదా వేయడానికి ఉభయ ప్రతినిధివర్గాల వారుకులు నిర్ణయించారు.

ఇతర సమస్యలకు విడిగా సమావేశం

తూర్పు సరిహద్దు (అస్సాం త్రిపురలలో తూర్పు పాకిస్తాన్ సరిహద్దు) వివాదం, పశ్చిమ సరిహద్దు వివాదం, అస్సాంలోకి సరిహద్దులోని యితర భారతీయ రాష్ట్రాలలోకి అక్రమప్రవేశాల సమస్యలపై విడిగా ఒక మంత్రి వర్గ స్థాయీ సమావేశాలు జరుపుకోవాలని కూడా వారు అంగీకరించారు.

ఇటువంటి సలహాను మొదట రావల్పిండి సమావేశంలో సర్దార్ స్వరణ్ సింగ్ చేసినట్టు నేడు వెల్లడించారు.

ఈ సమస్యలపై ప్రత్యేక మంత్రివర్గ స్థాయీ సమావేశం జరిగేముందు దౌత్యస్థాయిలో కొంత ప్రాథమిక పరిశీలన జరుగుతుంది.

నేడు చాలా పొద్దుపోయేవరకు ఇంకా మళ్ళీ చర్చలు జరిగే అవకాశాలు ఉన్నటు కనిపించలేదు ఆఖరుక్షణంలో పాకిస్తాన్ కాశ్మీర్ గురించి కొన్నికొత్త అంశాలు తెచ్చినది. కానిలో ఐదవ సమావేశం ఏర్పాటుకు భారత ప్రతినిధి వర్గం అంగీకరించినది.

ఈ కొత్త అంశాలేమిటో ఆ వర్గాలవారు వెల్లడించలేదు. అయితే అవి ఉభయ పక్షాలు ఇదివరకు అంగీకరించిన అంశాల పరిధిలోకి రావని అన్నారు.

సంయుక్త చర్చల విషయంలో ఇండియా ఎప్పుడూ కఠిన వైఖరిని అవలంబించబోదని పాకిస్తాన్ ఎటువంటి కొత్త సూచనలు తెచ్చినా పరిశీలించడానికి ఎప్పుడూ సిద్ధమేనని వారు వివరించారు

మౌలికమైన విభేదాలు

మౌలికమైన విభేదాలు కలకత్తా చర్చలకు ముందుఎలాఉన్నాయో ఇపుడు అలాగే ఉన్నప్పటికీ ఉభయదేశాల మధ్య స్నేహసంబంధాలు ఉండేటట్టు

(మిగతా రేవ పేజీలో)

కలకత్తా చర్చలు లాభదాయకమేనని (శ్రీ)భుట్టో అభిప్రాయం

కలకత్తా మార్చి 14 (పి. టి. ఐ.)

కాశ్మీర్ చర్చలలో ఏమైనా ప్రగతి సాధించారాలన్న ప్రశ్నకు "ఔనన్న దే సమాధానమని పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ జెడ్. ఎ. భుట్టో నేడిక్కడ అన్నారు.

పరిష్కారం కనుగొనేవిషయంలో ముందుకుపోగలేకపోయాము కాని ఆ వాతావరణంలోనుంచి బయటికి చిల్లుకొని రాగలిగాము. విధానసంబంధమైన ఈ వ్యవహారమంతాజరిపి వాతావరణాన్ని స్పష్టంచేశాము. పరిష్కారపు చర్చలకు మరింత అనుకూలమైన, లాభసాటి చర్చలుజరపడానికి అనుగుణమైన పరిస్థితులు వాతావరణం కల్పించాము అని ఆయన అన్నారు.

1964 కల్లా డోర్నకల్ విజయవాడ సెక్షన్ డబుల్ లైన్‌గా మార్పు

సికిందరాబాదు, మార్చి 14 (ఎ ఎన్ ఎస్.)

డోర్నకల్-విజయవాడ సెక్షన్‌ను డబుల్ లైనుగా మార్చడం 1964 అంతానికల్లా పూర్తిభాగాలదని సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (సికిందరాబాదు శాఖ) శ్రీ జె మతన్ నేడు ఇక్కడ సూచించారు

డివిజనల్ రైల్వే సలహాసంఘం 41వ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

ముఖ్యమైన ప్యాసెంజర్ రైళ్లలో పడుకోవడానికి కోచ్‌ల ఏర్పాటు చేయనున్నట్టు కమిటీలో వెల్లడి అయినది.

రాష్ట్రంలో రోడ్లమైలేజి పెంపుదలకు కృషి

అసెంబ్లీలో బడ్జెట్ పద్దును ప్రతిపాదిస్తూ మీర్ అహమద్ అలీఖాన్ వివరణ

హైదరాబాదు, మార్చి 14 (పి టి. ఐ.)

అఖిలభారత సగటు స్థాయికి సమంగా రాష్ట్రంలో రోడ్లమైలేజిని తృతీయ ప్రణాళికలో అధికం చేయాలని సంకల్పించినట్టు భవనాలు కమ్యూనికేషన్ల మంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్ నేడు అసెంబ్లీలో తెలిపారు.

అఖిలభారత స్థాయిలో సగటున వంద చదరపుమైళ్ళకూ 25 మైళ్ళరోడ్డు ఉన్నది. పబ్లిక్ వర్క్స్ క్రిందనమారుతు. 14.54కోట్ల పద్దులను ప్రతిపాదిస్తూ మంత్రి పై విషయం తెలిపారు.

రాష్ట్రంలో సగటున వందచదరపు మైళ్ళకూ 18మైళ్ళ రోడు ఉన్నదని. అంటే దేశ సగటుస్థాయికి పదుమైళ్లు తక్కువని ఆయన అన్నారు.

"32-పబ్లిక్ వర్క్సు" అనే డిమాండు క్రింద రూ. 3 65 29,000 లు మించని మొత్తం, "49- పబ్లిక్ వర్క్సుపై పెట్టుబడి, అనే డిమాండు క్రింద రూ. 3 89,29,000 లు మించని మొత్తం ప్రభుత్వానికి మంజూరు చేయవలసిందిగా సభవారిని కోరుతున్నాను.

ఆంధ్రప్రాంతంలో ప్రభుత్వ రోడ్ల నిర్మాణానికి నిర్వహణకు సంబంధించిన పనిని ఇప్పటికీ విడిగానే రహదార్ల శాఖ నిర్వహిస్తున్నది. కాగా తెలంగాణా ప్రాంతంలో పబ్లిక్‌వర్క్సు శాఖకు చెందిన (రోడ్ భవనాల) డివిజన్లు ఈ పనిని నిర్వహిస్తున్నాయి. తెలంగాణాలో అవలంభిస్తున్న యీ పద్ధతిని ఆంధ్ర ప్రాంతానికి కూడా వర్తింపచేసే విషయం గురించి ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నది.

జాతీయ రహదార్లకు సంబంధించిన పనులను రాష్ట్ర రహదార్ల శాఖ ఏజన్సీ పద్ధతిమీద నిర్వహిస్తున్నది. ఈ పద్ధతి ప్రకారం పనుల ఖర్చులో పడున్నర శాతం మొత్తాన్ని ఎజన్సీ రుసుం క్రింద కేంద్రప్రభుత్వం చెల్లిస్తుంది. ఇక మిగిలిన రోడ్ల విషయంలో క్రమ క్రమంగా పెద్దతరహా జిల్లారోడ్లు. గ్రామరోడ్లు అన్నింటిని తమ అజమాయిషీలోనికి తెచ్చుకుని చిన్నతరహా జిల్లారోడ్లను గ్రామరోడ్లను స్థానికసంస్థల అజమాయిషీకి వదలడమే ప్రభుత్వ విధానం. ఈ విధానాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ద్రవ్యం సమకూరినప్పుడెల్లా ఆంధ్రప్రాంతంలో పెద్దతరహా జిల్లారోడ్లను స్థానిక సంస్థలవద్దనుంచి స్వాధీనం చేసుకుంటున్నది. రాష్ట్ర రహదార్లు ఇదివరకునుంచే ప్రభుత్వం ఆధీనంలో వున్నాయి.

మూడవ పంచవర్ష ప్రణాళిక

మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడవ ప్రణాళిక ప్రారంభం నాటికి గల రాష్ట్ర రోడ్ల పొడవు 10,039 మైళ్లు అంటే ఆంధ్రలో 6403 మైళ్ళు తెలంగాణాలో 3636 మైళ్ళు. దీనినిబట్టి మన రాష్ట్రంలో సరాసరిని 100 చదరపు మైళ్ళ ప్రాంతంలో 18 మైళ్ళ పొడవు గల రోడ్లున్నాయన్నమాట. కాగా అఖిల భారత స్థాయిలో సరాసరిని 100 చదరపుమైళ్ళకు 25 మైళ్ళ పొడవు గల రోడ్లున్నాయి. మూడవపంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్రంలోని రోడ్ల పొడవును కనీసం అఖిలభారత సరాసరి స్థాయికైనా పెంచాలని సంకల్పించబడింది. అయితే దీనిని సాధించడమన్నది నిధుల లభ్యతపై ఆధారపడి వుంటుంది.

జాతీయ రహదార్లు

రాష్ట్ర బడ్జెటులో కేవలం ఆంధ్ర ప్రాంతంలోని జాతీయ రహదార్ల

(మిగతా రేవ పేజీలో)

రాజ్యసభ సభ్యుడు శ్రీ జైనారాయణ్ వ్యాస్ కాలధర్మం

న్యూఢిల్లీ, మార్చి 14 (పి. టి. ఐ.)

రాజస్థాన్ మాజీ ముఖ్య మంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు శ్రీ జైనారాయణ్ వ్యాస్ నేడు ఇక్కడ కాలధర్మం చెందారు ఆయన వయస్సు 64.

రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేయడానికి ఇతోధిక కృషి

ఖిలాయ్ సభలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

ఖిలాయ్ మార్చి 14. (పి. టి. ఐ)

చైనా దురాక్రమణ ఫలితంగా దేశం దిగ్భ్రమకు గురయినదనీ దానిని అధిగమించే నిమిత్తం ఉత్పత్తిని అధికం చేయడానికీ, రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేయడానికి తీవ్రమైన కృషి అవసరమనీ ప్రధాని నెహ్రూ నేడు విజ్ఞప్తి చేసారు.

ఖిలాయ్ ఉక్కు ఫ్యాక్టరి కార్మికుల సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా విజ్ఞప్తి చేసారు

ప్రపంచ మార్కెట్‌లో పోటీచేయగలిగేందుకై తక్కువ ధరలలో నాణ్యమైన వస్తువులను ఉత్పత్తి చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేసారు.

ప్రధాని నెహ్రూ తమ 40 నిమిషాల ప్రసంగంలో వ్యవసాయోత్పత్తిని అధికం చేయవలసిన అవశ్యకతను వివరించారు.

దేశంలో ప్రాతిపదిక పరిశ్రమలను మరింత ఎక్కువగా నెలకొల్పాలని ఆయన వక్కాణించారు.

ఇండియాపై దాడిజరపడానికికొన్ని సంవత్సరాలుగా చైనా సన్నాహాలు చేసుకొన్నదని ఆయన అన్నారు.

శాంతి కాముక మైన భారతదేశం సైనిక సన్నాహాలకు పూనుకొనేట్టుగా

(మిగతా రేవ పేజీలో)

ఖిలాయ్ కర్మాగారపు వర్కర్లకు సోవియట్ రాయబారి అభినందనలు

ఖిలాయ్ మార్చి 14 (పి టి.ఐ.)

1963 సంవత్సరపు ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణీతకాలానికి ముందేపూర్తి చేసినందుకు ఖిలాయ్ ఉక్కుకర్మాగారపు వర్కర్లను. సోవియట్ నివాసులను అభినందిస్తూ ఇండియాలోని సోవియట్ రాయబారి శ్రీ బెనిడిక్టోవ్ ఒక సందేశంపంపారు

నిర్ణీత కాలానికి పూర్వమే ఉత్పత్తి లక్ష్యాన్ని పూర్తిచేయడంవల్ల, భారత కార్మికులు ఉక్కు ఉత్పత్తిలో అధునాతన పరికరాలను ఉపయోగించుకోవడంలో నైపుణ్యం సంపాదించినట్లు విదితమవుతున్నదని ఆయన అన్నారు.

ఉమ్మడి ఆచారం!

పొగమేఘాలు—మీరాకకు నిదర్శనమా!



ఉత్తరాపేక్షగల కార్యాలయమునకు వ్యాపార రీత్యా వెళ్లినప్పుడు, మీ ఆగమన సూచకంగా దట్టమైన సిగరెట్ పొగమేఘాలుగాని, మీ రాకకు నిదర్శనంగా నేలమీద సిగరెట్ పీకలు, అగ్గిపుల్లల శేషిగాని రూడిగా వుండ అవసరం లేదు.

దూమపానమునకు, బహుళీకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా



ఇవి చివరి దమ్ము వరకూ మంచివి

తయారీదారులు: గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి-5తి.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 619 T&L

Greens Advtg.

నదీ జలాల వ్యవహారం :

ప్రధాని నెహ్రూకు ముఖ్యమంత్రి లేఖ

కేంద్ర నిర్ణయంరాష్ట్రానికి అనుకూలంగాలేకపోతే పరిస్థితి చేయిదాటిపోగలదని హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 14

గుల్జారీకమిషన్ రిపోర్టు ఆధారంగా నదీజలాల వ్యవహారంపై కేంద్రప్రభుత్వం గైకొంటున్న నిర్ణయాన్నిగురించి ఢిల్లీనుండి ఇక్కడికి అందుతున్న సమాచారాన్నిబట్టి రాష్ట్రప్రజలలో వ్యాపిస్తున్న ఆందోళనను తెలియజేస్తూ ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి ప్రధానికి ఒక లేఖ వ్రాసినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రానికి వ్యతిరేకంగా గనుక నిర్ణయం జరిగేపక్షంలో ప్రజలు రెచ్చిపోయి అదుపుతప్పి వ్యవహరించే ప్రమాదముందని శ్రీ సంజీవరెడ్డి ప్రధానికి వ్రాసిన మర్యాదపూర్వమైన లేఖలో పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

శ్రీ సుబ్బారెడ్డి ప్రముఖ ఇంజనీరు డాక్టర్ కే. యల్. రావుతోసహా ఆంధ్ర పార్లమెంటు సభ్యులతో నిరంతరం సంబంధం పెట్టుకొనిఉంటున్నారు

గుల్జారీ సంఘం నివేదికపై అనుకూలంగా తీర్పును యిచ్చేట్టుగా, మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంపై తెస్తున్న ఒత్తిడివల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలలో గొప్ప ఆందోళన బయలుదేరిందన్న విషయాన్ని ముఖ్యమంత్రి

(మిగతా రేవ పేజీలో)

రాష్ట్రపతి భవనంలో విద్యుచ్ఛక్తి నీటివ్యయం తగ్గించడానికి చర్యలు

న్యూఢిల్లీ, మార్చి 14 (పి టి ఐ.)

రాష్ట్రపతి భవన్‌లో అయ్యే విద్యుచ్ఛక్తి, నీరు వ్యయాన్ని పరిశీలించి ఏ విధంగా తగ్గించవచ్చో సూచించవలసిందిగా రాష్ట్రపతి రాధాకృష్ణన్ తనకు చెప్పారని గృహనిర్మాణాల శాఖా మంత్రి మెహర్ చంద్ ఖన్నా నేడు లోకసభలో వెల్లడించారు.

రాష్ట్రపతి భవనంలోని ఇళ్ళలో విద్యుచ్ఛక్తి, నీరు వ్యయం గురించి శ్రీ ద్వివేదీ అడిగిన ప్రశ్నకు మంత్రి పై విధంగా సమాధాన మిచ్చారు.

పంచాంగం

శుక్రవారం

15-3-1963

శ్రీ శుభకృత్ సంవత్సర ఫాల్గుణ బహుళ పంచమి రాత్రి 12-51 వరకు విశాఖ తెల్లవారుజామున 5-16 వరకు వర్జ్యం ఉదయం 8-31 మొదలు 10-26 వరకు.

వ్యాపారస్థులకు:- వేడిబంగారాలు నిలకడ ప్రతిమాలు తేజి నూనెలు మోరిది, కందులు పెరుగుదల

రైతులకు- విత్తనములు అల్లుటకు శెట్లు నాటుటకు. బావులు తవ్వుటకు మంచిది

మంచిచెడలు:- ప్రయాణాలకు దేవతాకార్యాలకు వృత్తి వ్యాపార వృద్ధికి నూతన ఉద్యోగములో చేరుటకు గృహప్రవేశము. క్రొత్తవారి పరిచయముకు అధికారులతో సంప్రదింపులకు సంఘ కార్యాలకు మంచిది

అదృష్ట సంఖ్యలు:- 6-8-1

ఆంధ్రభూమి

శుక్రవారం మార్చి 15. 63

దాయబారుల అత్యాసక్తి

పాకిస్తాన్ ప్రతినిధి వర్గంతో

కలకత్తాలో చర్చలు జరుపుతున్న భారత ప్రతినిధివర్గం, ఒక అంశాన్ని కొంత వరకూ చర్చించి చివరకు వదలివేసిందట- చైనా - పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడిక ఫలితంగా మన కేంద్ర ప్రభుత్వానికి కలిగిన అపోహల ప్రసక్తి మొదట వచ్చిందటగాని. మనకు సంతృప్తికరమైన సమాధానం పాకిస్తాన్ యిచ్చే వరకూ అదే చర్చిస్తే సంప్రదింపులే విఫలం కావచ్చునని నిశ్చయపడి ఆ అంశాన్ని అంతటితో వదలివేశారట.

అది పాకిస్తాన్‌కు మొదటి విజయం. ఆ ప్రసక్తి తీసుకువస్తేనే చర్చలు విఫలమవుతాయనే భయాన్ని మనలో కలిగించడంలో వాళ్లు కృతకృత్యులయ్యారంటే. ఎవరిదిపై చెయ్యో బోధపడుతున్నది. చానోళ్ళ అక్రమ ఒడంబడిక చేసుకుంది. మన భూభాగాన్ని అన్యాక్రాంతం చేసింది ఐనప్పటికీ మనం మారు మాటాడకూడదు: అన్యాయాన్ని దిగమింగేసి చర్చలకు అంగీకరించాలి. అదీ అంగీకరించాము. మనకు భూదేవి ఓర్పును మించిన ఓర్పు అంతులేని మర్యాద. యిచ్చి పుచ్చుకునే బాదార్యం - అన్నీ ఉన్నాయి. అప్పటికీ ఫలితం లేకపోయింది చర్చలలో కొత్త అంశాలు రాలేదు; ఎక్కడున్న గొంగళి అక్కడే ఉంది. సహనమొక్కటే మనకు మిగిలింది

పోగా కలకత్తాచర్చలలో మరొక విచిత్రం ఉంది. రంగస్థలం మీద సమావేశం జరుగుతూంటే నేపథ్యంలో యిద్దరు పెద్దమనుషులు కూర్చున్నారు ఈ చర్చలతో వారికి ప్రత్యక్ష సంబంధం లేదు. కాని పరోక్ష సంబంధం చాలా ఉన్నటుంది: లేకపోతే అమెరికన్ రాయబారి గాల్ బ్రెయిత్ బ్రిటిష్ రాయబారి గోర్ బూత్ ఉభయులూ యిదే సమయంలో కలకత్తాలో కూర్చుని చర్చలు ఏకణంలో ఎలా నడుస్తున్నాయో శ్రద్ధగా తెలుసుకోవడం దేనికి? మాట సహాయం కావలిస్తే అందుబాటులో ఉంటానని గాల్ బ్రెయిత్ అనడం దేనికి? ఇద్దరు పెదమనుషులూ అలా పెరటి గుమ్మంలో కూర్చోవడం కొంచెం పద్దూరంగానే ఉంది

అలాగనడం అరాయబారులు సదుద్దేశాలను శంకించడం కాదు. కాశ్మీర్ సమస్య స్నేహపూర్వకంగా పరిష్కారం కావాలని శిఖరాగ్ర సమావేశాలకు కోరుకోవడం సమంజసమే కావచ్చు ముఖ్యంగా అమెరికాకు పాకిస్తాన్‌లో స్వప్రయోజనాలు చాలా ఉన్నాయి పాక్ ఆక్రమిత కాశ్మీర్ భాగంలో కూడా అమెరికన్ మిలిటరీ స్థావరాలున్నాయని వినికిడి ఉన్నా ఆశ్చర్యం లేదు వాటికోసం. తమ పాశ్చాత్య మిత్రులకు గాని భంగం వాటిల్లకుండా ఉండాలని. అమెరికన్ రాయబారి తహతహలాడడం సహజం. కాని దానికోసం యిలా బహాటంగా తమ ఆదుర్దాను ప్రకటించి, కలకత్తాలో తిష్ఠ వేయడం స్వేచ్ఛాయుత చర్చలకు తోడ్పడకపోగా వాతావరణం కొంత బరువెక్కిపోతుంది అవసరాన్ని మించిన ప్రత్యేకాసక్తితో వారు అలా జోక్యం చేసుకోవడం వాంఛనీయం కాదు

ఏనాటికైనా కాశ్మీర్ సమస్య పరిష్కారం కావాలంటే. ఇండియా పాకిస్తాన్ దేశాలు నేరుగా సంప్రదించుకుని ఒక అంగీకారానికి రావాలిగాని ఇతరులకత్తిడివల్ల అది సాధ్యపడదు. అమెరికా బ్రిటన్‌లు నిజంగా సహాయం చేయదలచుకుంటే. డిప్లమాటిక్ మార్గాల ద్వారా ప్రయత్నించవచ్చుగాని. యింత ప్రచారంతో రంగంలోకి దిగడం భావ్యం కాదు. ఇంతకూ ఆ రాయబారులిద్దరూ ఎవరి పక్షాన ఎక్కువ సానుభూతి చూపుతున్నట్టు? కాశ్మీర్ విభజనకు సూత్రప్రాయంగా ఇండియా అంగీకరించినట్లే తెలుస్తున్నది అంత వరకూ అది మన మూలసిద్ధాంతాలకు ఓటమి. ఆ మేరకు దిగివచ్చాము కాబట్టి పాకిస్తాన్ అత్యాశ పెంచుకుని యింకా యింకా లొంగదీయాలని చూస్తున్నది. సంప్రదింపులు కొనసాగినకొద్దీ పాకిస్తాన్ షరతులు పెరుగుతూవస్తాయి

అంచేత రాజీకోసం మనం చెల్లించవలసిన మూల్యమెంతో కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా నిర్ణయించుకోవాలి. మితిమీరిన మూల్యంచెల్లిస్తే మనం మరింత బలహీనపడతాము. దానికితోడు తెర వెనుక నుండి బ్రిటన్ అమెరికాల ఒత్తిడికి కూడా మొహమాటపడితే యింకా నష్టపోతాము. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అడుగు పదిలంగా వేసుకుంటూ పోవాలిగాని. మరొక్క ఓటమిని కొని తెచ్చుకోకూడదు.

సిరియా నూతన ప్రభుత్వానికి ఇండియా పరిగణన

న్యూఢిల్లీ, మార్చి 14

భారత ప్రభుత్వం సిరియా నూతన ప్రభుత్వాన్ని పరిగణించినట్టు నేడు ఇక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

అభివృద్ధి బ్లాకులలో విస్తరణశాఖాధికార్ల నియామకం

రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్టు అసెంబ్లీలో ప్రణాళికా మంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 14

గిరిజన అభివృద్ధి బ్లాకులు బహుళార్థ సాధక పాథకులు పారిశ్రామిక అభివృద్ధి పథకాలు అమలులో ఉన్న బ్లాకులుతాలూకా అంతటికి వర్తించి పరిపాలనా నిర్వహణ కష్టసాధ్యంగా ఉన్న బ్లాకులలోను ఒక్కొక్క విస్తరణ శాఖాధికారి [పరిశ్రమలు) నియమించడానికి ప్రభుత్వం నిశ్చయించిందని రాష్ట్ర ప్రణాళికల మంత్రి శ్రీ చెన్నారెడ్డి నేడు అసెంబ్లీలో శ్రీఎన్. వెంకటస్వామికి తెలియచేశారు.

మిగిలిన అన్ని బ్లాకులలో ప్రతి రెండు బ్లాకులకు ఒక విస్తరణ శాఖాధికారి ఉండబడునని సాంఘిక విద్యా విస్తరణ శాఖకు యస్. ఇ. ఓ. లను యథాతథంగా నెలకొల్పడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన అన్నారు.

రాజకీయ పర్యావలోకనం

ఇరాక్ -సిరియా విప్లవాలలో బాత్ సోషలిస్టులపాత్ర

మధ్యప్రాచ్య దేశాలలో రేపు ఏమి జరగనున్నదో చెప్పలేని పరిస్థితులు ఏర్పడ్డాయి ఇరాక్-సిరియాలలో జరిగిన సైనిక విప్లవాలను బాత్ సోషలిస్టు పార్టీలు నడిపాయనే విషయం ఇప్పుడు స్పష్టమయింది ఈజిప్టును నాసర్ ముక్తా స్వాధీనం చేసుకొన్న తర్వాత ఐక్య అరబ్ రిపబ్లిక్ అనే పేరుతో వింతయిన సోషలిస్టు నినాదముల వినిపించుతూ అరబ్ జాతీయ వుద్యమం ద్వారా అరబ్ జాతికి సార్వభౌమత్వం కలుగుతుందనుకున్నారు? దానికి తగిన నినాదాలు ఎతుగడలతో ఆ పని ప్రారంభించారు. గతంలో ఈ దేశాలు పశ్చిమ యూరోపియన్ రాజ్యాలకు అధీనపు దేశాలుగా వుంటూ-ఆర్థికంగా దోపుకోబడ్డాయి కావున సహజంగా యీ దేశాలలో తెల్ల వారిని ద్వేషం వుంటుంది దానిని వుపయోగించుకొని సామ్రాజ్య వ్యతిరేక పోరాటం అనే నినాదం ఇచ్చారు

అరబ్ దేశాలలో ప్రతిక్షణములుగా పేరు పొందినవి రెండే రెండు ప్రధాన పార్టీలు బాత్ సోషలిస్టులా అరబ్ దేశాలన్నిటిల్లోనూ పని చేస్తున్నది ఇరాక్ సిరియా జోర్డాన్ లిబియా కువైట్ లలో బలమైన పక్షం ఇది ఈ దేశాలలో కమ్యూనిస్టు పార్టీ కూడా పనిచేస్తుంది ఇరాక్‌లో మినహా కమ్యూనిస్టుపార్టీకి గణనీయమైన బలం ఇతర అరబ్ దేశాలలో లేదు ఈజిప్టులో రెండూ బలహీనమైన పార్టీలే ఈ కారణంవలన బాత్ సోషలిస్టు పక్షం అంటూ ఒకటి వున్నప్పటికి బాత్, అరబ్ జాతీయ నాయకుడుగా పేరొందిన ప్రయత్నించారేగాని దానికి తగిన పాలసీని రూపొందించలేకపోయినారని-యీ కారణంగానే బాత్ సోషలిస్టులకు ఆయనకు పేచీ వచ్చినదని విషయజ్ఞులంటారు.

బాత్ సోషలిస్టులది ఒక ప్రత్యేకమైన సిద్ధాంతం. భారీ ఉత్పత్తి సాధనాలు ప్రభుత్వ స్వాధీనంలో వుంటూ-ఆస్తి వ్యక్తిగతంగా వుండాలనే "మిక్స్‌డ్ ఎకానమీ" వారి సిద్ధాంతం. దృఢమైన ప్రజాస్వామ్య వాదులు కాబట్టి కమ్యూనిస్టులతో తీవ్ర సిద్ధాంత సంఘర్షణలో నిమగ్నమయ్యారు సోషలిజానికి తోడు అరబ్ ఐక్యత-జాతీయతలో అఖండ విశ్వాసంకలిగిన పార్టీ కావున-జాతీయ వాదులను విజ్ఞానులను, మధ్య తరగతి వర్గాలను అధికంగా యీ పార్టీ ఆకర్షించగలిగింది పార్టీ నిర్మాణం పరిగ్గా కమ్యూనిస్టు పార్టీ రూపంలో నిర్మించారు. స్థానిక పాలులు, కమిటీలు ఉక్కుశికణ వీటి ఆధారంతో నిర్మిత మైన ప్రజా వుద్యమాలు - రకరకాల ఫ్రంట్లు. అర్థనైతికను - సారస్వతం పత్రికలు, సాంస్కృతిక శిక్షణా తరగతులు- యీ కమంలో కలిగిన విమర్శకం కుదిరిన తర్వాతనే పార్టీ సభ్యులుగా తిమకోవడం వగైరా క్రమశిక్షణ కలిగిన పార్టీగా నిర్మించారు

జి. సి. కొండయ్య

1940 లో బాత్ సోషనిస్ట పార్టీ మైకెల్ ఇఫ్‌లాక్ అనే సిరియా మహమ్మదీయ పండితుడు పునాదులు వేశాడు ఇప్పుడాయన మొత్తం అరబ్ బాత్ సోషలిస్టుపార్టీల కార్యదర్శి ఇరాక్ ముఖ్యపట్టణమైన బాగాద్‌లో ఆయన మకాం కట్టాడు ఈవుద్యమానికి మార్క్సిజంకన్నా "అరబ్ జాతీయ పునరుద్ధరణ" ముఖ్యమైన తత్వం కావున బాత్ అనే పేరు వచ్చినదంటారు

రాజకీయానికి వ్యతిరేకంగా ప్రముఖ తిరుగుబాటువాయకత్వంవహించడంతో ప్రసిద్ధి చెందిన రాజకీయ పాత్రధారుగా పొందింది. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో భారత దేశంలో ప్రజలకు విప్లవ వాయకుడైన సుభాస్ చంద్రబోసు సహకారంతో అరబ్ దేశాల విముక్తికి ఆక్సిస్ మండలిపై ఆశలు పెట్టుకొని, రషీద్ ఆలీఖిలాని 1941 లో హిట్లర్ సహకారంతో ఇరాక్‌లో లేవనెత్తిన విప్లవానికి తోడ్పడ్డారు. 1948 లో లెబనాన్ విప్లవంలో, 1949లో సిరియా తిరుగుబాటులోను ప్రముఖ పాత్ర వహించిన కమ్యూనిస్టులకు బాత్ సోషలిస్టులకు ఏనాడూ పడలేదు అవకాశం దొరికినప్పుడు ఒకరి నొకరు ధ్వంసం చేసుకొనుటకు వెనుకాడలేదు రెండవ ప్రపంచ యుద్ధానంతరం కల్లోలం గందరగోళం అయిపోయిన అరబ్ రాజకీయ రంగంలో రష్యన్ దౌత్యవర్గాలు చురుకుగా ప్రవేశించాయి పశ్చిమ రాజ్యాలపై ద్వేషంతో పగసాధించనో అన్నట్లు తలఎత్తిన జాతీయ పోరాటాలకు సర్వసహాయంచేసూ-ఆ విధంగా అధికారమునకు వచ్చే వరాలను కమ్యూనిస్టు శిబిరదేశాలతో వుండేటు చూడడం-లేకపోతే ఆయన విధానమెనాఅనువరించేట్లు చేసి ఆర్థిక సైనిక సహాయం ఇస్తూ-స్థానిక కమ్యూనిస్టు పార్టీల ప్రభావం పెరిగేటు చెయ్యనీ పథకం వేసి అరబ్ రాజకీయాలలో ప్రవేశించింది రష్యా ఈ కారణంగా కమ్యూనిస్టు పార్టీలకు కొంత బలం చేకూరింది కాని రాజకీయాలను కూలదోసి అధికారమును చేజిక్కించుకొన్న సైనిక ముఠాలు కమ్యూనిస్టులకు అధికారం పంచడానికి ఇష్టపడలేదు ఎందుకోసమైతే రష్యా యీ సైనికనియంతృత్వముల సమర్థించిందో. ఆ వుద్దేశం అర్థమును గ్రహించినట్లు స్థానికకమ్యూనిస్టుల తల ఎత్తకుండా చేసే కమ్యూనిస్టు వ్యతిరేక పంథాను యీ దేశాలు అనుసరించుతూ రెండవ వైపు రష్యా తదితర కమ్యూనిస్టు దేశాలతో మైత్రి

(మిగతా 4 వ పేజీలో)

వివిధ వార్తలు

ఈ నిపత్కర పరిస్థితుల దృష్ట్యా. ఇంకా తదితరమైన వార్షికోత్సవాలు, సంక్షేమ కార్యక్రమాలు సందర్భంగా వాడవాడలా ఎన్నెన్నో వినోద కార్యక్రమాలు నిత్యమూ జరుగుతూ ఉన్నాయి. పర్వసాధారణంగా ప్రతి కార్యక్రమానికి కాబినెట్ రాంక్ మంత్రిగారో, లేదా సేట్ మంత్రిగారో తప్పనిసరిగా అధ్యక్షత వహించడం తొలిపలుకులో మలిపలుకులో లాంటివి పలకడం జరుగుతూ ఉంటుంది.

"అటు చైనా సమస్య. ఇటు కార్మిక సమస్య గోల్డు కంట్రోల్, పన్నుల గొడవ మద్య నిషేధం బాగా ఇలా ఇన్ని రకాలైన ఆందోళనల మధ్యన నలిగిపోయే మంత్రివర్యులకు ఇలాంటి కార్యక్రమాలకు విచ్చేసి పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇవ్వడానికి తీరిక తెరిపి ఎక్కడుంటుందన్నా!"మీరూ ఉన్నారు ఎందుకూ.... రెండుపూట్లా ఇంత ఉడకేసి పెట్టడానికే ఎక్కడికైనా మూడు చాలదంటారు....ఎప్పుడూ ఆ వంటింట్లో హైరానపడి పోతూఉంటారు"అన్నాడు సుందరం.

ఆశ్చర్యమేమరి. నిజంగా వారి ఓపికకు మెచ్చుకోవలసిందే అన్నట్టు కామత్ గారు, ఓ చక్కనిమాట నెలవిచ్చారు. అసెంబ్లీలో మినహాయించి మరింకెక్కడయినా పరేషాన్ తుల్ గమక ఉపన్యసించితే దానిమీద పన్ను వేయాలనీ, అందుకుంటే ఇక ఈ ప్రత్యేక సిబ్బందివల్ల ప్రభుత్వానికి చాలా లాభం ఉంటుందనీ, అన్నారాయన మహా మంచి సలహాఇచ్చారు కామత్ గారు ఒకళ్ళు ఇద్దరా, మూడుపందల మంది. మంత్రులాయె.... ఎంతైనా లాబాది ఉంటుంది. లేదూ.... ఈ పన్నుల బాధ ఎవరు పడతారూ, ఇప్పట్లో ఎన్నికల గొడవలేదు కనుక పోనీ కొన్నాళ్ళ పాటు ఉపన్యాసాలు మానేద్దామని వారనుకుంటే ఉపన్యాసాన రద్దీ అన్నా తగ్గుతుంది ఉపన్యాసాలజోరు తక్కువయి పోతోందని గోలపెడుతున్న వీధిమానసికన్నా కొంత తృప్తికలుగుతుంది. మొత్తానికి కామత్ గారి సూచనవల్ల రెండు లాభాలున్నాయి. ఈ కత్తికి రెండువైపులా పదునే. వస్తే పన్నుల వల్ల రాబడన్నా పెరుగుతుంది, లేదా ఉపన్యాసాలన్నా తగుతాయి.

సుందరానికో చిన్న సందేహం వచ్చింది "ఉపన్యాసధోరణి యనుగా అలవాటయిపోయిన పెద్దలు భార్యల ముందు కూడ ఉపన్యాసాలే ఇచ్చేస్తే ....మరి ఆ అమాంకీ తెలియడం ఎలాగా? ....వస్తున్న లాభాధికి జడిసి బయట ఉపన్యాసాలు మాని, వాటిని ఇంటిలో సాగించి పన్నులనుంచి అతితెలివిగా బాగుతప్పించేసుకుంటే,అలాంటి వాటిని పట్టుకోవడం ఎలా "అని" దానికొరకు ప్రత్యేకమైన సిబ్బందిని పెడితే సమస్య తీరిపోతుంది. పాపం ఈ రాజకీయ పెద్దలకి ఇప్పటికే పైసరీ అనేది లేకుండా పోయిందను కుంటే ఇక ఈ ప్రత్యేక సిబ్బందివల్ల భార్యాపిల్లలకు కాలక్షేపంగా స్వేచ్ఛగా ఉపన్యాసా లిచ్చుకునే వీలు లేకుండా పోయింది కదా! కటకటా! ఎంతటి దయనీయమైన స్థితి!

మరో చిక్కువచ్చి పడుతుంది....ఈ ఉపన్యాసాల జోస్యం ఈ దెబ్బతో మంత్రులను పదిలి, ఒక మెట్టు క్రింద వారిని, అంటే ఉపరోశాల్ మంత్రులయ్యే భాగ్యమగల ఎమ్ ఎల్. ఏలు ఎం.పి లను పట్టుకుంటే.....మరి మంచిది చిక్కు లేదు.... తన్నితే బూరెలగంపలో పడ్డట్టవుతుంది పరిస్థితి

మంత్రులయితే మూడువందల మంది, మంత్రులు కాదగ్గ ఈ సభ్యులందరూ కలిసి నేలమీదనే కదా ఉన్నారు ప్రభుత్వ రాబడి మరింతగా పెరుగుతుంది. చూడగా చూడగా కామత్ గారు వివిధ పథకాలకి అన్ని వైపులా మెరుపులే.

ఈ సలహాను కనుక అమలులో పెట్టదలచుకుంటే. ఒక్క విషయంలో మాత్రం జాగ్రత్త పడాలి ఎందైనా పెద్దలందరూ సేట్ గెస్ట్ కదామరి, ఈ పన్నుల ఖర్చు వారి స్వంత ఖర్చులో జమ అయేలా చూడడానికి గట్టి ఏర్పాటులు మాత్రం జరగాలి, ఇలాంటి ఏర్పాటులకు కావలసిన సిబ్బందిని ఎలాగూ క్రొత్తగా చేసుకోవాలి కనుక మా సుందరం లాంటి వాళ్ళ నిరుద్యోగ సమస్య కూడ తీరిపోతుంది దెబ్బలో ఒక్క దెబ్బకు ఎన్ని పిట్టలో!

—(రమాదేవి)

గురుబిక్షి

తెనాలి మార్చి 14 (పి.టి.ఐ)

ఉపాధ్యాయులు రిటైరు అయిన అనంతరం పెదరికాన్ని అనుభవిస్తూ, ఆరికంగా ఇబ్బందుల పాలవడం సాధారణంగా జరుగుతుండేవిషయం.

అయితే ఇటీవలే పదవినుండి రిటైరయిన స్థానిక తాలూకా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీటి ఎస్. నారాయణమూర్తి విషయంలో మాత్రం వేరు విధంగా ఉంది

ఆయన క్రింద విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులు తమ గురువుగారు తమ జీవిత శేషాన్ని సుఖ సంతోషాలతో గడిపేట్లుగా చేయాలని సంకల్పించారు

వారు ఈ నెల 12వ తేదీన ఒక బాటకాన్ని ప్రదర్శించి, తద్వారా లభించిన 7 వేల రూపాయలను, నాటకానంతరం గురువులు శ్రీ నారాయణమూర్తికి సమర్పించారు

అంతేగాక శ్రీ సి యస్ శాస్త్రి అనే పూర్వవిద్యార్థి తాను తెనాలిలో 12 వేల రూపాయలకు కొన్న యింటిలో, గురువుగారు సకుటుంబసహితంగా జీవితకాలమంతా అద్దె లేకుండా నివసించ వచ్చునని, ప్రకటిస్తూ తన గురుభక్తిని వ్యక్తపరచుకొన్నాడు

ఈ సందర్భంలో శ్రీ టి పి శాస్త్రి (మరో పూర్వవిద్యార్థి) ప్రసంగిస్తూ. ఈ సంస్థకు 80 ఏళ్ళు సేవ చేసిన తమ గురువుగారు శేష జీవితాన్ని సుఖశాంతులతో గడపాలన్న దే తమ ఉద్దేశ్యమని అందుకే ఈ విధంగా మాము సహాయం చేసామని అన్నారు

కరీంనగర్ రైతుల ఇబ్బందులు

నివారించాలని కలెక్టర్ కు మంత్రి ఆదేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 14

అకస్మాత్తు భూమిశిస్తు హెచ్చింపు చట్టం అమలు సందర్భంలో కరీంనగర్ జిల్లా రైతులు పేర్కొన్నకొన్ని ఇబ్బందులను తొలగించాల్సిందని జిల్లా కలెక్టరుకు రెవిన్యూ బోర్డు తగిన ఆదేశాలను యిచ్చిందని, రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడు అసెంబ్లీలో అన్నారు.

కరీంనగర్ జిల్లాలో "పట్రిశాలువల" క్రింద పాగవుతున్న భూముల మీద అదనపుశిస్తు వసూలుకు సంబంధించి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ రామచంద్రారెడ్డి తెచ్చిన కాల్ అటెన్షన్ తీర్మానానికి, రెవిన్యూమంత్రి సమాధానమిస్తూ పైవిధంగా అన్నారు.

నేడే నగరంలో బ్రిస్టల్ ఓల్డ్ విక్ కంపెనీ నాటక ప్రదర్శనలు

హైదరాబాదు మార్చి 14

బ్రిటిష్ కౌన్సిల్ చేసిన ఏర్పాటు ననుసరించి బ్రిస్టల్ ఓల్డ్‌విక్ నాటక సమాజం ఇప్పుడు మనదేశంలో పర్యటించి నాటకాలు ప్రదర్శిస్తున్నది

హైదరాబాదు రవీంద్రభారతి థియేటర్‌లో మార్చి 15వ తేదీ సాయంకాలం జరుగనున్నదనుకు షేక్‌స్పియర్ నాటకం హామ్లెట్ ప్రదర్శించుతారు 16వ తేదీన బెర్నార్డ్‌షా నాటకం ఆమ్స్ అండ్ ది మాన్ ప్రదర్శించుతారు

మద్రాస్ అణ్ణామలై మందిరంలో 19వ తేదీన హామ్లెట్ 20వ తేదీకూడా హామ్లెట్ 21 వ తేదీ ఎమాన్‌ఫర్ ఆల్ సీజన్స్ 22 23 తేదీలలో ఆమ్స్ అండ్ ది మాన్.

కలకత్తా, ఢిల్లీలలో జరిగిన యీ నాటక ప్రదర్శనలకు టైమ్స్ ఆఫ్ ఇండియా అమృతబజార్ పత్రిక స్టేట్స్‌మన్ ది హిందుస్థాన్ టైమ్స్ తదితర పత్రికలు ప్రశంసించినవి.

1966 లో బ్రిస్టల్‌లో నిర్మించిన రాయల్ థియేటర్ ఈ కంపెనీ మాతృస్థానము-ఈ నాటక సమాజము చాలా అనుభవం కలది మాత్రమే కాక చాలా సాహసోపేతమైనదిగూడా.

గ్రేట్ బ్రిటన్ కళామండలి సూచనపై ఈ సమాజమును 1946 లో ఓల్డ్‌విక్ ట్రస్ట్ ఏర్పాటు చేసినది. గత 18 సంవత్సరాలలో బ్రిటన్‌లో ప్రముఖ నాటక సమాజంగా రూపొందింది

లండన్ వెస్టెండ్‌లో ఈ సమాజం నాటకములను ప్రదర్శించుతుంటుంది "సలామ్ డేస్" అనే నాటకం వెస్టెండ్‌లో 1954లో) అయిదు సంవత్సరాలు ప్రదర్శించారంటే సమాజం నైపుణ్యం విశదమవుతుంది కిందటసంవత్సరం లండన్‌లో టాల్‌స్టాయ్ "యుద్ధము శాంతి" నాటకమును ప్రదర్శించింది ఈ సమాజము

పోలీసులను పిలవాల్సి వచ్చింది

భారత దేశంలో ఈ కంపెనీ పర్యటించడం ఇదే మొదటిసారి కలకత్తాలో మొదటిరాత్రి ప్రదర్శనను చూడడానికి వచ్చిన జనాన్ని అదుపులో పెట్టడానికి పోలీసులను పిలవాల్సి వచ్చింది.

ఢిల్లీలో మొదటి ప్రదర్శనకు రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ వచ్చారు. నాటకంతరువాత నటులతోకొంచెంసేపు ముచ్చటించారు తన తోటమంచితెచ్చిన పూలను నటులకు బహూకరించారు. రాష్ట్రపతి భారతీయులు తమకు చేస్తున్న మర్యాదకు కృతజ్ఞతగా వివిధ వర్గాలలో మొదట రోజు ప్రదర్శన సమాజము జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇస్తున్నది ఈ సమాజము.

హామ్లెట్ నాటకం ఆంగ్లభాషాపరిజ్ఞానమలందరికి పరిచయమైనదే ఒక్కొక్కతరంలో ఒక్కొక్క వ్యాఖ్యానం సంతరించుకొంటున్న నాటకం హామ్లెట్ హామ్లెట్ విషాదాన్ని బార్డ్ బార్డన్ అనే యువనటుడు ఈ నాటకంలో తన సొంత పోకడలతో ప్రదర్శిస్తాడు నాటకమునకు మాత్రమే అధిక ప్రాముఖ్యం ఇచ్చే పద్ధతిలో జరుగుతుంది హామ్లెట్ నాటకము.

పోటీ వినోద కాలక్షేపం

యుద్ధంలో గెల్చి కీర్తి పొందాలనే కోరికను విమర్శించే నాటకము జెర్నాడ్‌షా రచించిన "ఆమ్స్ అండ్ ది మాన్" షా చలోక్తులు హాస్యం పుష్కలం ఈ ఈ నాటకంలో ఆ సందేశం సవ్యక్తపోతే హాయిగా నాటకాన్ని చూడాలనే సంతృప్తి ఇస్తుంది ఈ నాటకము

మద్రాస్‌లో ప్రదర్శించే మూడో నాటకము ఎమాన్ ఫర్ ఆల్ సీజన్స్ రచయిత రాబర్ట్ బోల్ట్ ఇందు వాయకుడు పర్ గ్లామన్ మోర్ ఎనిమిదవ హెన్రీ లార్డ్ ఛాన్సెలర్ ఇంగ్లండ్‌లో పునర్వికాసోద్యమంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన వాయకులలో ఒకడు. ఇంగ్లండ్‌లో చర్చిపై అధికారములను రాజు హస్తగతం చేసుకొనడానికి సర్ థామస్ మోర్ ఆక్షేపణ చెబుతాడు మరణశిక్ష విధించుతాడు రాజు. అంటే నిజాయితీకి అంతరాత్మకూ సంఘర్షణ ఇతివృత్తం ఈ నాటకానికి.

అయితే ఈ పాత్రను చాలా నిరాడంబరంగా చిత్రించాడు బోల్ట్ తిరుగుబాటు చేసే స్వభావంలేదు-దేశంకోసం ఛాలా లేదు కోరిక లేదు- పాత్రమైనంతవరకూ మౌనంగా ఉండాలనే కోరిక ఉన్నది. అయితే ఒకటికి మాత్రం తెయ్యడు. ప్రాణాలకోసమని తప్పు అని అంతరాత్మచెప్పే పనిమాత్రం చేయడు. ప్రస్తుతకాలంలో మనలను చేధించుతున్న సమస్యలనే ఈ నాటకం చిత్రించాడు బోల్ట్‌లో.

యుద్ధం తరువాత బ్రిటన్‌లో వచ్చిన మంచి నాటకములలో ఇదొకటి.

ఔషధాల ఉత్పత్తిలో బల్గేరియా ప్రగతి

న్యూఢిల్లీ, మార్చి 14

బల్గేరియా ఔషధ పరిశ్రమ పరిపాటి జయప్రదంగా పురోగమిస్తోంది. రకరకాల మందులు ఉత్పత్తి అవుతున్నాయి. ఉత్పత్తి సాంకేతిక పద్ధతులు కూడా అభివృద్ధి అవుతున్నాయి. బల్గేరియను మందులకు చాలా దేశాలలో నుంచిగిరాకీవుంది అని 80 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

ఈ ఏడాది బల్గేరియాలో 1820రకాల మందులు ఉత్పత్తి చేయబడ్డాయి. డెన్సిలిన్, స్ట్రెప్టమైసిన్ టెట్రామైసిన్ మొదలగు క్రిమివంశోరక ఔషధాల ఉత్పత్తి భాగా ఎక్కువ చేయబడుతుంది జబుబు, మామూలు అంటు వ్యాధులు తదితర రుగ్మతలకు యిచ్చే పెంటిబయాటిక్స్‌తో కలిపిన వల్సామైడ్స్ కూడా ఉత్పత్తి చేయబడతాయి.

ఈ ఏడాది సోఫియాలో రసాయనిక ఔషధ కర్మాగారం గ్లుకోమా (నేత్ర వ్యాధి) చికిత్సకు "నిబాలిన్ కోలిన్" మందునూ. నాడీ వ్యాధులకు "నిబాలెట్టి" అనే మందునూ ఉత్పత్తి చేస్తుంది.

బాపట్లలో త్యాగరాజస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

బాపట్ల, మార్చి 14 (వ్య.వి.)

బాపట్ల శ్రీహరి పీఠిమండలి భవన మందు గత గురువారం శ్రీ పాలవర్తి రామమూర్తిగారిచే బహూకరింపబడిన శ్రీ సీతారామలక్ష్మణసహిత శ్రీ త్యాగరాజస్వామివారి శిలా విగ్రహ ప్రతిష్ఠ అతివైభవముగా జరుపబడినది. ఉదయం యజ్ఞాశాస్త్రియంగా శ్రీ విగ్రహ ప్రతిష్ఠాపన, సాయంత్రం శ్రీ పింగళి రాజు నాగభూషణరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది, శ్రీ త్యాగరాజస్వామినిగురించి అధ్యక్షులు శ్రీ పింగళి రాజు నాగభూషణరావు, స్వామి శివశంకరులు, శ్రీ కూచిభొట్ల ప్రభాకరశాస్త్రి, శ్రీ పాలవర్తి రామమూర్తిపంతులు ప్రసంగించిరి. శ్రీ భద్రాద్రిరామశాస్త్రి, శ్రీమతి కనుపర్తి వరలక్ష్మి స్వవిరచిత పద్యములు చదివి వినిపించిరి కుమారి పిల్లుట్ల అనసూయాదేవి, ఆలూరి సావిత్రి, పంగులూరి లలిత, జె. సుమన్ లు గాన కచేరీ చేసిరి.

పాక్ పార్లమెంట్ లో వాయిదా తీర్మానంపై ప్రభుత్వ ఓటమి

అభినందనతో సమానమేనని ప్రతిపక్షనాయకుని ప్రకటన

ఢాకా మార్చి 14 (పి. టి. ఐ)

పాక్ జాతీయ అసెంబ్లీలో వాయిదా తీర్మానంపై ప్రభుత్వ ఓటమి అభినందన తీర్మానంతో సమానంగా పరిగణించడం పార్లమెంటరీ సంప్రదాయమని ప్రతిపక్ష నాయకుడు సర్దార్ బహాదుర్ ఖాన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఈవేసవిలో ఇండియాకు

ఎడింబరో యూనివర్సిటీ అధ్యాపకుల రాక

లండన్, మార్చి 14 (రాయిటర్)

ఎడింబరో యూనివర్సిటీకి చెందిన ఆరుగురు అధ్యాపకులు, ప్రపంచ ఆరోగ్య సంస్థకు సంబంధించిన ఆరు సంవత్సరాల వైద్య పథకంలో పాల్గొనే నిమిత్తం ఈ వేసవిలో భారత దేశానికి రానున్నారు.

యూనివర్సిటీ ప్రిన్సిపాల్ సర్ ఎడ్వర్డు ఎపిల్ టన్ పై విషయాన్ని నిన్న ఇక్కడ వెల్లడిస్తూ, బరోడాలోని ఒక వైద్య కేంద్రాన్ని అభివృద్ధి పరిచే ఉద్దేశంతో రూపొందించిన ఈ పథకం క్రింద అక్కడ బోధన, పరిశోధనలు జరుగుతవని, తెలిపారు.

మూసీనదిలో రాజెన్ బాబు అస్థికల నిమజ్జనం

ఈనెల 24వ తేదీన జరుగుతుందని రాష్ట్ర సర్వోదయ మండల్ కార్యదర్శి వెల్లడి

(

"దిగుమతి లైసెన్సుల విషయంలో దళారుల ఆక్రమ చర్యలు"

గూఢచారిశాఖ కనిపెట్టి ఉండాలని లోకసభ అంచనాల కమిటీ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 14 (పి టి ఐ)

దిగుమతుల లైసెన్సులను పొందే విషయంలో, దళారీ ఏజంట్లు నిర్వహిస్తున్న అక్రమ కార్యకలాపాలను గూఢచారిశాఖ ఒకకంట జాగ్రత్తగా కనిపెట్టి ఉండాలని లోకసభ అంచనాల కమిటీ నిన్న పునరుద్ఘాటించింది

ఈ సూచనను ప్రభుత్వం ఈ కమిటీ, 123 వ నివేదికలో చేసింది.

తొలి నివేదిక పైప్రభుత్వం గైకొన్న చర్యలను వివరిస్తూన్న 21 వ నివేదికను కమిటీ అధ్యక్షుడు శ్రీ హెచ్. వి. కామత్ నిన్న లోకసభకు సమర్పించారు.

అభివృద్ధి విభాగపు పనులను గురించి పరిశీలించడానికై ప్రభుత్వం నియమించబడ్డ కమిటీ దిగుమతుల లైసెన్సుల జారీ విషయంలో జరుగుతున్న అలస్యాన్ని నివారించేందుకై తగిన సూచనలను చేయాలని ఈ నివేదికలో పేర్కొన్నారు.

ఏప్రిల్ 30 న సెంటో కౌన్సిల్ సమావేశం

వాషింగ్‌టన్, మార్చి 14

ఏప్రిల్ 30 వ తేదీన, మే 1వ తేదీన పాకిస్తాన్ లో జరుగుతున్న సెంటో కౌన్సిల్ సమావేశానికి హాజరు కాగల అమెరికా పరిశీలక బృందానికి శ్రీ డీన్ రస్క్ నాయకత్వం వహిస్తారు

డాక్టర్లు, మతాధికారుల ఆందోళన

పిడ్నీ, మార్చి 14

తమకు సమాచారం అందిన మార్గాలను వివరించడానికి నిరాకరించినందుకు లైబీరియ అనుభవమున్న ఇద్దరు బ్రిటిష్ విలేకరులపై డాక్టర్లు, మతాధికారుల పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించిందని శామ్ వెల్టు పత్రికా సంఘం కార్యదర్శి బ్రిగేడియర్ ఎ యెన్ కాస్ట్రో గతరాత్రి ఇక్కడ చెప్పారు కామన్వెల్టు పత్రికా సంఘానికి చెందిన ఆస్ట్రేలియా పత్రికలను కలసికొనే నిమిత్తం ఆయన ఇక్కడకు వచ్చారు

ఇద్దరు బ్రిటిష్ విలేకరులకు లైబీరియాపై వ్యాఖ్యానించడంలేదని బోర్డుగా బ్రిగేడియర్ కాస్ట్రో ఇలా అన్నారు.

"అమలులో ఉన్న కొన్ని చట్టాలను కామన్వెల్టు పత్రికా సంఘం వ్యతిరేకించదు. కానీ ఇప్పటి పరిస్థితులకు అంగీకరించదు కర్నలిస్టులు మతాధికారులు డాక్టర్లు మొదలయిన కొన్ని తరగతుల ప్రజలకు పరస్పర సమాచారం వెళ్లకుండా నిర్బంధ పెట్టకూడదు ఇప్పుడు అమలులో ఉన్న చట్టం పత్రికా స్వాతంత్ర్యానికి భంగకరమని మేము భావిస్తున్నాము. అందువల్ల యీ సందర్భంలో నిరసన వ్యక్తపరచక తప్పదు" అని ఆయన చెప్పారు

ఇండోర్ లో మెడికల్ విద్యార్థి అపహరణ

ముగ్గురు అపరిచిత వ్యక్తులు కత్తులుచూపి బెదరించి, కారులో తీసుకుపోయినవైనం

ఇండోర్, మార్చి 14 (పి. టి ఐ)

స్థానిక వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం తరగతి చదువుతున్న రామేశ్వర్ ప్రసాద్ తివారీ అనే విద్యార్థిని గత రాత్రి ముగ్గురు అపరిచిత వ్యక్తులు కత్తులు చూపి బెదిరించి, అపహరించుకు పోయారు.

కాలేజి హాస్టల్ సమీపంలో రామేశ్వర్ ప్రసాద్, ఆతని మిత్రుడు కలసి తిరుగుతుండగా ముగ్గురు వ్యక్తులు కారులో నుండి దిగి, కత్తులుచూపి, వారిని భయపెట్టారు. ఈ లోగా ఇద్దరు వ్యక్తులు క్రాళ్ళు జేబురుమాళ్ళతో ఇద్దరు విద్యార్థుల చేతులు కట్టివేసి రామేశ్వరప్రసాదును కారులోకి నెట్టారు. కారు కదలిపోయింది.

ఆ ముగ్గురు అపరిచిత వ్యక్తులకొరకు పోలీసులు వెదకగలరని గాలిస్తున్నారు వారిని కనిపెట్టవలసిందిగా ఇరుగు పొరుగు జిల్లాలలోని పోలీసు స్టేషన్ లన్నిటికి ఆదేశించడం జరిగింది

రామేశ్వర్ ప్రసాద్ భోపాల్ భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ మాజీ పోలీసు ప్రధానాధికారి శ్రీ మనూ శంకర్ కుమారుడు

ఏప్రిల్ 1వ తేదీ నుండి వరంగల్ నీటి సరఫరా రేట్ల హెచ్చింపు

పట్టణ మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వరంగల్, మార్చి 14

మంచినీటి సరఫరా [కెయ్యిగాలన్లు] రేటును ఏప్రిల్ 1 వ తేదీ నుండి రు 1-61 నుపై ఒ నుండి రు 3-00లకు పెంచడానికి గత గురువారం హనుమకొండ టౌన్ హాలులో, శ్రీ పి. ఉమారెడి అధ్యక్షతన సమావేశమైన వరంగల్ మునిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు

అజంతా కెమికల్స్, పారిశ్రామిక సంస్థలు, రైల్వే సేవన్, ఇంజనీరింగ్ వైద్య కళాశాలు మొదలైనవి తక్కిన సరఫరా చేస్తున్న మంచినీటి రేటును ఈ విధంగా పెంచినందువల్ల మున్సిపాలిటీకి అదనంగా రు 1,40,000 లు ఆదాయం రాగలదు.

ప్రస్తుతం తగినంత నీటి సరఫరా లేనందున, పట్టణంలో వినిమయదారులకు ఇబ్బందుల దృష్ట్యా, కొత్తగా కొత్త నీటి సరఫరా పథకం పూర్తి అయ్యే వరకూ నీటి సరఫరాను పెంచే ప్రసక్తిలేదని, శ్రీ ఉమారెడి తెలిపారు.

ఎన్ క్రూమాపై హత్యాప్రయత్నంతో విద్యామంత్రికి ప్రమేయం?

అక్రా, మార్చి 14 (ఎ పి)

ఘనా అధ్యక్షుడు ఎన్ క్రూమాపై గత ఆగస్టులో జరిగిన హత్యాప్రయత్నంలో విద్యాశాఖ మంత్రి ఎడూసికి సంబంధం ఉన్నట్టు కోర్టు విచారణలో బయటపడింది.

ఘనా వాణిజ్య ప్రతినిధివర్గ నాయకుడుగా ప్రస్తుతం జపాన్ లో పర్యటన జరుపుతున్నారు.

గత ఆగస్టులో క్లుంగూ అనే గ్రామంలో ఘనా అధ్యక్షుడు ఎన్ క్రూమాను కాకతో హత్యచేయాలని యత్నించారన్న నేరంపై అరుగురు పురుషులు ఒక స్త్రీపై విచారణ జరుగుతున్నది నిందితులలో ఒకరు తమహత్యాప్రయత్నానికి ఎడూసి మద్దతు ఉన్నట్టు ఆరోపించారు.

పశ్చిమ బెంగాల్ లో కొత్త బొగ్గు గనుల త్రవ్వకం

రాష్ట్రానికివలసిననహాయాన్నంతా కేంద్రం చేయగలదని శ్రీ కె. డి. మాలవీయ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 14 పి. టి ఐ)

రాష్ట్రంలో కొత్తబొగ్గుగనుల త్రవ్వకానికిగాను పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి వలసిన సహాయాన్నంతా కేంద్రం యివ్వగలదని. కేంద్ర గనులు, ఇంధనాల మంత్రి శ్రీ కె డి మాలవీయ నేడు లోకసభలో అన్నారు.

బొగ్గు గనుల త్రవ్వడం విషయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్ భాగస్వామ్యానికై చేసుకోనున్న ఒప్పందం గురించిన ప్రతిపాదనలో ఏమైనా అభివృద్ధి జరిగిందా? అని ప్రశ్నించిన శ్రీ ఇంద్రజిత్ గుప్త ప్రశ్నించారు

ఈ ప్రతిపాదనను గురించి తిరిగి కూలంకషంగా పరిశీలించడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి అవకాశ యివ్వడం జరిగిందని శ్రీ మాలవీయ అన్నారు.

బొగ్గుగనుల త్రవ్వకానికి కొనిప్రదేశాలను ఎన్నికచేసామని గనుల త్రవ్వకానికి సంబంధించిన ఏర్పాటు విషయం పరిశీలనలో ఉందని, భాగస్వామ్యానికి సంబంధించిన ఏర్పాటు జరుగకపోవచ్చని కేంద్రమంత్రి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పనిని ప్రారంభించనట్లయితే కేంద్రం దానికి యివ్వదగిన సహాయాన్నంతా చేయగలదని అన్నారు.

ముందుగా పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ డి తిమ్మయ్య సభ్యుడు శ్రీ దాజీకి సమాధానమిస్తూ, మూడవ ప్రణాళికలో అదనంగా 17 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడానికై జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్ మొదట రూపొందించిన పథకాన్ని పునర్విమర్శించడం జరుగదని అన్నారు

మలయా వ్యవహారాలలో సమితి జోక్యానికి అభ్యర్థన త్రోసివేత

కౌలాలంపూర్ మార్చి 14

పొరుగు రాజ్యాలతో మలయా సంబంధాలు విషమ పరిస్థితికి చారితే సైతం మలేషియాలని సమితిని అభ్యర్థించాలనే ఒక ప్రతిపక్ష ఉద్యమాన్ని మలయా పార్లమెంటు నిన్నరాత్రి మూజువాణి ఓటుద్వారా త్రోసిపుచ్చింది

పోర్చుగల్ పై సమితి ఆంక్షలు విధించాలి

వలస వ్యవహారాల కమిటీ సమావేశంలో ఇండియా ప్రతిపాదన

లేక్‌సక్సెస్, మార్చి 14 (పి టి ఐ)

వలస పరిపాలన విషయంలో పోర్చుగల్ లో ఏదో విధంగా సమితి జోక్యం కలగాలకు యత్నించాలని. అది ఖచ్చితమైన పద్ధతులో అంతలు విధించే విషయం భద్రతామండలికి నివేదించాలని ఇండియా సూచించింది.

వలస వ్యవహారాల సమితి ప్రత్యేక కమిటీ సమావేశంలో పోర్చుగీస్ వలసల పరిస్థితిపై చర్చ జరుగుతున్న సందర్భంలో భారత ప్రతినిధి పై విధంగా సూచించారు.

పోర్చుగల్ వలస పాలనా విధానాలను యావత్ప్రపంచం ఖండించిందని, వలస విధానం పూర్తిగా నిర్మూలిత మయ్యేవరకు సమితి కృషి నిలువరాదని ఆయన అన్నారు. పోర్చుగల్ యిటీవల ప్రకటించిన పరిపాలనా సంస్కరణలు కేవలం బూటకమని ఆయన అన్నారు.

ఆరుసంవత్సరాల నుండి గర్భంలో ఉన్న 10 మాసాలశిశువు

గుంటూరు మార్చి 14 (పి టి ఐ.)

స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఒక గర్భిణీస్త్రీకి శస్త్ర చికిత్స చేయగా గర్భంలో 10 మాసములు 4 మాసముగల ఇద్దరు మృత శిశువులు ఉన్నట్లు కనుగొన్నారు.

10 మాసముల వయసుగల పిండం గర్భంలో ఆరు సంవత్సరాల నుండి వున్నట్టు ఇది చాలా అరుదయిన విషయమని రెండువేల కేసులకు ఇట్టిది ఒక సారికూడా సంభవించదని అనస్థీషియా నిపుణుడు డాక్టర్ రామనాథ్ నిన్న పత్రికా విలేకరితో మాట్లాడుతు అన్నారు.

మొదటి శిశువు విషయంలో కేవలం అస్థి పంజరం మాత్రమే ఉన్నదని అన్నారు ప్రసవ నొప్పులు ప్రారంభించేంతవరకూ ఈ స్త్రీ తనగృహకృత్యములను మామూలుగా నే నిర్వహిస్తున్నదని శస్త్ర చికిత్స అనంతరం ఆమె ఆరోగ్యంగా ఉన్నదని శ్రీ రామనాథ్ తెలిపారు.

ఆహార కల్తీనిరోధక చట్టంలో లోపాలు

ఢిల్లీకి గుంటూరునుండి రాయబారం

(ఆంధ్రభూమి విలేఖరి)

గుంటూరు, మార్చి 14 (స్వ వి.)

ఆహార కల్తీ నిరోధక చట్టంలోని లోపాలను ప్రభుత్వానికి తెలియజేసి వానిని వివరించాలని నచ్చచెప్పటానికి గాను గుంటూరు కిరాణా చిల్లర వర్తక సంఘంవారు తమ అధ్యక్షులయిన డాక్టరు రాదవూడి వెంకటసుబ్బారావు గారిని వ్యాయ సలహాదారులయిన శ్రీ కొంపల్లి నాగేశ్వరరావు గారిని 18-3-68న ఢిల్లీకి రాయబారంగా పంపారు.

ఈ చట్టం అమలువలన, చిల్లర వర్తకులు అవ్యాయంగా అధికారుల అమానుష కృత్యాలకు లోనగావలసి వస్తున్నదని, ఉత్పత్తి అయ్యే చోటనే వరకును పరీక్షచేసి, కల్తి ఉంటే ఆ ఉత్పత్తి చారులనే శిక్షించాలని అంతేగాని. వారిదగ్గర, టోకు వర్తకుల దగ్గర వరకులను కొనే చిల్లర వర్తకుల మీద విరుచుకొనివడటం చాలా అక్రమంగా, అన్యాయంగా ఉన్నదనీ గనుక అసలు చట్టంలోని లోపాలను వివరించాలని నచ్చచెప్పటానికి ఈ రాయబారవర్గం ఢిల్లీకి బయలుదేరింది.

అసెంబ్లీలో పబ్లిక్ వర్క్సుశాఖ పద్దుల సమర్పణ

(1వ పేజీ తరువాయి)

పనులకోసం ఖర్చుకు వుద్దేశించిన గ్రాంటు మొత్తం మాత్రమే బడ్జెటు అంచనాక్రింద కేటాయించబడుతుంది. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలోని మళ్ళింపు పనుల శాఖలకు 1/8 వంతు వాటా మినహా మొత్తం ఖర్చుతా కేంద్రప్రభుత్వం నుంచి రాబట్టుకోవలసి వుంటుంది అందేత యీ మొత్తాన్ని తిరిగి "50 పబ్లిక్ వర్క్సు" అనే పద్దు క్రింద చార్జీల తగ్గింపుగా కూడ చూపడం జరుగుతుంది.

తెలంగాణా ప్రాంతంలోని జాతీయ రహదార్ల పనులకయ్యే ఖర్చు నేరుగా కేంద్ర శాఖకు ఖర్చు పెట్టబడుతుంది ఆ ఖర్చును రాష్ట్ర శాఖద్వారా నడపడమంటూ వుండదు. ఆ కారణంచేత యీ పనులకోసం రాష్ట్ర బడ్జెటులో కేటాయింపేమీ వుండదు

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలు రెండింటలోనూ జాతీయ రహదార్ల పనులకయ్యే ఖర్చును శాఖ వారే పద్ధతి ఒకవిధంగా వుండేటట్టుచేసేమన్న ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

1968 64 రాష్ట్ర బడ్జెట్ లో ఆంధ్ర ప్రాంతమండలి జాతీయ రహదార్ల పనుల కొసంరూ 76 28,000 ల మొత్తం కేటాయించబడింది.

ఆర్థిక ప్రాధాన్యంగల రోడ్లు అంతర్రాష్ట్రీయ రోడు

ఇది కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పథకం, దీనికి కేంద్రంనుంచి పూర్తి గ్రాంటు లభిస్తుంది. ఇందుకోసం భారత ప్రభుత్వం విడుదలచేసే గ్రాంటు "50 కేంద్రప్రభుత్వం పబ్లిక్ ద్రవ్యసహాయం" క్రింద జమగా చూపబడింది. ఈపథకాని కయ్యే ఖర్చును రాష్ట్ర బడ్జెట్ లో "50 పబ్లిక్ వర్క్సు" అనే పద్దు క్రింద చూపడం జరుగుతుంది.

ఈ పథకానిక్రింద పనులకోసం 1968-64 బడ్జెటు అంచనాలో రూ. 6 00 000 మొత్తం కేటాయించబడింది

కేంద్ర రోడ్డునిధి-రాష్ట్ర కేటాయింపులు

1968-64 వరకు కేంద్ర రోడ్డునిధి కేటాయింపుల క్రింద చేకూరగల కాలదీని లెక్కలోనికి తీసుకుని, భారత ప్రభుత్వం కార్యక్రమాలను యిదివరకే ఆమోదించింది. ఇందు మూలంగా 1962-68 లో భారత ప్రభుత్వం క్రొత్త కార్యక్రమంమీద ఆమోదించడం జరగలేదు. ఈ పనులకోసం 1968-64 లో రూ. 22,60,000 మొత్తం (ఆంధ్రలో 10,21 000 తెలంగాణాలో రూ. 12 29000) వ్యయపరచడానికి వుద్దేశించబడింది.

రాష్ట్ర రహదార్లు

మూడవ పంచవర్ష ప్రణాళికలో "రోడ్ల" కోసం నిర్ణయించబడిన గరిష్ఠ ప్రణాళిక పరిమితి ఆంధ్రకు రూ. 426 లక్షలు తెలంగాణకు రూ. 200 లక్షలు 1968-64 పంచవత్సరానికి గరిష్ఠ ప్రణాళిక పరిమితి రూ. 187 లక్షలు (ఆంధ్ర 44.11 లక్షల, తెలంగాణకు రూ. 92.69 లక్షలు) తెలంగాణ ప్రాంతీయ సంఘం సిఫారసు చేసిన రోడ్ల పనుల కోసం రూ. 47 లక్షల మొత్తం కూడా ఇందులోనే చేరుతుంది

చెరకు పండే ప్రాంతాలలో రోడు

రెండవ, మూడవ ప్రణాళికల క్రింద దేశంలో చెక్కు పంచదార ఫ్యాక్టరీలు స్థాపించబడ్డాయి. అందుచేత ఈఫ్యాక్టరీ ప్రాంతంలోనూ, ఆచుట్టుపట్ల రోడ్లను అభివృద్ధి పరచడం ఎంతో అవసరమయింది. మనరాష్ట్రంలో యీ పంచదార ఫ్యాక్టరీల చుట్టుపట్లగల రోడ్లు కొన్ని ప్రభుత్వం వారి ఆధీనంలోనూ, కొన్ని జిల్లా పరిషత్తుల, పంచాయతీ సమితుల ఆధీనంలోనూ వున్నాయి ఈ రోడ్ల నిర్వహణకు లభ్యమయ్యే గ్రాంట్లు చాలినంతగా లేక పోవడం చేత, 1958-59 లగాయతు పాలీవా గ్రాంట్లు ఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

రహదార్ల శాఖ ప్రభుత్వ రోడ్ల పనులను మాత్రమే నిర్వహిస్తుంటుంది. రూ. 35.50 లక్షల అంచనా ఖర్చుతో 12 పనులతో కూడిన ఒక కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆమోదించింది. ఈ కార్యక్రమం 1962 - 63 మొదలు కొని నాలుగు సంవత్సరాల పాటు నిర్వహించబడుతుంది. ఈ పథకాన్ని అనుసరించి 1963-64లో చెరకు ప్రాంతాలలోని ప్రభుత్వ రోడ్లపై రూ. 11,55,000 ఖర్చు పెట్టవలసి ఉన్నది. కాని కొనసాగింపు పథకాలతో, సహా పది లక్షల రూపాయిల మొత్తం మాత్రమే కేటాయించబడింది. ముఖ్యమైన పనులజాబితా 1 న అనుబంధంలో వున్నది

ఏజన్సీ రోడ్లు

రాజ్యాంగ చట్టం 275 (1) వ అర్టికలు క్రింద భారత ప్రభుత్వం మన రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలోని రోడ్ల అభివృద్ధికోసం సహాయం అందజేస్తుంది. 1963-64 లో ఈ రోడ్లపై ఆంధ్ర ప్రాంతంలో రూ. 14,70,000లు తెలంగాణా ప్రాంతంలో రూ. 16,41, 700 లు ఖర్చు చెయ్యాలని పంపబడింది.

రెండవ అఖిల భారత రోడ్ల అభివృద్ధి ప్రణాళిక 1961-81

రోడ్ల అభివృద్ధి వ్యవహారాలు చూసే అన్ని రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు కన్సల్టింగ్ ఇంజనీర్లతో కూడుకొన్న సంఘం నిర్ణయించిన శాస్త్రీయ సాంకేతిక సూత్రాలను దృష్టిలోపెట్టుకొని ఆయా ప్రాంతాలలోని భాగ్యశాయుతులైన వ్యక్తులు అందజేసిన విజ్ఞానులతో తెలిపినస్థానికావసరాలకు తగిన ప్రాధాన్యం ఇచ్చి వాటిని పూర్తిగా పరిశీలించిన మీదటరహదార్ల శాఖకబ్బహత్ ప్రణాళికను రూపొందించింది

అఖిలభారత ప్రణాళిక అంచనా వ్యయం రు 5 20 కోట్లు రాష్ట్ర ప్రణాళిక అంచనా రు. 480 కోట్లు వ్యవసాయ ప్రధానమైన ప్రాంతాలలో ప్రతి గ్రామానికి ఒకటిన్నర మైళ్ళలోపల ఒక రోడు మూడు మైళ్ళలోపల మెయిన్ రోడు పర్యవసాధారణంగా, పగటుదూరం ఒకటిన్నర మైళ్ళలోపు గాను ఉండేవిధంగా రాకపోకల సౌకర్యాలను అభివృద్ధి చేయాలని రెండవ రోడ్ల అభివృద్ధి ప్రణాళికలలోనున్నది వ్యవసాయం కొరత ప్రాధాన్యంగా ఉన్న ప్రాంతంలో ప్రతి గ్రామానికి మూడు మైళ్ళలోపల ఒక రోడు ఐదున్నర మైళ్ళ లోపల మెయిన్ రోడు పగటుదూరం సాధారణంగా సుమారు మూడు మైళ్ళుఉండేటటులేయబడుతుంది వ్యవసాయేతర ప్రాంతంలో ప్రతిగ్రామానికి తొమ్మిదిమైళ్ళ లోపల మెయిన్ రోడు అయిదుమైళ్ళ లోపల ఏదైనా రోడుఉండేటట్లు చేయబడుతోంది. పగటుదూరం సాధారణంగా అయిదారు మైళ్ళుఉంటుంది. 1931 ఆగస్టులో ప్రభుత్వం ఈ బృహత్ ప్రణాళికను ఆమోదించింది. ఈ ప్రణాళిక ముద్రించే విషయం పరిశీలనలో ఉంది. తుదిరూపు మొచ్చిన పిదప బృహత్ ప్రణాళిక ప్రతి ఒకటి భారత ప్రభుత్వానికి పంపబడుతుంది

రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ

పంచాయితీ సమితులను జిల్లాపరిషత్తులను ఏర్పాటు చేసిన మీదట రాష్ట్రంలో అంతకుముందుజిల్లా బోర్డుల అధికారంలో ఉన్న రోడ్డు అయా జిల్లా పరిషత్తులకు పంచాయతీ సమితులకు అప్పగించడం జరిగింది. ఈరోడ్లపై జరుగుతున్న, ఇక జరపదలచిన అన్ని రకాల పనులను నిర్వహించడం కోసం స్థానిక పరిపాలన శాఖ వారి ఆజ్ఞమేరకు క్రింద ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయబడింది. అంతమాత్రాన రహదార్ల శాఖ బాధ్యతలేమీ తగ్గలేదు ఎందుకంటే, ప్రభుత్వం తన విభాగాన్ని అనుసరించి స్థానిక సంస్థలకు చెందిన రోడ్ల నెన్నిటినో అప్పుడే స్వాధీనం చేసుకొన్నది. రహదార్ల శాఖ వాటినన్నిటిని నిర్వహిస్తున్నది ఆర్థిక పరిస్థితి అనుకూలించినవుడెల్లా వాటిని వాటి స్థాయిని పెంచడంకూడ జరుగుతున్నది. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందిన ఫలితంగా రాకపోకలు బాగా అధికమయ్యాయి దీని దృష్ట్యాగ్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉన్నందువల్లనూ రోడ్ల అభివృద్ధికోసం రాష్ట్రానికి సహాయం గురించి సిఫార్సు చేయవలసిందని మూడవ ఆర్థిక సంఘంవారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆ విజ్ఞప్తి నమన రించి, మూడవ ఆర్థిక సంఘంవారి అవార్డులో, రోడ్లు బాగుచేసి అభివృద్ధి చేయడంకోసం మూడవ ప్రణాళిక కాలంలో రాష్ట్రానికి సాలీనా రు. 50 లక్షల గ్రాంటు మంజూరు చేయబడింది. ఈ సహాయం మూలంగా పరిస్థితి కొంత మెరుగవుతుంది. ఈ మొత్తంలో రూ. 40 లక్షలు ప్రభుత్వ రోడ్లకోసం కేటాయించబడ్డాయి. దీనికితోడు ఆర్.టి.సి వస్తులుపడిచే ప్రభుత్వ రోడ్లపై నిర్వహణ పనులకోసం 1968-64 లో రు 75 లక్షలు గ్రాంటును కూడ మంజూరు చేయాలని సంకల్పించబడింది. అంతేకాకుండా మీద 1963-64లోరాష్ట్రరోడ్ల నిర్వహణకోసం రు 356.20లక్షలు మంజూరు చేయాలని సంకల్పం. జాతీయ రహదార్ల నిర్వహణకోసం రు. 37.08 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈపైకం భారతప్రభుత్వంనుంచి రాబట్టుకొనబడుతుంది.

ఇక కొన్ని ముఖ్యమైన పనులను గురించి, అవి ఏ దశలో ఉన్నదీ గౌరవ సభ్యులకు తెలియపరుస్తారు.

(ఎ) తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో జాతీయ రహదార్లపై నెం. 5 మళ్ళింపు ముఖ్యమైన రెండు పెద్ద వంతెనల నిర్మాణం చేపట్టడం జరిగింది. వీటి కయ్యే ఖర్చులో ఎనిమిదవ వంతును రాష్ట్రప్రభుత్వం భరించవలసి ఉంటుంది. మిగతాదాన్ని భారతప్రభుత్వం భరిస్తుంది, ఈ వంతెనల వివరాలు ఇలా ఉన్నాయి :-

గౌతమి వంతెన

గోదావరినది శాఖ అయిన గౌతమిపై ఆలమూరువద్ద వంతెనకు అడుగు కట్టుడుపని పూర్తయింది. పై కట్టడం కి సమను భారత ప్రభుత్వం 1963 జులైలో ఆమోదించింది. పగటున 160 అడుగులపొడవుగల ప్రిస్ట్రెస్సుడుకాంక్రీటు స్తంభాల పోతపోసేపని ప్రారంభమైంది. ఇప్పటికి తొమ్మిది స్తంభాలు తయారయ్యాయి. అంతేకాక లాంచింగ్ గర్డరును తయారు చేయడంకూడ ప్రారంభమైంది. ఇది 1968 ఏప్రిల్ అఖరుకు పూర్తికాగలదని

ఇటీవల హైదరాబాదులో జరిగిన ఆంధ్రనాటక కళాపరిషత్తు నాటక పోటీలలో ఉత్తమనటుడుగా ఎన్నికైన శ్రీ ఎం. వెంకట్రావుకు మంత్రి శ్రీ ఎ పి. సుబ్బారెడి బహుమతి నందజేస్తున్న దృశ్యం ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సాంస్కృతిక సంఘంవారి "మనిషిలో మనిషి" నాటకంలోని రఘుపాత్రకు ఈ బహుమతి ఇవ్వబడింది.

ఆగస్టు 31 నాటికి మలయేసియా నిర్మాణం తథ్యం: శ్రీ పీటర్ థామస్ ప్రకటన

సింగపూర్, మార్చి 14

ఏది ఏమైనా ఆగస్టు 31 నాటికి మలయేసియా నిర్మాణం తథ్యమని, బ్రిటిష్ విదేశాంగ వ్యవహారాలశాఖ పార్లమెంటరీ కార్యకలాపాల విభాగం ఉపమంత్రి శ్రీ పీటర్ థామస్ నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

శ్రీ పీటర్ థామస్ ఈ రోజు నే మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్‌ను కలుసుకొన్నారు.

ఆశించబడుతుంది. అప్పుడు పై కట్టడం కోసం గర్డరును ఉపయోగించే పని ప్రారంభించబడుతుంది. పని 30-6-1934 నాటికి పూర్తయి. రాకపోకలు ప్రారంభం కాగలదని ఆశించబడుతున్నది 1963 జనవరి నాటికి రు 1 25 65 166 ల ఖర్చు చేయబడింది. 1963-64 బడ్జెటు అంచనా క్రింద రు. 20,00,000 ల గ్రాంటును వినియోగిస్తారు.

వసిష్ఠ వంతెన

పిఠాపురం దగ్గర గోదావరి పాయ వసిష్ఠపై వంతెన నిర్మాణం 1961-62లో ప్రారంభమైంది. పని ముమ్మరంగా సాగుతోంది దీనికి రూ 94 19 000 ల ఖర్చు అంచనా వేయగా 1938 జనవరి నాటికి రూ 27,75 525 ల ఖర్చు అయింది. 1938-64 లో బహుశా దీని నిర్మాణం మీద రు 40 లక్షలు ఖర్చు కావచ్చు దీనిని 30-6-1964 నాటికి పూర్తయ్యేటటు నిర్ణయించబడింది.

భద్రాచలం వంతెన

1960 జనవరిలో భద్రాచలంవద్ద గోదావరిపై మరో వంతెన నేపట బడింది. ఇది ఆంధ్రలోని పశ్చిమ ప్రాంతాలకు రాకపోకల సౌకర్యాలు కలుగజేస్తుంది. అంతేకాదు ఆ ప్రదేశం ముఖ్యమైన యాత్రాస్థలం. కలపు రోడ్లుతోపాటు దీని నిర్మాణానికి రూ. 66 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది అందులో రూ. 20 లక్షలు భారతప్రభుత్వము భరిస్తుంది. పని చురుకుగా సాగుతోంది. 30-6-64వ తేదీ నాటికి పూర్తవుతుందని ఆశించబడుతోంది. 1963 జనవరి నాటికి రూ. 36 23,016లు ఖర్చు అయినాయి, కాగా 1963-64లో దీని కోసం రూ. 6,66,000 లు ఖర్చు పెట్టదలచారు.

రంగాపూరువద్ద కృష్ణపై వంతెన. మహబూబునగరజిల్లాలో జాతీయ రహదారిమళ్ళింపు: హైదరాబాదు-కర్నూలు రోడ్డుమీద రంగాపూరువద్ద కృష్ణపై వంతెన నిర్మాణానికి రూ. 36,29,000ల మొత్తం మంజూరైంది. మొదట్లో ఆమోదించిన ప్లానుల ప్రకారం వంతెన పొడవు 2 856 అడుగులు. దీనికి 49 స్పానులుంటాయి ఒక్కొక్కటి 57 అడుగులుంటుంది, కొన స్పాను 46 అడుగుల 9 అంగుళాలు. దీనికి నిర్మాణం రిజిడ్ ఫ్రేమ్ టైపులో వుంటుంది.

తరువరి రంగాపూరువైపు 80 అడుగుల విస్తరణ, గద్వాలవైపు 120 అడుగుల విస్తరణ చేయడంద్వారా మరో 200 అదనపు జలమార్గాన్ని ఏర్పాటు చేయడానికి ఉద్దేశించబడింది. నదిలో అధికంగా వచ్చే వరద నీటిని వదలివేయడానికి సరియైన జాగ్రత్తాచర్యగా ఈ అదనపు జల మార్గం ఏర్పాటు చేయబడింది

7-4-1959వ తేదీన ఈపని ప్రారంభమైంది. 31-12-60 నాటికి పని పూర్తి చేయాలని మొదట్లో నిర్ణయించబడింది పనిని 1959 ఏప్రిలు మాసంలోనే నిర్ణయించడంవల్లా మే మాసం మధ్యలోనే నదికి వరదలు వస్తూండడంవల్లా మొదటి సీజనులో వాస్తవంగా ఎటువంటి పని చేయడానికి వీలు లేక పోయింది. పని సరిగా 1960 నవంబరులోనే ప్రారంభమైంది. మొదట్లోచేయాలనుకున్నదానికంటే లోతుగా పునాదులు చేయాల్సి ఉండడంచేత, అదనపు స్పానులు అవసరం కావడంచేత, ఇంతకు ముందు అనుకున్నట్లుగా 31-12-1960 తేదీ నాటికి పూర్తి చేయడానికి వీలులేకపోయింది. దీనికి సంబంధించిన అన్ని పనులు 1963 మే మాసాంతానికి పూర్తి అవుతాయని ఇప్పుడు ఆశించబడుతున్నది.

రంగాపూర్ మీదుగా జాతీయ రహదారి మళ్ళింపు పనులు

ఈ మళ్ళింపు రోడ్డు, హైదరాబాద్

(మిగత 4 వ పేజీలో)

పరిశ్రమలు నిర్మాణపు పనుల అభివృద్ధికి సుప్రీం కౌన్సిల్ ఏర్పాటు

రష్యాప్రభుత్వంనిశ్చయించినట్లు సోవియట్ వార్తా సంస్థ ప్రకటన

మాస్కో, మార్చి 14 (రాయిటర్)

పరిశ్రమలు. నిర్మాణపు పనుల అభివృద్ధికై ఆర్థిక వ్యవహారాల సుప్రీం కౌన్సిల్ ను ఏర్పాటు చేయడానికి సంప్యా ప్రభుత్వం నిశ్చయించినట్లు సోవియట్ వార్తా సంస్థ నిన్న ప్రకటించింది

కమ్యూనిస్టు పార్టి ప్రిసీడియమ్ మంత్రి మండలిసంయుక్త సమావేశంలో. ప్రణాళిక విషయంలో కూడా సహకారాన్ని అందించే పై కౌన్సిల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారనికూడా తెలుస్తున్నది.

1964-65 కు జాతీయ ఆర్థిక పథకం 1966-70 దీర్ఘ కాలిక పథకాన్ని రూపొందించడానికి కూడా సంయుక్త సమావేశంలో నిర్ణయించారు.

అమెరికన్ ఫైటర్లు కూలిపోగా ముగ్గురి మృతి

సెయింట్ డిజర్, (ఫ్రాన్స్) మార్చి 14 (ఎ పి)

ఫ్రాన్స్ మంచి పశ్చిమ జర్మనీ నుంచి బయలుదేరిన రెండు అమెరికన్ విమానాలు నిన్న ఇక్కడ కూలిపోగా ముగ్గురు మరణించినట్టు అధికారులు ప్రకటించారు.

జర్నలిజం పవిత్రత

అసెంబ్లీలో పబ్లిక్ వర్క్సుశాఖ పద్దుల సమర్పణ

(శేష పేజీ తరువాయి)

కర్నూలు రోడ్డులో పెద్దేరువంతెనలో 1/4 వద్ద ప్రారంభమై కర్నూలు దగ్గర మంగళగిరి వంతెన సమీపంలో 12/4 మైలు వద్ద ఆఖరవుతుంది ఈ మళ్ళింపుకు అంచనా ఖర్చు

95/4 నుండి 100/2 మైళ్ళ వరకు రూ. 2,96,900

100/7 నుండి 106/ మైళ్ళ వరకు రూ. 1,99,800

రంగాపూర్ వైపు మళ్ళింపు రోడ్డు అంటే 95/4 నుండి 100/2 మైళ్ళ వరకు అంటా పూర్తి అయింది ఈ పనికోసం 1962 డిసెంబరు నాటికి రు. 3,28,510 ఖర్చయ్యాయి

కర్నూలు వైపు 100/7 నుండి 106/1 మైలువరకు మళ్ళింపు రోడ్డు విషయంలో మూడు (కాస్ డైవర్షన్) పనులు తప్ప మిగతా పని యావత్తూ పూర్తి అయింది మొత్తం పనుల సంఖ్య 114. ఈ మూడు పనులు మరో పది మాసాలలో పూర్తి అవుతాయని అంచనా వేయబడుతుంది 119/3 మైలు వద్ద కెనాల్ బ్రాంచింగ్ ఒకటి ఉంది దానికి భారత ప్రభుత్వం వారు "ఫ్లాస్ గేర్డ్ లెవెల్ బ్రాంచింగు పద్ధతిని ప్రతిపాదించారు. ఈ "ఫ్లాస్ లెవెల్ బ్రాంచింగు కోసం అంచనాలు పొందుపరుస్తూ త్వరితంగా పంపవలసినదని రైల్వేవారిని కోరడం జరిగింది. భారత ప్రభుత్వం వారు మంజూరు చేసిన తేదీ నుండి రెండు మాసాలలోగా ఈ పని పూర్తి అవుతుంది.

పై రెండు మళ్ళింపు పనులుగాక ప్రస్తుతమున్న జాతీయ రహదారి (నం. 7) మీద కెడ్ చర్ల నుండి 95/4 మైలువరకు (పెద్దేరు) 94 వంతెనలు లేని బ్రిడ్జింగు లున్నాయి ఈ బ్రాస్ డైవర్షన్ పనులు చాలవరకు పూర్తి అయ్యాయి.

14 మైళ్ళు వంతెనలుతప్పుమరికొన్ని 1963 మే మాసానికి పూర్తిఅవుతాయని అంచనాపడుతూవుంది ఈ మైళ్ళు వంతెనల కోసం భారత ప్రభుత్వం వారు ఇంకా అంచనాలు మంజూరు చేయవలసివుంది భారత ప్రభుత్వం మంజూరు అభించగలదనే ఆశతో పై పనులను ప్రారంభించేటందుకు చర్య తీసుకోవలసిఉంటుంది రంగాపూర్ మీదుగా పెద్దేరు కర్నూలుమధ్య మళ్ళింపు రోడ్డువరిలో మూడు వంతెనలు మినహా మిగతా పని యావత్తూ 1963 మే మాసానికి పూర్తిఅవుతుందని అంచనాపడుతున్నది వంతెనలు పూర్తిఅయ్యేవరకు వీటికి కెడ్ లెవెల్ బ్రాసింగులు ఏర్పాటు చేయబడ్డాయి.

తెనాలి రైల్వే ఓవరు బ్రిడ్జి

తెనాలి— వాడరేవు రోడుమీద ఉన్న ఓవరుబ్రిడ్జి కలుపురోడ్డు వేసేటందుకు ప్రభుత్వం వారు రూ. 5.50 లక్షలు 1961 నవంబరులో పరిపాలక మంజూరునిచ్చారు 1962-63 సంవత్సరంలో పనులు జరుపుకు పోవలసిందిగా రహదారుల చీఫ్ ఇంజనీరుకు అనుమతిచ్చారు ఈ సంవత్సరానికి ఈ పనికోసం రూ. 0.50 లక్షల మొత్తం గ్రాంటుమంజూరు చేశారు. కలుపురోడ్డు వేయడానికి రూ. 8.00 లక్షల పనిరింపబడిన మొత్తాన్ని మంజూరు చేసే విషయం పరిశీలనలో వుంది. అసలు రైల్వే బ్రిడ్జిని రైల్వేవారే నిర్మిస్తారు పంతెనకు కలుపురోడ్డను రహదారిశాఖ వారు వేస్తారు

కాకినాడలో ఉప్పుకయ్యమీద వంతెన నిర్మాణం

కత్తిపూడి నరసాపురం రేవు రోడ్డు మీద కాకినాడ మునిసిపల్ హద్దులలోని ఉప్పుకయ్య పై వంతెన నిర్మాణం ప్రారంభించబడింది దీనికి రు. 20 లక్షలు ఖర్చు కాగలదని భావించబడుతుంది ఈ వంతెన కాకినాడలోని పాత పూరు కొత్త పూరులను కలుపుతుంది అంతే కాకుండా మదరాసు, కలకత్తా జాతీయ రహదారిమీద ఉండే కత్తిపూడి నుంచి తూర్పు కోస్తాలో చిన్నతరహా రేవు పట్టణమైన నరసాపురాన్ని కలుపుతూ ఉన్నది పని 1959లో ప్రారంభమైంది పునాదుల పని పూర్తయింది పునాదులు వేయటంలోను ప్రభుత్వం వారు కొన్ని స్టీలు పనులను పరిష్కరించడంలోను కలిగిన చిక్కులవలన ఈ మధ్య కొంచెం జాప్యం జరిగింది ఇప్పుడు ఇటీవల పరిష్కార మయ్యాయి పని ముమ్మరంగా సాగుతున్నది 1963 మార్చి నాటికి ఇది పూర్తి అవుతుందని అంచనాపడుతున్నది

ఏజెన్సీ ప్రాంతాలలో ముఖ్యమైన రోడ్లు

అంతరాష్ట్రీయ రోడ్లకు ఆర్థిక ప్రాముఖ్యం గల రోడ్లకు సంబంధించి భారత ప్రభుత్వం యిచ్చే సహాయం క్రింద ఏజెన్సీ ప్రాంతాలలో రోడ్ల పనులు చేపట్టడం జరిగింది ఆరోడ్డుపనులు పనంతేలు రూ. 4 లక్షల ఖర్చుతో కొనసాగుతున్నవి మెళ్ళ పొడుపున మా రెడు మిల్లి నించి పింతూగకు పోయేరోడ్డు పదిలక్షల ఖర్చుతో చింతూరునుండి కూనవరం పోయేరోడు ఈ రోడ్లు పూర్తి అవడంతో రాజమండ్రి నుంచి భద్రాచలం అక్కడ నుంచి పైన జాబాదుకు చేరుగా కాకపోకల సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయి

అంతేకాకుండా ఒరిస్సా సరిహద్దు పూతరు ద్దమారుమూల ఏజెన్సీలో గూడెం నుంచి ధారకొండ ధారకొండను ండి పిలేరు వుంచి తిరిగి మళ్ళీ మేర రోడ్లు వేయడానికి మన ప్రభుత్వం పూనుకొన్నది దీని వల్ల విద్యుత్ శక్తి శాఖ నీలేరు ప్రాజెక్టు పనిని చేపట్టడానికి వీలుకలుగుతుంది రాతికట్ట డాలను నిర్మించడం ద్వారా రాత్రిపూట వరకు వేసిన ఈ రోడ్లు అన్నీ రుతువులోను ఉపయోగపడేటట్టు చేయబడుతున్నాయి. ఇప్పుడు ఏ పని సాగుతున్నది

తెలంగాణా ప్రాంతీయ సంఘం పనులు

963.64 లోనూ అటు తరవాత రూ. 158.12 లక్షల ఖర్చుతో ప్రారంభించాల్సిన పనులు జాబితాను ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం శాఖలు అభివృద్ధి విషయాల ఉపసంఘం శాఖలు వారు 2-2-63 వ తేదిన జరిపిన సమావేశంలో ఆమోదించారు. ఈ ఉపసంఘం వారు 1963-64 లో ఒక్కొక్క జిల్లాకు సుమారు రు 5 లక్షల చొప్పున రు 47 లక్షల మొత్తం పనులకూర్చడానికి అంగీకరించారు ఈ పనులు 1-4-64 తేదీనుండి ప్రారంభించ బడుతాయి ముఖ్యమైన పనుల జాబితా 2 వ అనుబంధంలో ఈయబడింది

భవనాలు

రు 9,35,29,000 ల మొత్తంగల "32 పట్టికలు వర్క్సు" అనే డిమాండు— క్రింద భవనాలకోసం రు 63,81,000 ల కేటాయింపు కోరడానికి పుదేశించబడ్డ ది

పై కేటాయింపు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి —

అసలు నిర్మాణాలు

1. మామూలు ప్రాంతాలు రు	14,94,000
2. మెడ్యూలు ప్రాంతాలు రు.	6,000
మొత్తం రు.	15,00,000

ఒక్కొక్క దానికి రు 10,000/ ల వరకు ఖర్చుకాగల చిన్నతరహా నిర్మాణాలను కొత్తగా నిర్మించడానికి ఇప్పుడున్న నిర్మాణాలకు చేర్పులుమార్పులు చేయడానికి లేక పిలిచు పనులను విద్యుత్ శక్తి వరఫరా ఏర్పాటులను మెరుగు పరచడానికి ప్రత్యేక మరమ్మత్తులు చేయడానికి ప్రభుత్వ శాఖ లన్నింటి అవసరాలను తీర్చుటకోసం ఈ మొత్తం కావలసి ఉంటుంది.

మరమ్మత్తులు

1. మామూలు ప్రాంతాలు రు.	53,20,000
2. మెడ్యూలు ప్రాంతాలు రు	64,000
మొత్తం రు	53,84,000

మామూలు ప్రాంతాలలో మరమ్మత్తులు కోసం కేటాయించిన రు 53,20,000/ల మొత్తంలో రాజభవన్ వద్దుకు ఖర్చు వ్రాయబడే రు 1,20,000/ల మొత్తం చేరఉంది

మరమ్మత్తులకూ-భవనాలమరియొక పీఠిలో వుంచడానికి అవసరమైన అన్ని పనులు దీని క్రిందికే వస్తాయి నివాస, నివాసేతర భవనాలపై పబ్లిక్ వర్క్సు శాఖ చెల్లించవలసిన రేట్లు పన్నులకు, అద్దెకు తీసుకున్న భవనాలపై చెల్లించవలసిన అద్దెలకు ఈ రు 53,84,000 ల మొత్తం అవసరమై వున్నది

ప్రజాశ్రేయస్సుదృష్ట్యా అత్యవసరమని భావించబడినవే తప్ప ఎట్టి భవనాలుగానిని నిర్మించకూడదని ప్రభుత్వ విధానం. ప్రస్తుత అత్యవసర పరిస్థితుల దృష్ట్యాకూడ. భారీ ఎత్తున కొత్తగా భవనాలు నిర్మించకూడదని ప్రభుత్వం వారునిర్ణయించారు. అందుచేత భవనాల నిర్మాణానికి 1963-64 వ సంవత్సరపు బడెటులో క్రింద తెలిపిన రెండు సంవత్సరాల కంటె తక్కువ డబ్బు కేటాయించబడింది,

ఖర్చును తగ్గించే ఉద్దేశంతో డిపార్టుమెంటువారు స్థానికంగా లభ్యమయ్యే వస్తువులు మరియు వినియోగిస్తూ తక్కువ ఖర్చుతో సాదా నిర్మాణాలు చేస్తున్నారు. అంతేకాకుండా స్పెసిఫికేషన్లకు సామర్థ్యానికి భంగము కలుగకుండా వీలైన సందర్భాలలో ఈ శాఖ వారే పనులను నిర్వహిస్తున్నారు

"49-పట్టికు వర్క్సుపై పెట్టబడి" అనే డిమాండు క్రింద భవనాలకోసం రు 1,94,88,000 ల మొత్తం కేటాయించబడింది ఇందులో టూరింజకోసం రు. 1,83,000/-ల మొత్తం చేరి ఉంది. ఈ కేటాయింపుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి —

(ఏ) ప్రణాళికేతర పథకాలు:

	రూ.
మామూలు ప్రాంతాలు....	86,34,000
మెడ్యూలు ప్రాంతాలు....	85,000
టూరిజం	1,83,000
(బి) ప్రణాళికా పథకాలు:	
....	1,16,86,000
మొత్తం	1,94,88,000

పై (1) వ అంశంక్రింద ప్రణాళికేతర కేటాయింపులో రాజభవన్ వద్దకు ఖర్చు వ్రాయబడే రు. 86,000/-ల మొత్తం చేరిఉంది ప్రణాళికేతర పథకాలకు క్రింద మూడో ప్రణాళికాశాలలో, ఇతర శాఖలవారు తమతమ బడ్జెట కేటాయింపుల్లో నుండి నిధులు సమకూర్చే నిర్మాణాలకు అదనంగా రు. 800 లక్షల ఖర్చుతో భవన నిర్మాణ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది రు 18,688 లక్షల ఖర్చుతో రవీంద్ర భారతి (పేషనల్ థియేటరు) నిర్మించబడింది. ఈ థియేటరు సాంస్కృతిక కార్యక్రమాలు మొదలైనవాటికి బాగా ఉపయోగపడుతున్నది.

మరో ముఖ్యమైనపథకం సిటీకోర్టుల భవనాలు పోలీసు కమీషనరు కార్యాలయం మొదలైనవాటిని నిర్మించడం ఇందుకోసం రు 8 లక్షల మొత్తం కోరబడింది ఇప్పుడు నగరంలో వివిధ కోరులు అద్దెభవనాల్లోవిచిరిన్నాయి సిటీకోరుల భవనాల నిర్మాణం పూర్తి అయినమీదట అన్నిఅద్దెల ఖర్చు తగ్గుతుంది

పోలీసు గృహవసతి పథకాలు

రు 28,24 లక్షల ఖర్చుతో పోలీసు గృహవసతి పథకాలక్రింద ఇండు నిర్మించడానికి కూడ బడ్జెటులో కేటాయింపు చేయబడింది ఈ పథకాలకు కేంద్ర ప్రభుత్వంనుండి ఋణసహాయం లభించుంది కర్నూలుతో ప్రత్యేక పాయుధ పోలీసులకోసం 40 ఇండు కాకినాడలోని రమణయ్యపేటలో పోలీసుసిబ్బంది క్వార్టర్లు యూనిఫుగూడలో ప్రత్యేక పాయుధ పోలీసులకోసం నివాసగృహాల నిర్మాణం ఇదివరకే ప్రారంభించబడి పని కొనసాగుతోంది, నైదాబాదు అంబర్ పేట నిరిందరాబాదులో నిబ్బంది క్వార్టరు నిర్మించడం, యూనిఫు గూడలో పోలీసు సిబ్బంది క్వార్టర్లనైన మొదటి అంతస్తు నిర్మించడం ఇవి కొత్తగా ప్రతిపాదించిన ముఖ్య పథకాలు ఈ భవనాల నిర్మాణం పూర్తి అయ్యాక గృహవసతి సమస్యపరిష్కారం కావడమేకాక ఈ డిపార్టుమెంటుకు అదాయం కూడా వస్తుంది

ఇదిగాక, పోలీసువారికోసం మొత్తం మీద రు 10.16 లక్షల ఖర్చుతో పరిపాలక భవనాలు నిర్మించడానికి బడ్జెటులో కేటాయింపు చేయబడింది బాటా నిర్మాణం పూర్తి అయిన తరువాత ఇప్పుడు ప్రయివేటు భవనాలకు ఇస్తున్న అద్దెల ఖర్చు తగ్గుతుంది

అద్దెగృహాల నిర్మాణ పథకాలు

అద్దెగృహాల నిర్మాణం పథకం, కింద జీవితభీమా సంస్థ యిచ్చిన ఋణాలతో నగరంలోను, జిల్లాలోను రూ. 28,55 లక్షల వ్యయంతో పిల్లింటి వసతి గృహాలను నిర్మించేందుకు ప్రతిపాదింపబడింది ఇంతేకాకుండా మధ్యరకం ఆదాయం వచ్చేవారికోసం ఉద్దేశించిన గృహనిర్మాణ పథకంక్రింద ఈ శాఖ గృహాలను నిర్మిస్తున్నది. ఇందు కనవరమయిన మొత్తాలను ప్రభుత్వం ఋణాల రూపంలోను, అడ్వాన్సుల రూపంలోను ఇస్తున్నారు. ఈ పథకాలు అమలు జరిగిన తరువాత ప్రభుత్వోద్యోగులకు ఇండ్ల సమస్య తీరగలదు

"ప్రణాళిక" క్రింద కొన్ని ముఖ్య పథకాలు ఇదివరకే పూర్తయ్యాయి రూ. 64,86 లక్షల వ్యయంతో ఉస్మానియా వైద్య కళాశాల నిర్మాణం. ఉస్మానియా వైద్యకళాశాలా, గాంధీ వైద్య కళాశాల నిలోఫరు ఆసుపత్రుల స్థాయిని పెంచడం ఇందులోముఖ్యంగా చెప్పుకోదగ్గవి ప్రభుత్వ విధులేకాక ప్రజలమంది నిరాశ్రయులుకూడ అభించిన శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాలలు, శ్రీ రామ్‌నారాయణ్ రూయా అసుపత్రుల నిర్మాణంకూడ సాగుతున్నదే "వైద్యం" క్రింద ఇప్పుడు రూ. 26,74 లక్షలకు చేసిన డిమాండు వైద్యకళాశాలలు ఆసుపత్రులు మొదలయిన వాటిస్థాయి పెంచేటందుకు, ఇప్పుడు జరుగుతున్న పనులను పూర్తిచేయడానికిగాను ఉద్దేశించబడింది. ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో పొదుపు చేయవలసిన అవసరం ఉన్నందువల్ల క్రొత్తగా ప్రధాన పథకాలేవీ ప్రతిపాదింపబడలేదు.

"విద్య" పద్దుక్రింద కూడ రు 16,60 లక్షల వ్యయంతో కోరుకొండలోని సైనిక పాఠశాలకు భవనాలు మొదలయినవాటి నిర్మాణం పూర్తిచేయడం ముఖ్యంగా చెప్పుకోవలసిన సంగతి 1963-64 సంవత్సరానికి "విద్య"- సాధారణ) పద్దుక్రింద రూ. 15,51 లక్షల వ్యయం మాత్రం ప్రతిపాదింపబడింది. వివిధ పాఠశాలలు. దేశీక్ శిక్షణ పాఠశాలలు బహుళార్థసాధక పాఠశాలలు కళాశాలలు చెలకొల్పబడి ఉన్న ప్రస్తుత భవనాలకు చేయవలసిన అదనపు పనులకయ్యే ఖర్చుమరుకూడ పై మొత్తం లోమండే భరించాల్సి ఉంటుంది. ఫతేమైదాన్‌లోని స్టేడియం కోసం రూ. 3,85 లక్షలు కోరడమైనది పూర్తయిన తరువాత ఇటువంటి స్టేడియం రాష్ట్రంలో ఇదే మొదటిదవుతుంది. హైదరాబాదులో ఇన్‌డోర్ గేములకోసం ఒక స్టేడియం నిర్మాణం తలపెట్టబడింది ఇందుకు రూ. 1 లక్ష కేటాయించ బడింది ప్రతిపాదించిన ఒకే ఇక క్రొత్త నిర్మాణం పదంచే సెంట్రలు రికార్డుఆఫీసు నిర్మాణం ఇందుకోసం బడ్జెటులో చేసిన కేటాయింపు రు. 1 లక్ష దీనికి సంబంధించిన పనిసాగుతున్నది

పాలిటెక్నిక్కులు, పారిశ్రామికశిక్షణ సంస్థలు జూనియరు సాంకేతిక పాఠశాలలు మొదలయిన వాటికోసం భవనాలను నిర్మించేటందుకు సంబంధించిన పని పూర్తి చేయడానికి తలపెట్టిన ఇతర పనులకుగాను "విద్య" (సాంకేతిక) పద్దు క్రింద రు. 49,25 లక్షలు మొత్తం కోరడమైనది నిర్మాణం పూర్తయిన తరువాత ఎంతో అవసరమయిన సాంకేతిక సిబ్బందికి విద్యను బోధించడంలోను. శిక్షణ ఇవ్వడంలోను ఈ భవనాలు ఎంతో ఉపయోగ పడతాయి.

తిరుపతిలో వ్యవసాయ కళాశాల స్థాపనకోసం భవనాలనునిర్మించేటందుకు "వ్యవసాయం" పద్దు క్రిందరు. 8 లక్షలు మాత్రం కోరడమైనది "టూరిజం" క్రింద రు. 1.88 లక్షల మొత్తం వివిధటూరిస్టు కేంద్రాలలో విశ్రాంతి గృహాలను స్థాపించేటందుకు ఈ కేంద్రాలలో సౌకర్యాలను కలిగించడానికి గాను కోరడమైనది.

కొల్లేరు ప్రాంతీయ సర్వసేవక సమావేశం

ఏలూరు మార్చి 14

డి 5-3-63 వాడు కైకలూరు జూనియర్ టౌనీసులో మధ్యాహ్నం గం 2 లకు కొల్లేరు ప్రాంతీయ సర్వసేవక సమావేశము శ్రీ గోరాగోపరాజు రామచంద్రరావుగారి అధ్యక్షతన సమావేశం జరిగింది ఆ సమావేశంలో కొల్లేరు ప్రాంతంలో కష్టనష్టముల విషయములలోను ఆంధ్రలో "నిరాలైసన్సులు దుర్వినియోగమైనందున ఫిబ్రవరి 1వ తారీఖు నుండి శ్రీ గాంధీ సేవాశ్రమంలో మండవల్లి శ్రీమానే పలి మల్లికార్జున గుప్త అమరణ నిరశనదీక్ష పూనినసందర్భంలో ప్రభుత్వం ఇంతవరకు నిష్క్రియముగా యున్నందువలన విమర్శిస్తూ దిగువవారు మాటలాడిరి శ్రీసాధుసుబ్రహ్మణ్యం శ్రీ గారాజీ శ్రీ లవణం శ్రీ యేర్నేని సూర్యనారాయణ శ్రీచింతా ఆంజనేయులు శ్రీ తమ్మిశెట్టి విశ్వేశ్వరరావు శ్రీ మండా వెంకటనర్సయ్యగార్లు మాట్లాడిరి శ్రీ మేడిది సూర్యనారాయణ (తెలంగాణా జిల్లాల మద్యనిషేధ అర్గనైజరు శ్రీ గు పగారు ది 2-3-63 "నాడు ప్రకటించిన "నాపాయోపద్యేయము" అను పత్రికటన పరలో చదివి వినిపించిరి

పథకు చాలమంది కొల్లేరు ప్రాంతరైతులు. కార్యకర్తలు విచ్చేసిరి ఈ సభను శ్రీ యలమంచిలి- భాస్కరరావుగారు (మాజీ శాసనసభ్యులు గెసిడెంటు) అర్గనైజింగు చేసివిచ్చారు. సభలో ఈ దిగువ తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించిరి-

1 భారత మాజీ రాష్ట్రపతి శ్రీ డాక్టర్ రాజేంద్రప్రసాదుగారి, మరణమునకు తమగాఢ సంతాపమును వెలుబుచ్చుతూ వారి కుటుంబమునకు సానుభూతిని వెలువరించిరి.

2 రాష్ట్రపతిగల శ్రీ వ్యాయ పరిరక్షణకై శ్రీ మల్లికార్జున గుప్తగారు సాగించుచున్న అమరణ నిరశనదీక్ష బలపరుస్తూ ప్రభుత్వమువారు వెంటనే జోక్యము కలుగజేసుకొని గుప్తాగారి ప్రాణరక్షణకై నిరాలైసెన్సులను వెంటనే రద్దుచేయమని తీర్మానించడమైనది.

3. కొల్లేటి ప్రాంతములో, ప్రత్యేకముగా బుడమేరు చంద్రాయకాలువయిన ఏరియాలో ప్రభుత్వమునకు, రైతులకు మధ్య దళారీలు, కొంతమంది పెట్టుబడిదార్లు తాము పంటలకు నిరు వరఫరా చేస్తున్నామని రైతు వండించే పంటలో పుట్టికి 8 లేక 4 బస్తాలు చొప్పున రైతులనుండి బలవంతముగా, నిటి తీరువాక్రింద వసూలు చేసే విధానాన్ని ఖండించుచూ ప్రభుత్వము వెంటనే కలుగజేసికొని విచారణ జరిపి రైతులకు రక్షణ కలుగజేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి జేయడమైనది

4. కోస్తాటి ప్రాంతం ప్రత్యేకముగా కైకలూరు కాలూకా, వరదప్రాంతం పంటలు వరదలవల్ల దెబ్బతిని పోవుచుండుటవలన ప్రజలు అస్వస్థులకై అరికంగా చెమకబడియున్నారు. ప్రజలను ఈ దుస్థితినుండి, తొలగించవలెనన్న కొల్లేటి సమగ్ర ముంపునివారణ పథకం అమలు పర్చకపోవుటవల్ల ప్రజలకు దాదాపు 8 కోట్లు ప్రభుత్వానికి దెబ్బతిలక్షలు ప్రతి సంవత్సరం ఆదాయం పోతున్నది. గాన ప్రభుత్వము వెంటనే ఈ పథకాన్ని అమలుపర్చవలెను, చంద్రాయకాలువ. రెగ్యులేటరీ ప్రాజెక్టు ఏరియాలో పంటకాలువలు త్రవ్వి నీటి వసర్లు కలుగజేయకుండాపే రైతు జీవితాన్ని మించిన బెటర్ మెంట్ లేవీ రైతులపై ప్రభుత్వము విధించింది ఇది అన్యాయము. గానపాగునీటి వసర్లుగలుగజేయుటకు "చంద్రాయ కాలువ కిరువైపుల గల సైడ్ కాలవలను బాగుచేయుటకు మైలువరకు త్రవ్వించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడమైనది.

(6) బంగారు కంటోలు పెట్టుట వలన స్వర్ణకారుల కుటుంబాలకు వీలలకు విద్యా, ఉద్యోగాలు, బంజరు భూములు పదుపాయము కలుగజేయవలెను.

ఇరాకీ సిరియా విప్లవాల్లో బాత్ సోషలిస్టుల పాత్ర

(శేష పేజీ తరువాయి)

తోనేవుంటున్నాయి యీపరిస్థితిసానికి కమ్యూనిస్టుల చిక్కులలో పిటిందని కమ్యూనిజంతో మాకు పేచీలేదు కాని మా దేశంలో కమ్యూనిస్టు పార్టిని పరిహరించివేదిలేదు అనేది అరబ్ నిశ్చయం

బాత్ సోషలిస్టుల బలం పెరగడంతో అధికారంలో వుంటుండిన రాజరికాలు భూస్వామ్య వర్గాలు సోషలిస్టు వ్యతిరేక నిర్బంధ చర్యలకు పూనుకొన్నాయి యీ సంఘర్షణలలో కమ్యూనిస్టులనుకి గొల్పి సోషలిస్టులపై దాడులు చేసేవారు యీ రోజులలో ఈజిప్టు బాపర్ ప్రాధేశం అయిపోయి అంతర్జాతీయ సోషలిజం తటస్థ విదేశాంగ విధానం అనే పాలసీని ప్రకటించినప్పుడు సోషలిస్టులకు కొంత ప్రాణం పోసినట్లయింది బాపర్ వినిపించిన అరబ్ ఐక్యత అనే పిలుపును అందుకుని సిరియాను ఈ తీవ్రలో కలిపివేసి "ఐక్య అరబ్ రిపబ్లిక్ "గా రూపొందించాలని బాత్ సోషలిస్టు తీర్మానించుకొన్నారు. ఐక్యతకు అవరమైతే పార్టీనే రద్దుచేస్తానని. అరబ్ సోషలిస్టు పార్టీకి బాపర్ తు అధ్యక్షుని చేస్తానని కూడా ప్రకటించారు మైకేల్ ఇఫ్‌లాక్.

కాని బాపర్ చర్యలుక్రమేపి మరొక పరిణామానికు దారితీశాయి సిరియాప్రభుత్వంలో బాత్ సోషలిస్టులు- ఇతర జాతీయవాదులు సగం-సగం-పునాదిపైన పదవులలోవుండిన బాపర్ జాతీయవాదులను ప్రయోగించి- సోషలిస్టుల బలం తగ్గించడానికి ప్రతి విషయంలో యీజిప్టు అధికారులు కలుగజేసుకుని డిక్టేషన్ చెప్పడం-అవిధంగా బాపర్ అరబ్ రాజ్యాలను స్వాధీనం చేసుకొనును అరబ్ జాతీయతను పుపయోగించుకొంటున్న నియంత ఈజిప్టు సామ్రాజ్యవాది అనే విమర్శలు సోషలిస్టులు చెయ్యబూగారు. దాదాపు ఇదేవాదమును కమ్యూనిస్టులూ చేస్తూవచ్చారు అవిధంగా సిరియాలో ప్రభుత్వం పతనమై ఈజిప్టు నుండి విడబడిపోయింది. దీనితర్వాత నాపర్ తన విధానాన్ని కొంత మార్చుకున్నట్లున్నారు. "అరబ్ ఐక్యతంటే అర్థం అన్ని రాజ్యాలు ఏక ప్రభుత్వం కావడంలేదు" అనే స్థితికి వచ్చాడు మైకేల్.

"మేము పొరపాటు పడ్డాము ఇట్లాంటి కలయిక తప్పదం ఇక అరగవిన్నం" అని సోషలిస్టు నాయకుడన్నాడు

ఇరాక్‌లో భాసిమ్ నాయకత్వాన 1958లో రాజరికం కూల్చబడప్పుడు బాత్ సోషలిస్టులు పూర్తి సహకారం ఇచ్చారు. బాపర్ కూడా సహకారం ఇచ్చి ఇరాక్ యు ఎ ఆర్ లో కలుస్తుందని కలలుకన్నారు కాని భాసిమ్ తనకు తానే ఒక నియంతగా తల ఎత్తాడు భాసిమ్‌కు-బాపర్‌కు పడాడూ పడలేదు కాని రష్యా రెండు ప్రభుత్వాలకు ఆయుధాలు ఆర్థిక సహాయం చేసే ఒడంబడికలు చేసుకొని - యీ రెండు దేశాలను ఒకరికి వ్యతిరేకంగా ఒకరిని అదుపులో పెట్టవచ్చునని ఆశించినట్లుంది. యిరాక్‌లో సోషలిస్టుల ప్రభావం ఎక్కువవుతుంది. కాని సోషలిస్టులు అతిత్వరగా పైకిరావడం గమనించిన భాసిమ్ కమ్యూనిస్టుల పుపయోగించి సోషలిస్టులను తుదముట్టించగలనని ఊహించి-ప్రజాకోర్టుల పేరుతో సోషలిస్టుల, జాతీయవాదుల హత్యాకాండ ప్రారంభించారు. ఈ నిర్బంధ కాలంలో సోషలిస్టుపార్టి రహస్యంగా వెళ్ళి చక్కటి తిరుగుబాటు పద్ధతిని నిర్మించడం - ఫిబ్రవరిలో భాసిమ్‌ను అంతంచేయడం జరిగింది. దీని ప్రభావంగా సిరియాలో సైనిక తిరుగుబాటు సాగి అచ్చుట నూతన ప్రభుత్వం ఏర్పడింది ఇరాక్‌లో ఏర్పడిన ప్రభుత్వంలో 10 మందిలో 8 మంది సోషలిస్టులు మంత్రివర్గంలోకి వచ్చారు. ప్రధాన శాఖలన్నీ సోషలిస్టు పార్టీ కార్యదర్శి క్రింద వున్నాయి. అలాగే సిరియా నూతన ప్రభుత్వ ప్రధాన మంత్రి సోషలిస్టుపార్టీ కార్యదర్శియైన సలాలిజారీకు అభించింది యీ ప్రభుత్వాలు రష్యాతో సైనిక పందులు, ఆర్థిక సహాయ పడంబడిలో వున్నాయి. అయినా దేశంలో కమ్యూనిస్టు పార్టీలను తమించేట్లు కనపడడంలేదు. సైనిక తిరుగుబాట్ల ద్వారా సోషలిస్టుల అధికారమునకు రాకుండా చూడను కమ్యూనిస్టులు యీ దేశాలలో ప్రయత్నించి విఫలమై ప్రజా విప్లవాలకు పిలుపు ఇచ్చారు. ఆ విధంగా నూతన ప్రభుత్వాల ఎదిరించను ప్రయత్నించి కూల్చి వెయ్యబడుతున్నారు. ఇట్టి కమ్యూనిస్టు వ్యతిరేకతను రష్యా ఖండించింది. కాని నూతన ప్రభుత్వాలు దాన్ని ఖాతరు చెయ్యలేదు. "మా దేశాలలో ఒడంబడికలు వున్నంత మాత్రాన-అంతరత రాజకీయాలలో ఎవరు వేలుపెట్టినా ఒప్పుకోము" అని స్పష్టం చేశారు. బాత్ సోషలిస్టుల విశ్వాసాలు పంథాలు ప్రజాస్వామ్య సోషలిజానికి సంబంధించినవి. దీనితోడు కమ్యూనిస్టు నియంతృత్వ పద్ధతులకు వారు వ్యతిరేకులు. కావున యీ దేశాలు ఏమార్గం పట్టనున్నదో చూడవలసివుంది.

కువెట్‌తో దౌత్య సంబంధాల స్థాపనకు రష్యా నిర్ణయం

లండన్, మార్చి 14

సోవియట్ యూనియన్ కువైట్‌తో దౌత్య సంబంధాలు నెలకొల్పుతో దలచినట్లు లండన్‌లో కువైట్ రాయబార కార్యాలయం నేడు ప్రకటించింది.

సిరియా కొత్తప్రభుత్వానికి స్వీడన్ పరిగణన

స్టాక్ హోమ్. మార్చి 14 (ఎ.పి.)

సిరియా నూతనప్రభుత్వాన్ని స్వీడన్ నేడు గుర్తించినది

బాపట్లలో చిన్న వ్యవసాయదారులకు కెనడా రోటరీక్లబ్ విరాళం

బాపట్ల మార్చి 14

కెనడా దేశంలోని డార్టు మౌతు రోటరీక్లబ్ వారు 200 డాలర్లు (877 రూ) చిన్న వ్యవసాయదారులకు కావలసిన పరికరముల పుపయోగం నిమిత్తం బాపట్ల రోటరీక్లబ్ వారికి విరాళంగా పంపించారు బాపట్ల రోటరీక్లబ్ వారు త్వరలో స్ప్రేయింగు పెట్లు వగైరాలొని యీ ప్రాంతపు సన్నకారు రైతులకు ఉచితంగా పాడకం నిమిత్తంయివ్వదలిచినట్లు తెలిసింది

సైరోస మార్చి 14

ఇండియాలో సోవియట్ రాయబారి శ్రీ ఐ. వి. పెనెడికోవ్ నేడు ఒక సందేశాన్ని పంపుతూ బిలాయ్ ఉక్కు కర్మాగారం పనివారిని అభినందించారు

ఉపఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల విడుదల

రాజ్యసభలో కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తాకు శ్రీ సేన్ హామీ

న్యూఢిల్లీ మార్చి 11 (పి టి ఐ)

ఉప ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థు లెవరైనా నిర్బంధంలో ఉన్నపక్షంలో వారి విడుదలకై ఎలక్షన్ కమిషన్ యత్నించగలదని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ భూపేష్ గుప్తాకు న్యాయశాఖమంత్రి శ్రీ ఎ. కె. సేన్ హామీ ఇచ్చారు.

క్రమబద్ధమైన న్యాయమైన ఎన్నికల ప్రచారానికి విధిమైన అవరోధాలు కల్పించరాదని ఎలక్షన్ కమిషనర్‌కు, రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం తెలిపిందని ఆయన అన్నారు

ఈ సౌకర్యాలను ఉపయోగించుకొని దేశభద్రతకు భంగం కలిగించడానికైనా లేదా యత్నిస్తే మాత్రం ప్రభుత్వం సహించబోదని శ్రీ సేన్ అన్నారు.

శ్రీ భూపేష్‌గుప్త తెచ్చిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ, దేశానికి మహోపద్రవం సంభవించిన పరిస్థితిలోకూడా అధికారాన్ని ఎంతో జాగ్రతతో చేటి ప్రభుత్వం వినియోగించిందనే విషయం శాశ్వత ప్రశంసలకు పాత్రమైనది" అని శ్రీ సేన్ అన్నారు

గుంటూరు మార్చి 14 (స్వ. వి)

ప్రముఖ పత్రికా రచయిత, మాజీ కౌన్సిలు కమిటీలో అకౌంటెంటు అయిన శ్రీ నరహరి నరసింహారావుగారు తమ జ్యేష్ఠపుత్రి తిరుచిలకా విజయలక్ష్మిని చి॥ రామచంద్రరావునకిచ్చి వివాహం గావించిన సందర్భంలో నగరంలోని ప్రముఖులక

కొత్త విద్యుచ్ఛక్తి రేట్లలో కొన్ని మినహాయింపులు

డిమాండ్లపై చర్చకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 14

రాష్ట్రంలో వ్యావసాయిక అవసరాలకు. గ్రామాలలో విద్యుద్దీపాలు వెలిగించడానికి నూతనంగా విధించబడిన రేట్ల లో కొన్ని మినహాయింపులు చేస్తున్నట్లు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడు రాష్ట్రఅసెంబ్లీలో ప్రకటించారు.

ఈ మినహాయింపుల్నిబట్టి పరిశ్రమల పవర్ కు వార్షిక కనీసగ్యారంటీ ప్రస్తుతమున్న 45 శాతం నుండి 25 శాతానికి తగ్గింపబడుతుంది.

వ్యవసాయ అవసరాలకు పరఫరా చేయబడే విద్యుచ్ఛక్తి రేట్లుకూడా 5 రూపాయల నుండి 1 రూపాయికి తగ్గింపబడుతుంది. ఫ్యూజు మార్చడానికి చార్జి 1 రూపాయి మాత్రమే విధించబడగలదు. ప్రస్తుత చార్జి రూ 2.50 నయాపైసలు.

ఇరవై శాతం, అంతకు తక్కువ బల్బులు ఉపయోగించే గ్రామాలలో విద్యుచ్ఛక్తి కోత ఉండదని, ఎన్ని వాండీల్ పవర్ బల్బులైనప్పటికి బల్బు ఒక్కొంటికి 60 నయాపైసలుమాత్రమే చార్జి చేస్తారని కూడా శ్రీసుబ్బారెడ్డి తెలిపారు.

పంపుసెట్లుల ప్రతిమూడు సెట్లు బల్బులకు 40 వోల్టుల రెండు అదనపు బల్బులు ఉపయోగించడానికికూడా అనుమతిస్తారని మంత్రి తెలిపారు.

విద్యుచ్ఛక్తి డిమాండ్లపై జరిగిన చర్చకు సమాధానంచెబుతూ మంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి ఇంకా ఇలా అన్నారు:

"గ్రామాలలో విద్యుచ్ఛక్తి సరఫరా మందకొడిగా సాగడానికి విద్యుచ్ఛక్తి కొరతే కారణం. విద్యుచ్ఛక్తి విస్తరణకోసం స్వచ్ఛంద విరాళాలు సేకరణ పథకం ఈ సంవత్సరం కూడా కొనసాగింప బడుతుంది. పరిశ్రమికింద మామూలుగా అమలు జరుగవలసిఉన్న విద్యుత్‌కరణ కార్యక్రమాలతోపాటు పై కార్యక్రమం కూడా అమలు పరచ బడుతుంది. ఇకనుండి కేవలం ధనికులకు మాత్రమే విద్యుచ్ఛక్తి సౌకర్యాలు లభిస్తాయనడం సమంజసం పరిశీలించాలి.

విద్యుచ్ఛక్తి ఉత్పాదక శక్తికి, కచ్చితంగా ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తికి మధ్యవ్యత్యాసం ఉంటున్నదని సభ్యులు చెప్పారు. ఇందులో ఆశ్చర్యపడవలసిన అంశమేమీలేదు అన్ని కేంద్రాలలోను జనరేటర్లు కేవలం విద్యుచ్ఛక్తి వినియోగం ఎక్కువగా జరిగే సమయంలో మాత్రంఉపయోగింపబడతాయి తక్కిన సమయంలో పని చేయకుండా ఉంటాయి.

సిబ్బంది సీనియారిటీ లిస్టులు

తెలంగాణ, ఆంధ్రప్రాంతాలకు శాఖాపరిక ఉద్యోగుల సీనియారిటీ లిస్టులు సిద్ధం చేయడమైనది. తొలగించబడిన వస్తే చివరకు ఉద్యోగంలో పనిచేస్తూ కొనసాగించి వారిని ముందుగా తొలగించడం జరుగుతుంది.

మంత్రిసమాధానానంతరంపథకిమాండ్లను మంజూరు చేసింది. కోత తీర్మానాలన్నీ తోసివేయ బడినాయి.

అంతకుముందు స్పీకరుశ్రీవి.వి.సుబ్బారెడ్డి శ్రీ బావిలాల గోపాలకృష్ణయ్య లేవదీసిన పాయింట్ ఆఫ్ ఆర్డరును తోసివేశారు.

1963-64 సంవత్సరానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి కోరు ఆదాయ వ్యయాన్ని గురించి చేసిన ప్రతిపాదనలను గురించి చర్చించే అధికారం విద్యుచ్ఛక్తిసరఫరా చట్టంక్రింద రాష్ట్ర అసెంబ్లీకి కలదని శ్రీ బావిలాల అన్నారు.

కోర్టు నివేదిక అసెంబ్లీకి సమర్పించబడకపోవటం వల్ల సభా కార్యక్రమాలు నిలిపివేయ బడటం జరుగదని స్పీకరు అన్నారు. దాన్ని గురించి చర్చించడానికి ఇది సమయం కాదని కూడా ఆయన అన్నారు.

రాష్ట్రపతితో మార్షల్ షావలీ సమావేశం

న్యూఢిల్లీ మార్చి 14 (పి. ఇ. ఐ.)

అఫ్ఘనిస్తాన్ రాజు బంధువుమార్షల్ షావలీ నేటిఉదయం రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను సందర్శించారు. ఆయన వెంట కొమారుడు ప్రిన్స్ అబ్దుల్ వలీ కోడలు ప్రిన్సెస్ బిల్ కిస్ కూడా ఉన్నారు.

రాష్ట్రపతితో వారు సేరగంటసేపు ముచ్చటించారు. అనంతరం మార్షల్ షావలీ రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను కలుసుకున్నారు.

సూడాన్ ప్రెసిడెంట్ ఇండియా పర్యటన వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 14 పి.టి.ఐ.

ఈనెల మూడవ వారంలో ఇండియా సందర్శించ వలసివున్న సూడాను ప్రెసిడెంట్ అబ్బేద్ తన పర్యటన వాయిదా వేసినట్లు తెలుస్తున్నది.

ఆరోగ్యం కారణాలవల్లా, రాష్ట్రవ్యవహారాలను చూచుకోవలసి ఉన్న కారణంగా ఈ వాయిదా వేసినట్లు తెలుస్తున్నది

కాశ్మీర్ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

చేసే ఆచరణ సాధ్యమైన అంగీకారం పైనా చివరకు కుదరకపోతుందా అన్న ఆశతో చర్చలు కొనసాగించడానికి ఇండియా అంగీకరించినదని అవగాహనవున్నాడు,

స్వరణ్ సింగ్, శ్రీ భుట్టో నేటి రాత్రికి మళ్ళీసమావేశమై సంయుక్త ప్రకటనకు తుది స్వరూపం యిస్తారు. ఆ ప్రకటన రేపు విడుదలచేయబడుతుంది.

నేడు మంత్రివర్గస్థాయి చర్చలు జరగడానికి ముందు ఉభయ పక్షాలకు చెందిన కొందరు సలహాదార్లు 45 నిమిషాల పాటు సంభాషణలు జరిపారు.

ఇండియా తరపున కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ వై. డి. గుండేవియా పాకిస్తాన్‌లో భారత హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథి. విదేశాంగ వ్యవహారాల డైరెక్టర్ శ్రీ ఎస్.ఎస్. షోప్రా, పాకిస్తాన్ తరపున విదేశాంగ శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎ. ఎమ్. షఫాఖత్, విదేశాంగ మంత్రిత్వశాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. అపిచర్చలలో పాల్గొన్నారు.

అమెరికా, బ్రిటన్‌ల ఆదుర్దా

బ్రిటిష్ దౌత్యవర్గాల వారి ప్రకారం ఈ ప్రతిష్టంభన తొలగాలని అమెరికా, బ్రిటన్‌లుచాలా ఆదురా చెందుతున్నట్లు తెలుస్తున్నది అందుకే బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్ గోర్ బూత్, అమెరికా రాయబారి ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ ఉభయ పక్షాల నాయకులను అనేక సార్లు కలిసి మాట్లాడారు

నిర్దిష్ట వ్యవధి ప్రకారం వారు తమలో తాము కూడా చర్చలు జరుపుకొన్నారు సంభాషణల ప్రగతిని గురించి యెప్పటికప్పుడు తమప్రభుత్వాలకు తెలియజేస్తూ ఉన్నారు కూడా అని ఆ వరాల వారన్నారు.

మంత్రుల చర్చలు

భారత, పాక్ మంత్రులు నేటిమధ్యాహ్నం అరగంట సేపు సంభాషణలు జరిపారు. మళ్ళీ రాత్రి సమావేశం జరపడానికి నిర్ణయించారు.

పోప్ సందేశం

వాటికన్‌సిటీ, మార్చి 14 (రాయిటర్)

నిర్వాసంలో తుదిశ్వాసనిర్మూలనకు సుహృద్భావసంకల్ప వారంతో తోడ్పడాలని పోప్ జాన్ నేడు విజ్ఞప్తి చేశారు.

మైనర్ రోడ్డుపై స్త్రీ అపహరణ

పోలీసుల చాకచక్యంవల్ల ఉప్పల్ సమీపంలో కనుగొన్నట్టు వెల్లడి: ముగ్గురి అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14

25 సంవత్సరాల వయస్సుగల ఒక స్త్రీని కొందరు వ్యక్తులు గోపామహల్ ప్రాంతం నుండి నిన్న సాయంత్రం 7-30 గంటలకు బలవంతంగా ఎత్తుకొని పోయినట్టు వార్త అందగానే, నగరంలోని పోలీసు సిబ్బంది యావత్తూ ఆమె అన్వేషణ ప్రారంభించారు.

ఇక్కడికి ఏడుమైళ్ల దూరంలోఉన్న ఉప్పల్ కు ఒక మైలు దూరంలో ఒక గుడిసెలో ఆ స్త్రీని పోలీసులు కనుగొన్నారు. అదేగుడిసెలోఉన్నట్టు చెప్పబడుతున్న ముగ్గురువ్యక్తులను పోలీసులు కస్టడీలోనికి తీసుకొన్నారు. ఆ స్త్రీ ముగ్గురుపిల్లలతల్లి అని గోపామహల్ ప్రాంతంలో నివసిస్తున్నదని తెలిసినది

నిన్న సాయంత్రం ఒక వృద్ధురాలితో ఇద్దరో ముగ్గురో పిల్లలతో కలిసి, ఆమె దర్జీవద్దకు వెళ్లినట్టు తెలుస్తున్నది.

ఆమె ఇంటికి తిరిగి వస్తుండగా, ఒక వ్యక్తి వెనుకనుండి ఆమెను పట్టుకొని నోరుమూసినట్టూ మరోవ్యక్తి ప్రక్కనే వేచి ఉన్న టాక్సీలోనికి ఆమెను త్రోసినట్లూ తెలుస్తున్నది. గోపామహల్ స్టేడియంకు వెళ్లే మైనరోడ్డుపైనున్న అంజనేయస్వామిగుడికి ఎదురుగా ఈ సంఘటన జరిగింది

వెంటనే కేకలు వేయడం జరిగింది. 12 ఏళ్ల వయస్సు గల ఒక బాలుడు టాక్సీ నెంబరు గుర్తు పెట్టుకున్నాడు ఆమెభర్త బేగంబజార్ పోలీసుస్టేషనులో పెట్టుకున్న విద్యాదులో ఈవిషయాన్ని వెల్లడిచేశాడు

బేగం బజార్ పోలీసులు వెంటనే ఈ విషయాన్ని పోలీసు కంట్రోలురూంకు తెలిపారు నగరంలోని పోలీసుస్టేషన్లన్నింటికీ ఈ వార్తను తెలియజేయబడింది

సరు వెలువలికి దారితీసే అన్ని రోడ్లపై పోలీసులను నియమించారు. టాక్సీలను తనఖీచేశారు పైరలెస్ వ్యానులుకూడా ఈపనిలో పాల్గొన్నాయి

సమాచారం అందగానే సైదాబాద్ డివిజన్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ శ్రీరాఘవరెడి ఆ స్థలంవద్దకు వెళ్లారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ పద్మారావు సహాయంతో, ఆమెజాడలకై అన్వేషణ ప్రారంభించారు. చాలావేగంతో ఆ టాక్సీ ముస్లిం ఇంగ్ వంతెనవైపు వెళ్లినట్లు తెలియవచ్చింది.

ఆ విధంగా లభించిన సూచనలను ఆధారం చేసుకొని ఉప్పల్ కు మైలు దూరంలో ఉన్న ఒక గుడిసెలో ఉన్న ఆ స్త్రీని పోలీసు అసిస్టెంట్ కమిషనర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాత్రి 1-30 గంటలకు కనుగొన్నారు.

ఈ కేసును నేటి ఉదయం సెంట్రల్ క్రైమ్ సెక్షన్‌కు బదిలీ చేశారు పోలీసు డిప్యూటీ కమిషనర్ (క్రైమ్స్) శ్రీ ఆర్. కె మున్నస్వామి పోలీసు అసిస్టెంట్ కమిషనర్ (క్రైమ్స్) శ్రీ ఆర్. ఎ. సుబ్బారావు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

బొంబాయికి శ్రీమతి ఇందిరాగాంధీ రాక

బొంబాయి మార్చి 14 (పి టి ఐ)

జాతీయ పౌర రక్షణ మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ నేటి సాయంత్రం పూనానుండి ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు. మూడు రోజులపాటు నగరంలో ఉంటారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యం. యస్. కన్నంవార్ ఆమె వెంట ఉన్నారు.

శాంతాక్రూజ్ విమానాశ్రయంలో శ్రీమతి ఇందిరాగాంధీకి ప్రదేశ్ కాంగ్రెస్ సంస్థలు, యితర యితర సంస్థలూ ఘనమైనస్వాగతం ఇచ్చాయి.



ఉస్మాన్ ట్రావెల్ ప్రమోటర్స్ సంస్థ అధ్యక్షులైన బరోడా మహారాజా జాతీయ రక్షణనిధికివిరాళాల సేకరణార్థం నగరంలో జరిగిన క్రికెట్ ప్రదర్శన పోటి సమయంలో ఇక్కడికి వచ్చి 12వ ట్రావెల్ ఏజెంట్ల మహాసభలో పాల్గొన్నారు. చిత్రంలో మహారాజా, బేగమ్‌హబీబ్ ఖాంగ్, ఈస్ట్ రన్ ట్రావెల్ ప్రమోటర్స్ సిబ్బంది ఉన్నారు.

పెద్ద వ్యాపారస్థుల గుత్తాధికారాల నివారణకు చర్యలు

లోక్‌సభలో వివిధ పార్టీల సభ్యుల సూచన

న్యూఢిల్లీ, మార్చి 14 (పి. టి. ఐ)

"పెద్ద వ్యాపారస్థుల సంపద, గుత్తాధికారాలు వృద్ధిచెందకుండా" నిరోధించే నిమిత్తం సమర్థవంతమైన చర్యలుతీసుకోవాలని లోక్‌సభలో కాంగ్రెస్, ఇతరపార్టీల సభ్యులు నేడు అభ్యర్థించారు.

బడ్జెట్ పై చర్చ జరిగిన సమయంలో సభ్యులు పై విధంగా అభ్యర్థించారు

ఈ లక్ష్య నిర్ణయానికై ప్రత్యేక సన్నాలను అధికం చేయాలనీ విదేశ వాణిజ్యాన్ని ప్రభుత్వపరం చేయాలని బ్యాంకులను జాతీయం చేయాలని సూచించారు.

పుస్తకాలపై పోస్టల్ రేట్లను పెంచరాదని కిరసనాయిలుపై పన్ను తగ్గించాలని సభ్యులు కోరారు ధరల పెరుగుదలను నిరోధించడానికి భారత రక్షణ నిబంధనలు ఉపయోగించాలని కూడా సూచించారు.

సైనిక సేవాదళానికి చెందిన మేజరు బర్తరఫ్

కంట్రాక్టరు నుంచి లంచం తీసుకున్నందుకు

న్యూఢిల్లీ, మార్చి 14

డియోలాలీలోని సైనిక సేవాదళం శాఖారుల సప్లై విభాగానికి చెందిన ఒక మేజరు తాజావళ్ళ సప్లై విషయంలో ఒక కంట్రాక్టరు వద్ద 300 రూపాయలు లంచం తీసుకున్నందుకు ఆయన్ను బర్తరఫ్ చేశారు. కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ శాఖారుకు ప్రత్యేక పోలీసు శాఖవారు ఈ వేరాన్ని దర్యాప్తు చేశారు.

వాణిజ్య మండలి సమాఖ్య నుండి శ్రీశాంతి ప్రసాద జైన రాజీనామా

బొంబాయి మార్చి 14 యు.ఎన్ ఐ.

పారిశ్రామిక వేత్త శ్రీ శాంతి ప్రసాద్ జైన్ భారత వాణిజ్య పారిశ్రామిక మండలి సమాఖ్యకు రాజీనామా ఇచ్చినట్టు నేడిక్కడికి విశ్వసనీయంగా తెలియవచ్చింది

రాజీనామా కారణాలను శ్రీజైన్ పేర్కొనలేదు

దిల్లీయా-జైన గ్రూపు పరిశ్రమల నిర్వహణపై వినియన్ లోన్ కమిషన్ వ్యాఖ్యల దృష్ట్యా సమాఖ్య అధ్యక్షుడు రాజీనామా ఇవ్వవలసినదని భారత వాణిజ్య మండలి సమాఖ్యకు చెందిన పలుగురు సభ్యులు (టాటా, మఫత్‌లాల్ గ్రూపు అంబికా మిల్లు, టాటా ఉక్కు కంపెనీ కలకత్తా వగైరాలు) రాజీనామా ఇచ్చారు.

రక్షణ పరిశ్రమలకు అధిక ప్రాధాన్యం

కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 14

1962 జనవరి నుంచి సెప్టెంబరు వరకూ భారతదేశంలో పారిశ్రామిక ఉత్పత్తులు అంతర్జాతీయ సంవత్సరం అదేకాలంలోని వుత్పత్తుల కంటె 8 శాతం పెరిగినాయని కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ వార్షిక నివేదికలో వెల్లడించబడింది. పారిశ్రామిక ఉత్పత్తుల సూచి 1956లోని ప్రాతిపదికగా సమీక్షా కాలంలో 149.8కు పెరిగింది.

ఈ క్రింది సరుకుల ఉత్పత్తి పెరగడం వల్ల పారిశ్రామిక ఉత్పత్తుల సూచి పెరిగింది. జవసరాల ఉత్పత్తులు, ఉన్నివస్త్రాలు, ఉక్కు, అల్యూమినియం యంత్రపు పనిముట్లు, రైల్వే వేగనులు, విద్యుచ్ఛక్తి మోటార్లు, విద్యుచ్ఛక్తి ట్రాన్సుఫార్మర్లు, కేబుళ్ళు, తీగలు సోడాయాష్ విస్కాస్ స్టేపుల్ ఫైబర్, కాల్షియం కార్బైడు పేపర్, టి. యల్. టి. ఇన్సులేటర్లు.

ఈక్రింది పరిశ్రమలలో ఉత్పత్తి సామర్థ్యం పెంచబడింది. పైర్లు, ట్యూబులు, అల్యూమినియం కాస్టిక్ సోడా, కేబుళ్ళు తీగలు, అందువల్ల ఆ పరిశ్రమలలో ఉత్పత్తి పెరిగింది ముడి జనవరార తగినంత లభ్యమైనందున జవసరార పరిశ్రమ పూర్తి సామర్థ్యాన్ని వినియోగించి ఉత్పత్తి కొనసాగించింది. నూలు, నూలు వస్త్రాల ఉత్పత్తి క్రిందటిసంవత్సరంవలెనేవున్నది

పరిశ్రమలకు లైసెన్సులు

తృతీయ ప్రణాళికా లక్ష్యాలను సాధించడానికి వీలుగా పరిశ్రమల అభివృద్ధి క్రమబద్ధం చట్టంక్రింద లైసెన్సులు జారీ చేయబడ్డాయి. సమీక్షా కాలంలో 1058 లైసెన్సులు మంజూరు అయ్యాయి. క్రిందటి సంవత్సరం అదే కాలంలో 1358 లైసెన్సులుయిచ్చారు.

లైసెన్సులు మంజూరయిన పథకాలు త్వరగా అమలు జరగడానికి సత్వర చర్యలు తీసుకోబడ్డాయి. 211 పరిశ్రమల విషయంలో అదనపు ఉత్పత్తి యంత్ర పరికరాల స్థాపనకు అంగీకరించబడినవి సంవత్సరాలలో దరఖాస్తులు లైసెన్సింగు సంఘానికి సంపకుండానే తిరస్కరించ బడ్డాయి

రక్షణ పరిశ్రమలకు ప్రాధాన్యం

జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా రక్షణ పరిశ్రమలకు ప్రాధాన్యం తప్పని సరిఅయింది. ఉక్కు, ఇంజనీరింగు రసాయనిక వస్తువులు ఉత్పత్తి విషయంలో ఎక్కువ శ్రమ లేకుండా పెంపొందించడానికి వీలైంది. రక్షణ కృషిలో ప్రత్యక్ష సంబంధంగల పరిశ్రమలకు ప్రాధాన్యం యిచ్చారు ఫార్మల్ డిప్లొమా భారజలం పోలీ మిట్టరు రెజిన్‌లు, ట్రాన్సిస్టర్లు, శాశ్వతమైన సూదంటు రాళ్లు, మెకానిక్ స్కూపు స్టైడ్లు పంచ్‌కార్డు పార్లర్లు ఉత్పత్తికొత్తగా లైసెన్సులు యిచ్చారు.

ఎలక్ట్రికల్, తేలిక రకం యంత్రాల పరిశ్రమలు

ఎలెక్ట్రికల్, తేలిక రకం యంత్రాల పరిశ్రమలరంగంలో ఎలెక్ట్రిక్ దీపాలు ఎయిర్ కండిషనర్లు ఇంట్లో వాడుకొనే మీటర్లు, బాల్ బేరింగులు, పైపురైటర్లు కుట్టు మిషను వంటి వస్తువుల ఉత్పత్తిలో చెప్పుకోదగిన పెరుగుదల కన్పించిందని ఈ నివేదికలో పేర్కొనబడింది దేశంలో తయారైన ట్రాన్సిస్టర్, రేడియోలు, పోలీసరు కెపాసిటీ టర్లు లౌడ్ స్పీకర్ల వంటి విడి భాగాలను ఇంకా ఎక్కువగా ఉపయోగిస్తూ రేడియో సెట్టుల తయారీ ఇతోధికం చెయ్యబడింది

విదేశీ సూరక ద్రవ్యం కొరత ఉన్నప్పటికీ కూడా రసాయనాల పరిశ్రమలలో ఉత్పత్తి స్థాయి సంతృప్తికరంగా నిలిచి ఉండడం జరిగింది. పరిశ్రమలలో ఉపయోగించే పేళ్లు దుపదార్థాల ఎత్తు తికూడా సెప్పుకోతగినంతగా పెరిగింది స్టెన్లెస్ స్టీల్ వంటి మందులు దేశంలో మొట్టమొదటిసారిగా తయారుచేయడం జరిగింది

చిన్నతరహా పరిశ్రమల శాలూకు సంస్థలు ఇటీవల నిర్వహించిన సర్వేలను బట్టి ఈ రంగంలో ఉత్పత్తి చెప్పుకోదగినంతగా పెరగడమేకాకుండా అనేక సంస్థలయొక్క ఉత్పత్తి కార్యక్రమాలలో వైవిధ్యంకన్పించిందని తెలుస్తున్నది

అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి శీఘ్రతరం గావడంలో భారీ యంత్రాలకు గిరాకీ విపరీతంగా పెరిగింది. వీటిని దిగుమతి చేసుకోవడంలో మనకు మిత్రదేశాల నుంచి, పెట్టుబడి పెట్టే అంతర్జాతీయ సంస్థల వద్ద మంచి అందిన సహాయం వంతో ఉపకరించింది దేశంలో పారిశ్రామిక వేత్తలు, పారిశ్రామిక సంస్థలు విదేశాలలోని తమ రంగానికి చెందిన పారిశ్రామిక వేత్తలు పారిశ్రామిక సంస్థల నుంచి చెప్పుకోతగినంతగా పెట్టుబడులు సంపాదించడం కూడా జరిగింది

1962 జనవరినుంచి సెప్టెంబరు మాసం వరకు 248 విదేశీ సహకార ఒప్పందాలను ప్రభుత్వం ఆమోదించడం జరిగింది.

అంతర్జాతీయ వాణిజ్య రంగంలో ఎగుమతులు పెరగడంతోపాటు వాణిజ్యపు లోటు 1961 జనవరి-నవంబరు మధ్యకాలంలో రూ. 891 కోట్లు ఉంటే అది 1962 జనవరి-నవంబరు మధ్యకాలానికి రూ. 866కోట్లకు తగ్గింది. దిగుమతులు తగ్గించడం మరొకవంక ఎగుమతులు పెంపొందింప చేయడానికి అనేకచర్యలు తీసుకోడం ఫలితంగా ఇది సాధించబడింది. ఎగుమతుల వ్యాపారానికి మరింత ప్రోత్సాహం కలిపించడానికీ, ఆయా సమయాలలో అనువరించదగు విధానాలకు సంబంధించి ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడానికిగాను అంతర్జాతీయ వాణిజ్యశాఖ కేంద్రం ఎక్కువమంది అనధికార సభ్యులతో కూడిన ఒకవాణిజ్య కోర్టు ఏర్పాటు చేయబడింది,

ఈ సమీక్షా కాలంలో విదేశాలకుంచి తెప్పించుకొనే కొన్ని వరుకులపై దిగుమతి సుంకం పెంచడం మరికొన్ని కొత్త సరుకులపై దిగుమతిసుంకం విధించడం జరిగింది.

1956 కంపెనీల చట్టం
కంపెనీల చట్టం 412వ నెంబరు సెక్షన్ విషయంలోను
మరియు
హోయిస్టింగ్ ఎక్విప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ విషయంలోను

కంపెనీల చట్టం 412 (2)వ సెక్షన్ క్రింద ఇందు మూలంగా ప్రకటించడమేమనగా, కంపెనీ మేనేజింగ్ డైరెక్టరుగా కంపన్సేషన్ శాఖాధికారి శ్రీ వి. వి. తల్వార్‌ను నియమించడానికి ఆమోదాన్ని ఇవ్వవలసినదిగా కోరుతు కేంద్ర ప్రభుత్వానికి ఒక దరఖాస్తు పంపబడుతున్నది.

సికిందరాబాద్ 14-3-1963 ఫర్ హోయిస్టింగ్ ఎక్విప్‌మెంట్ కంపెనీ (సం) కె. మోహన్ రావ్ ప్రొమోటర్

1956 కంపెనీల చట్టం
కంపెనీల చట్టం 412 (2)వ సెక్షన్ విషయంలోను
మరియు
గ్లాస్-లిండ్ ఎక్విప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ విషయంలో

కంపెనీల చట్టం 412 (2) వ సెక్షన్ క్రింద ఇందు మూలముగా ప్రకటించడమేమనగా, కంపెనీ మేనేజింగ్ డైరెక్టరుగా కంపన్సేషన్ శాఖాధికారి శ్రీ జె.ఎమ్.డి. బ్యూకరప్పను నియమించడానికి ఆమోదాన్నివ్వవలసినదిగా కోరుతు కేంద్ర ప్రభుత్వానికి ఒక దరఖాస్తు పంపబడుతున్నది.

సికిందరాబాద్ 14-3-1963 ఫర్ గ్లాస్-లిండ్ ఎక్విప్‌మెంట్ కం.లి. కె. మోహన్ రావ్ (ప్రొమోటర్)

ది ప్రొగాటూల్స్ కార్పొరేషన్ లిమిటెడ్, సికింద్రాబాద్
అమ్మకానికి
హై గ్రేడు కాస్ట్ ఐరన్ మెషీన్ టూల్ కంపోనెంట్స్

డిజైను మార్పుపొందిన కారణంచేత ఉపయోగం లేని హై గ్రేడు కాస్ట్ ఐరన్ మెషీన్ టూల్ కంపోనెంట్సు 1963 మార్చి 19వ తేదీ మంగళవారం నాడు ఉదయం 11-30 గంటలకు కవాడీగూడాలో వున్న కంపెనీ ఆవరణలో బహిరంగ వేలంలో విక్రయించ బడును. ఇష్టమున్నవారు కార్యాలయం పని వేయరోజులలో లోయిగూడా రోడ్డువెవున్న ప్రవేశద్వారం వద్ద వర్కేజ్ ఆఫీసరుతో సంప్రదించి వరుకును చూసుకోవచ్చును

బరువు ప్రాతిపదికగా పాట జరుగుతుంది. బయబాగా రు 500/- డిపాజిట్ చేయాలి రొక్కాన్ని చెల్లించి పాటాన్నకు ఒక బారం రోజులలోగా తీసుకుపోవాలి బయానా మొత్తం ఆఖరి దఫా వర్తుబాటు చేయబడుతుంది కారణమేదీ చూపకుండా ఏ పాటనైనా బాగాని అన్నిటినీగాని తృణీకరించడానికి దిగువ వంతకం చేసినవారికి సర్వ హక్కులు వున్నవి

కమర్షియల్ మేనేజర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి సంస్థ
టెండరు నోటీసు

ఈ దిగువ వివరించిన వసువుల సప్లయి నిమిత్తము ఈ దిగువ వంతకము చేసిన అధికారికి దిః 15-3-63 సాయంత్రము 5గంటలవరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. మరియు టెండరు దిః 16-3-1963 ఉదయము 11-30 గంటలకు తెరువబడును.

వరుస నెం	వివరములు	స్పెసిఫికేషన్ నెం
1.	సీజన్ వుడ్ టేకుకట్టె వివిధ సైజులు	హెచ్. 3062/

టెండరు ఫారములు సూపరింటెండింగ్ ఇంజనీర్ అపరేషన్ సర్కిల్ లో వెల్లడి మింటు కాంపౌండ్ హైదరాబాదు ఆఫీసునుండి ఫారము ఒకటికి (రూపాయలు మూడు) చొప్పున స్వయముగాగాని, మనియార్డరు చెల్లించి పొందవచ్చును. చెక్కులుగాని, స్టాంపులుగాని, పోస్టల్ ఆర్డర్లు ఆమోదించబడవు

ఎస్. భవవాని
సూపరింటెండింగ్ ఇంజనీయర్
అపరేషన్ సర్కిల్
హైదరాబాదు.

టెలిఫోన్ : 35661
టెలిగ్రాము : (తంత్) అపరేషన్

మ్యునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్
సికిందరాబాద్ డివిజన్
ప్రకటన

1963 మార్చి 9వ తేదీన ఈ పత్రికలో ప్రకటించబడిన ప్రకటనలకు అనుబంధంగా 1963-64 ఆర్థిక సంవత్సరానికి హైదరాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్ సికిందరాబాద్ డివిజన్‌కు ఇదివరలో ప్రకటించిన ప్రకటనలోని 11వ నెంబరు అయిటము (ఈ దిగువ ఇవ్వబడినది)కు సీలువేసిన టెండర్లు తీసుకోబడునని ఇందుమూలముగా ప్రకటించడమైనది టెండర్లను దిగువ వంతకం చేసినవారికి మార్చి 19వ తేదీనమధ్యాహ్నం 3గంటలలోగా అందాలి, అయిటమునకు ఎదురుగా పేర్కొన్న బయానా మొత్తాన్ని వర్తి టెండరుతో పాటు డిపాజిట్ చేయగలరు.

(7-3-63 తేదీ ప్రకటనలోని 11వ నెంబరు అయిటము)

1. దిగువ తెలిపిన స్పెసిఫికేషన్ల ప్రకారం (1) సెంట్రల్ ఏరియా 2) సీతాఫల్ మండీ చిలకలగూడ లాలగూడ (3) బేగంపేట పాయింటులనుంచి చెత్త చెదారం పెంటను ఎత్తి వేయడానికి ఎడ్లు, తోలేబళ్లతో సహా బండ్లను సప్లయి చేయుట — బయానా మొత్తం రు. 1,100/-
1) బండి ప్రమాణం : 42.5 క్యూబిక్ అడుగులు
2) " : 20.00 "
తుక్కును తాను తీసుకుపోయే హక్కుతోసహా తుక్కును తొలగించడానికిగాను బండ సప్లయి.
1) బండి ప్రమాణం - 42.5 క్యూబిక్ అడుగులు
2) బండి ప్రమాణం - 30.0 క్యూబిక్ అడుగులు
3. హిస్సంగంజ్ మోండాలో 3 సైకిల్ స్టాండుల వద్ద ఫీజును వసూలుచేసే హక్కు. రు 225/-

(సం) ఎమ్ ధర్మరాజ్ మాథుర్
13-3-63
అడిషనల్ కమిషనర్, ఎమ్ పి హెచ్.
సికిందరాబాద్ డివిజన్

వర్తకం

కొత్త విద్యాలయాల స్థాపనకుఅనుమతి లభించదు

న్యూఢిల్లీ, మార్చి 14

విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం కొత్త విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు సమ్మతించదు. అయితే తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో కొత్త విశ్వవిద్యాలయాల యేర్పాటు విషయం యోచించడానికి, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలను, ఉన్నత విద్యా అవసరాలను, అందుకుగాను లభ్యపడగల వనరులను సమీక్షించి ముందు కొన్ని సంవత్సరాలకు ఒక పథకాన్ని స్థూలంగా సూచించటానికి ఒక కమిటీని యేర్పాటు చేయటం వాంఛనీయమని విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం రాష్ట్రప్రభుత్వాల అభ్యర్థులను బట్టి భావించింది.

ఫలితంగా, 1961 సెప్టెంబరులో సర్కారుత్వం ఆ కమిటీని యేర్పాటు చేసింది ఆ కమిటీ శాస్త్రీయ నివేదిక సమర్పించింది అనివేదికలోని సిఫారసులు సమ్మతించబడితే తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో మధ్యప్రదేశ్ రాజస్థాన్, మహారాష్ట్ర మైసూర్, ఆంధ్రప్రదేశ్ మద్రాసు రాష్ట్రాలలో ఒక్కొక్కదానిలో ఒకటి చొప్పున ఆరు పెడరల్ విశ్వవిద్యాలయాలు స్థాపించ బడుతాయి:

అయితే ఎన్ని విశ్వవిద్యాలయాలను వేర్వేరు రాష్ట్రాలలో ఎక్కడెక్కడ యేర్పాటు చేయాలింది ఆ తుది నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలే చేయాల్సుంది.

రాష్ట్రాలలో కొత్త విశ్వవిద్యాలయాల స్థాపన విషయమై శ్రీ సీతారామ్ జైపూరియా అడిగిన ప్రశ్నకు రాజ్యసభలో ఈ రోజు కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ కె.ఎల్. శ్రీమాలి తీపిన పూర్వకంగా యిచ్చిన సమాధానంలో ఈ విషయాలు తెలుపబడినాయి.

ముఖ్యమంత్రి లేఖ

(1వ పేజీ తరువాయి)

నెహ్రూ దృష్టికి తెచ్చారు.

గుల్జారీ సం

సూపర్ టాక్స్ ప్రతిపాదనలో మార్పు అనవసరం

బడ్జెటుపై లోక్‌సభ చర్చలో సభ్యుల ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 14 (యు ఎన్.ఐ)

బడ్జెటుపై లోక్‌సభ మూడవరోజు చర్చసాగిస్తున్న సందర్భంలో పలువురు సభ్యులు ఆర్థిక మంత్రి ప్రతిపాదించిన సూపర్ ప్రాఫిట్ టాక్స్ ప్రతిపాదనలో ఎటిమార్పులయినాచేయడానికి తమ ప్రాతికూల్యం తెలిపారు.

కిరవవాయిలు ఇంకా పేదప్రజలకు భారతరంగా పరిణమించగల యితర వస్తువులపైన అదనపు పన్ను విధించరాదన్న విషయంలో దా దా పు సభ్యులు మొత్తం పశాభిప్రాయం వెలిబుచ్చారు.

"బ్యాంకులు జాతీయంచేయాలి"

బ్యాంకులు జాతీయం చేయడంద్వారా అధికారాయం రాబట్టాలని సభ్యులు సూచించారు.

కుటుంబ నియంత్రణ చర్యలకు స్వస్తి చెప్పాలి

మైసూరు మాజీ ముఖ్య మంత్రి శ్రీ యు. హనుమంతయ్య జనాభా పెరుగుదలను విరోధించే చర్యలకు స్వస్తి చెప్పడం చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికి తోడ్పడగల దన్నారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను రద్దుచేసి అందుకు వ్యయపరుస్తున్న నిధులను రక్షణ పాటవాన్ని పెంచుకోవడానికి ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

శ్రీ యం. యస్. అణే (ఇండి-మహారాష్ట్ర) చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడిక దృష్ట్యా ఈ ఒడంబడికలో పేర్కొనబడిన ప్రాంతంనుండికూడా చైనా సైన్యం తరిమి వేయగలమని పార్లమెంటు తిరిగి శపథం చేయాలని సూచించారు.

కెన్యా లఘు పరిశ్రమల అభివృద్ధికి ఇండియా సహాయం

నైరోబి, మార్చి 14

కెన్యాలోని చిన్న తరహా పరిశ్రమలకు అభివృద్ధికి సహకరించేందుకు గాను ఇండియా త్వరలో దాదాపు ఒక లక్ష రూపాయల విలువగల చేనేత పరికరాలు, బట్టలు కెన్యా ప్రభుత్వానికి అందజేయనున్నది.

భారత హైకమీషనర్ శ్రీ ఖిల్నాని పీటిని కెన్యా ప్రభుత్వానికి అందజేసారు. కెన్యాలో అట్టి పరిశ్రమకు తగినంత అవకాశముందని అక్కడ చాలినంత ఆదాయం లేని ఉద్యోగాలను నిరుద్యోగాలను ఉపశమింప జేయడానికి ఈ కానుక దోహదకారి కాగలదని ఆయన అన్నారు.

జైలుకు బదులు ఆస్పత్రిలో దాల్మియా నివాసం

రాజ్యసభలో ప్రశ్నలపరంపర

న్యూఢిల్లీ, మార్చి 14 (పి.టి.ఐ)

శ్రీరామకృష్ణ దాల్మియా కు ఇక్కడ గత సెప్టెంబరు 21నుండి ఇర్విన్ ఆస్పత్రిలో చికిత్స జరుగుతున్న విషయం పై కొందరు సభ్యులు రాజ్యసభ సమావేశం సందర్భంలో ప్రశ్నలువేశారు.

జైలు శిక్ష అనుభవిస్తున్న శ్రీ దాల్మియాకు ఆస్పత్రిలో ఉండడానికి కట్లా అనుమతించారని శ్రీ వి. యం. తారకీ, శ్రీ బి. డి. ఖోబర్‌గాడే ప్రశ్నించారు.

ప్రభుత్వం యేర్పాటుచేసిన డాక్టర్ల బోర్డు వారివద్దకు సమీపించి శ్రీ దాల్మియాను ఇర్విన్ ఆస్పత్రిలో చేర్చడమైనదని, ఇదివరకే చేసినా ఇప్పుడేం చేస్తున్నా ప్రభుత్వడాక్టర్ల సలహా మేరకే చేయడం జరుగుతున్నదని హోంమంత్రి శ్రీ శాస్త్రి సమాధానం చెప్పారు.

ఆ సమాధానానికి శ్రీ దాల్మియా తనను ప్రయివేటు నర్సింగ్ హోమ్‌కుపంపించవలసిందని కోరారని అందుకు ప్రభుత్వం అంగీకరించలేదని, తమముందుకు ఈ అభ్యర్థనను తీసుకురావడం జరిగిందనీ, అయినను ఇర్విన్ ఆస్పత్రికి మాత్రం పంపవచ్చునని జాబుచెప్పానని శ్రీ శాస్త్రి అన్నారు. ఆయన ఇప్పుడు అక్కడే ఉన్నారు. ఆయన పరిస్థితి చాలా బలహీనంగా ఉందని డాక్టర్లు చెబుతున్నారని కూడా ఆయన తెలిపారు.

ఆ సందర్భంలో ఒక సభ్యుడు "కండబలహీనమైనద"న్నారు.

"ఎప్పుడో ఒకప్పుడు మనందరి కండరాలు బలహీనమైపోతాయి. చివరకు మనందరమూ ఈ ప్రపంచంనుండి వెళ్ళిపోవలసిన వాళ్ళమే. వ్యాధితో తీసుకొంటున్న మనిషిపట్ల మనం అంత కాఠిన్యం వహించరాదు" - అన్నారు శ్రీ శాస్త్రి.

ఈ విషయంపై మరికొందరుసభ్యులు అనుభంధ ప్రశ్నలు వేయగా స్పీకరు తరువాత అంశాన్ని తీసుకున్నారు.

జంటనగరాలలో హోంగార్డు దళాలు

పథకానికి రాష్ట్రప్రభుత్వం ఆమోదం

హైదరాబాదు మార్చి14 పి.టి.ఐ

హైదరాబాద్, సికిందరాబాద్ జంట నగరాలలో తక్షణం హోమ్‌గార్డుల రెండు కంపెనీలు లేక ఆరు ప్లాటూన్లు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరీ ఇచ్చింది.

అత్యవసరపరిస్థితిలో హోమ్‌గార్డు దళాల సేవను ఉపయోగిస్తారు. ఈ హోమ్‌గార్డుసంస్థ చట్టబద్ధమైన స్వచ్ఛంద సేవాసంస్థ. రాష్ట్ర పోలీసు దళాలకు అనుబంధంగాకూడా ఈ స్వచ్ఛంద సేవాదళాలను ఉపయోగించవచ్చు. అత్యవసరపరిస్థితిలో ప్రజలకు మోటారు రవాణా, అగ్ని మాపక కార్యక్రమాలునర్సింగు ప్రథమ చికిత్స మొదలైనసేవా కార్యాలలో ఈ దళాలను ఉపయోగించ వచ్చు.

ఇరవై మంది 45 సంవత్సరాల మధ్య వయస్సుగలిగి శరీర దార్ఢ్యత సత్ప్రవర్తనగలిగి ఉన్నవారు, ప్రాయమూ, చదువుమా వచ్చినవారెవరైనా హోమ్‌గార్డులలో చేర్చుకొన బడతారని సిటీ పోలీసు కమిషనరు నేడు జారీచేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చేర్చుకొన్నవారికి మూడు వేలపాటు రోజూ రెండుగంటల చొప్పున శిక్షణ యిస్తారు.

ఇండోనీషియాపై మలయాకుకన్నులేదు

తుంకు అబ్దుల్ రహమాన్ వివరణ

కౌలాలంపూర్, మార్చి 14 (పి.టి.ఐ)

ఇండోనీషియాకు చెందిన ఏ భూభాగంపై కూడా తమకెప్పుడూ కన్ను లేదని, "ఇదే ఎల్లప్పుడూ మావిధానం" అంటూ వచ్చినదని ఈవిషయం అందరికీ తెలుసునని మలయా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్ నేడు అన్నారు.

మలయేసియా స్థాపన ఇండోనీషియాలో విధ్వంసకచర్యలకు దారితీయదని తమకు నమ్మకం కుదిరితేనే మలయేసియా స్థాపనకు అంగీకరిస్తామని మనిలాలో నిన్న ఇండోనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో చేసిన ఒక ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఆ విధంగా అన్నారు.

ఇస్తంబూల్ నుండి సింగపూర్‌కు ఆసియా రహదారి నిర్మాణం

ఇకేఫ్ సమావేశం పథకానికి పంచ రాజ్యాల ఆమోదం

మనిలా, మార్చి 14 (రాయిటర్)

ఇస్తంబూల్ నుండి సాయిగాన్ మీదుగా సింగపూర్ వరకు అంతర్జాతీయ "ఆసియా రహదారి" నిర్మించడానికి సమర్పించ బడిన నివేదికను ఇకేఫ్ సమావేశం అంగీకరించింది. నేడు ఉదయం చర్చలలో పాల్గొన్న ఇండియా, పాకిస్తాన్, ఇండోనీషియా ఇరాన్, ఇరాక్, రష్యా నేపాల్, అమెరికా దేశాల ప్రతినిధులు తమ ప్రభుత్వాల సందర్భంలో ఈ నివేదికను సమర్థించారు.

పాక్ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

ఢాకా, మార్చి 14 (పి. టి. ఐ.)

పాకిస్తాన్ జాతీయఅసెంబ్లీలోని ప్రతిపక్ష సభ్యులందరూ నేడు వాకౌట్ చేశారు. సభ 15 నిమిషాలలో వాయిదా పడుతుందనగా ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటు బహద్దుర్ ఖాన్ వాయకత్వాన, ప్రభుత్వపక్ష సభ్యులని ఎగతాళిచేస్తు, కోపంతో కేకలు వేస్తూ వాకౌట్ చేశారు.



ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య శాఖవారు జాతీయ రక్షణనిధికి సేకరించిన 7.415-46 రూపాయల విలువ మొత్తానికి బ్యాంకు డ్రాఫ్టును ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డికి సమర్పించినప్పుడు తీసిన ఫోటో

గుల్జారీ నివేదికలో అంకెల గారడీ

(1వ పేజీ తరువాయి)

స్వభావం కలవారం సహృదయత కలవారం కూడా. కాని మేము ఒక నిశ్చయానికి వచ్చి మేము ఒక పట్టుదల పట్టామంటే పట్టు వదలమనే విషయం అందరికీ తెలుసు అని శ్రీ సుబ్బారెడ్డి హెచ్చరించారు.

రాజకీయవాదుల సంస్థ

గుల్జారీ సంఘాన్ని రాజకీయ వాదులసంస్థ అని పిలిస్తే బాగుంటుందని శ్రీ సుబ్బారెడ్డి వర్ణించారు.

కృష్ణా గోదావరి నదీజలాల వంపిణీకి వివరాల సేకరణకై నియమితమైన గుల్జారీసంఘం నివేదికలో నదీజలాల వినియోగావకాశాలకు సంబంధించిన మీ వివరమే లేదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. తనకు రాజకీయ జోక్యం ఉన్నదనే అభాండంమండి తప్పించు కోవడానికై నదీజలాల వివరాల సేకరణకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని గుల్జారీ కమిషన్ సూచించినదని తీరా విజయవాడ ధవళేశ్వరం ఆనకట్టలవద్ద గత ఆయిదు దశాబ్దాల నీటి వివరాలను సేకరించగా వాటి సాధనికత పట్ల కూడా గుల్జారీకమిషన్ శంకను వ్యక్తపరచినదని మంత్రి అన్నారు.

నికరమైన నీటి ప్రవాహం విషయంపై వివరాల సేకరణలో రాష్ట్ర ఇంజనీర్లు అనుసరించినవిధానం పరిణామనేనని పూనా, బెంగుళూరు వద్ద జరిపిన పరీక్షలవల్ల స్పష్టమయిందని ఆయన అన్నారు. కృష్ణలో నీటి ప్రవాహం రెండున్నరశాతం ఎక్కువగా ఉండదని సేకరణవల్ల తెలిసినదని ఆయన అన్నారు.

మైసూర్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు గుల్జారీ నివేదికలోని తమకు అనుకూలమైన భాగాలను వినియోగించుకొంటున్నారని మంత్రి అన్నారు. కృష్ణమండి అదనపుజలాలను మైసూరుకు కేటాయించాలని పట్టుబట్టడానికే గోదావరిమండి 1500 టి. యం. సి నీటిని కృష్ణకు మళ్ళించ వచ్చని మైసూర్ ముఖ్యమంత్రి వాదిస్తున్నారని ఆయన అన్నారు. గోదావరిలో 100 టి, యం. సి. నీరుకంటే ఎక్కువ లభ్యంకాదని శ్రీ ఎ. ఎన్. ఖోస్లా సూచించారని మంత్రి అన్నారు. ఈ నీటిని కృష్ణకు మళ్ళించడం తక్షువ వ్యయంతో కూడుకొన్నది కాదని కూడా శ్రీ ఖోస్లాను సూచించారు. కాని గోదావరినుండి 300 టి యం.సి. నీటిని మళ్ళించవచ్చని గుల్జారీ కమిషన్ నిర్ణయించినదని మంత్రి అన్నారు. జలాల వివరాల సేకరణకు ఈ కమిషన్ అనుసరించిన విధానంలోపభూయిష్టమైనదని ఆయన అన్నారు. కృష్ణలో 10 శాతం నీరు ఆవిరికావచ్చునిపేర్కొనగా దానికంటె పొడవైన గోదావరిలో 10 శాతం ఎక్కువ నష్టపరా అవుతున్నదని గుల్జారీ కమిషన్ పేర్కొన్నదని ఆయన అన్నారు.

అరేబియాలోకి కృష్ణనీరు

కోయినా ప్రాజెక్టు క్రింద 277 టి. యం. సి. కృష్ణనీరు అరేబియా సముద్రంలోకలిసి వృథా అవుతున్నదని. ఈ విధంగా జరగకుండా ఆంధ్రప్రదేశ్, మైసూర్ ప్రభుత్వాలు సంఘటితమై సంయుక్తంగా మహారాష్ట్రను ప్రతిఘటించాలని శ్రీ సుబ్బారెడ్డి సూచించారు. దక్షిణ భారతంలోని నీటికొరత ప్రాంతాలలో 30 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనూ, 20 శాతం మైసూర్‌లోనూ ఉన్నదృష్ట్యా, ఈ ఇరు రాష్ట్రాలు తమ తమ ప్రాంతాలలో సాగు చేసుకోనదానికై కృష్ణనీటిని లభింప చేసుకొనే నిమిత్తం సంఘటితంగా కృషిచేయాలని అయన అన్నారు. ముందర ఈ లక్ష్యాన్ని ఈడేర్చుకుంటే, ఇరురాష్ట్రాల మధ్యగల ఇతర వివాదాంశాలు అనే పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు.

అదనపు జలాలకై మైసూర్, మహారాష్ట్రులఅభ్యర్థనలు "అతిశయోక్తితో కూడుకొన్నవి" అని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. వారు ఇప్పుడు సంకల్పించిన పథకాలు "బోగస్" అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ తలపెట్టిన పథకాలువ్యాయపక్షమైనవని ఆయన అన్నారు. 1951 ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్ తనకు చెందవలసినదానికంటే కృష్ణా గోదావరి నదీజలాలను అధికంగా వాడుకొన్నదనడం పరిశీలనీయమని ఆయన అన్నారు ఆంధ్రప్రదేశ్ తనకు రావలసిన భాగాన్నికూడాపూర్తిగావినియోగించుకోలేదని ఆయన అన్నారు.

కృష్ణలో లభ్యమయే 1700 టి యం సి. నీటిలోనూ 700 టి యం సి నీరు వివిధపథకాలకు ఇదివరకే వినియోగించడం జరిగినదని ఖోస్లా కమిటి పేర్కొనట్టు మంత్రి తెలిపారు.

మహారాష్ట్ర మైసూర్ ప్రభుత్వాలు తలపెట్టిన పథకాలకు తగినంత కృష్ణలో లేదనీ, కృష్ణలో లభ్యమయ్యే నీటికి ఆపథకాల అవసరాలకు మించిపోయాయని మంత్రి వివరించారు. "1968 నమూనాల"కు ఖోస్లాకమిటీనిర్ణయాలు సంతృప్తికరంగా లేకపోవచ్చని ఆయన అన్నారు.

జాతీయ సమైక్యత గురించి పెద్దగా కబుర్లు చెప్పినప్పటికీ, నదీజలాలకై వారు తప్పుడు వాదనలు చేస్తున్నారనీ తద్వారా జాతీయఐక్యతకు భంగం కలిగిస్తున్నారని శ్రీసుబ్బారెడ్డి అన్నారు. 1951 ఒప్పందం ఆంధ్రప్రదేశ్‌కు ప్రాణాధారమనీ దీనికి సమాంతరంగం కలిగించడమన్నా జాతీయ శ్రేయస్సుకే విద్రోహం తలపెట్టడమనీ, దీనివల్ల ఆహారోత్పత్తికార్యక్రమాలు తల్లక్రిందు లవుతాయనీ శ్రీసుబ్బారెడ్డి అన్నారు.

నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు రెండు దళాలేవని శ్రీసుబ్బారెడ్డివనరుద్ఘాటించారు. సమగ్రప్రాజెక్టు ప్రతిపదికపై నే కాలువల తవ్వకంతో పాటు నాగార్జున సాగర్ డామ్‌ను కేంద్రం మంజూరు చేసినదనీ, ఆ ప్రతిపదికపైనే ఆ కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతున్నదనీ ఆయన అన్నారు. ఆర్థిక సంవత్సరాల కొరత కారణంగానే ఈ నిర్మాణంలో దళల ప్రశ్న ఉదయించినదని ఆయన అన్నారు. అదే విధంగా పోచంపాడుకు మహారాష్ట్ర అభ్యంతరం తెలుపవలసిన పనిలేదని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు వాటాలో నీటినే ప్రాజెక్టుకు వినియోగించుకోవాలని సంకల్పించామనిఆయన అన్నారు. తుంగభద్ర ఎగువకాలువ విషయంలో మైసూర్‌తో ఈవరకే ఒప్పందం కుదుర్చుకోవడం జరిగినదని, అందువల్ల ఆ విషయాన్ని ఇప్పుడుతిరిగ తోడేప్రవక్తి లేదని ఆయన అన్నారు.

శ్రీశైలం

శ్రీశైలం ప్రాజెక్టు ఇరిగేషన్ ప్రాజెక్టు కాదనే విషయం సభకు తెలిసిందేనని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. నాగార్జున సాగర్ నీటిని మాత్రమే వినియోగించుకొని విద్యుదుత్పాదనకు తలపెట్టిన ప్రాజెక్టు ఇది అని ఆయన అన్నారు నాగార్జున సాగర్ డామ్ ఎత్తు పెరిగితే శ్రీశైలం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం అసాధ్యమనీ, అందువల్ల ఆలాగా నే శ్రీశైలం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆతురత చెందుతున్నదనీ ఆయన అన్నారు. ప్రాజెక్టును మనం ఇప్పుడు నిర్మించకపోయినా ఈ నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తిచేసే అవకాశం భావితరాల వారికి కలిగించేట్టుగా అయినా కనీసం మనం చూడాలి" అని ఆయన అన్నారు.

మైసూరు ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళిన విషయాన్ని, ప్రాజెక్టుపనిని నిలుపదల చేయడానికి మహారాష్ట్రకు చెందిన పార్లమెంటు సభ్యులుచేసున్న యత్నాలనూ ప్రస్తావిస్తూ, ఈవిషయంపై కేంద్రంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని అవసరమైతే తాను కూడా ఢిల్లీ వెడతానని శ్రీ సుబ్బా

ఇండియా గౌరవానికి అనుగుణమైన ఒప్పందం

కాశ్మీర్ సమస్యపై శ్రీ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 14 (పి. టి ఐ.)

కాశ్మీర్, ఇంకా ఇతర విషయాలపై పాకిస్తాన్‌తో కుదుర్చుకొనే ఏపరిష్కారమైనా మన "గౌరవ ప్రతిపత్తు"లకు అనుగుణంగా ఉండాలని హోంమంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీస్థాయి సంఘ సమావేశంలో అన్నట్టు తెలుస్తున్నది.

ఇండియా ఎల్లప్పుడూ పాకిస్తాన్ శ్రేయస్సును కోరుతున్నది అయితే ఉభయదేశాలమధ్య కుదిరే ఒప్పందం మాత్రం ఇదివరకే రూపొందించబడిన మార్గాల ఆధారంగా జరగాలి అన్నారు శ్రీ శాస్త్రి.

ఇండియా పట్ల నేపాల్ సుహృద్భావం

తాము ఇటీవల నేపాల్ రాజు మహేంద్ర ఇతరనాయకులతో జరిపిన చర్చలను గూర్చి ప్రస్తావిస్తూ ఇండియా పట్ల నేపాల్ రాజు, ప్రజలు ఎంతో సుహృద్భావం కలిగిఉన్నారని శ్రీ శాస్త్రి అన్నారు.

ఉభయ దేశాలమధ్య సంబంధాలు చాలా సరళం మెరుగైనాయని భారత సహాయంతో నిర్మింపబడుతున్న తిశూలి గండక్ మొదలైన ప్రాజెక్టులు ఉభయదేశాల శాంతిపూర్వ సహకారానికి నిదర్శనాలని ఆయన అన్నారు.

గోదావరిపై బ్యారేజి

గోదావరిపై ధవళేశ్వరంవద్ద ప్రత్యేక బ్యారేజిని నాలవ ప్రణాళికలో నిర్మించడం జరుగుతుందని, నిర్మాణ విషయాలపై పరిశీలన కార్యక్రమాలను తక్షణమే చేపట్టడం జరుగుతుందని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

ఒరిస్సాలో అంగీకారం కుదిరినందువల్ల వంశధార పథకంపై కూడా త్వరలోనే పని ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. "పెద్దపెద్ద రాజకీయాల" వల్ల ఈ పనిలో జాప్యం జరిగినదని ఆయన అన్నారు. మధ్యతరహా ప్రాజెక్టులన్నీ కేంద్రం మంజూరుకు సంబంధించిన నిబంధనలకు పడలించినందువల్ల, ఇటువంటి ప్రాజెక్టులను అమలు పరచే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన కొనసాగిస్తుందని ఆయన అన్నారు. తృతీయ పంచవర్ష ప్రణాళిక మరి రెండు సంవత్సరాలలో దీనిని చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు

దురదృష్టవశాత్తు గోదావరికి ఉపనదులయినందువల్ల నల్లబాగుపై పని నిలిచిపోయినదని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

వరద నిరోధక పథకాలకు అధిక ప్రాముఖ్యమిచ్చినట్లు ఆయన తెలిపారు.

ఇరిగేషన్ పనుల రక్షణకు బిల్లు

తెలంగాణా ప్రాంతంలో ఇరిగేషన్ పనుల రక్షణకు బిల్లును తయారు చేసినట్టు, వచ్చే సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి వెల్లడించారు.

రాజోలి బండ హెడ్ వర్క్సు యాజమాన్యాన్ని ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందని ఆయన అన్నారు.

దగ్గుపాడు ప్రాజెక్టుకు విరాళాలను అంగీకరించడానికి శాసనాన్ని రూపొందించడం జరుగుతుందని ఆయనఅన్నారు

మంత్రి సమాధానం ఇచ్చిన అనంతరం ఇరిగేషన్ పద్దులను సభ ఆమోదించింది.

ఇండియా పట్ల సైప్రస్ సంపూర్ణ సానుభూతి

పూనాలో డాక్టర్ కచుక్ ప్రకటన

పూనా, మార్చి 14 (పి.టి.ఐ.)

ఇండియాపై చైనా జరిపిన దురాక్రమణ ఒక్క ఇండియాకే గాక స్వాతంత్ర్య కాముక దేశాల కన్నిటికీ కూడా ఆందోళనకర మైనదని సైప్రస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కచుక్ నేడు అన్నారు.

అయిన ఇక్కడ జాతీయ రక్షణ ఎకాడమి కెడెట్లను ఉద్దేశించ ప్రసంగిస్తూ ఇండియా దీర్ఘకాల పోరాటం అనంతరం స్వాతంత్ర్యాన్ని పొందినదని, ఇప్పుడు దురాక్రమణను ఎదుర్కొనవలసి వచ్చినదని తన స్వాతంత్ర్యానికి ఏర్పడిన ప్రమాదాన్ని ప్రతిఘటిస్తున్న ఈ సందర్భంలో ఇండియా పట్ల సైప్రస్ సంపూర్ణ సానుభూతిని తెలియజేస్తున్నదని డాక్టర్ కచుక్ అన్నారు.

సైప్రస్ రక్షణ మంత్రి శ్రీ ఉస్మాన్ ఊరికి మాట్లాడుతూ సైప్రస్ చాలా చిన్న దేశమని ఇక్కడ జాతీయ రక్షణ ఎకాడమీవంటి ఎకాడమీ సైప్రస్‌లో లేదని అన్నారు.

సైప్రస్ నుండి కొందరు కేడెట్లను ఇక్కడికి పంపినట్లయితే శిక్షణ పొందడంతోపాటు ఇక్కడి ప్రజల ఆచార వ్యవహారాలను తెలుసుకోవడానికికూడా అవకాశం ఉండగలదని ఆయన అన్నారు.

ఎయిర్ వైస్‌మార్షల్ కే. యల్ సోంధీ అతిథులకు స్వాగతం చెప్పారు.

రష్యా ఆరోపణపై అమెరికా దర్యాప్తు

వాషింగ్‌టన్, మార్చి14 రాయిటర్)

సోవియట్ ట్రాలర్-రెఫ్రిజరేటర్ నౌకపై మార్చి 8వ తేదీన పర్షియా తీర సమీపంలో అమెరికా యుద్ధ నౌకలు కాల్పులు జరిపాయన్న ఆరోపణపై దర్యాప్తు జరుపుతున్నట్టు నిదే కాంగ్రెస్ ప్రకటించినది.

1,580 కోట్ల డాలర్ల సైనిక సమీకరణ బిల్లుకు ఆమోదం

వాషింగ్‌టన్, మార్చి 14 (రాయిటర్)

అమెరికా ప్రతినిధి సభ నేడు 1580 కోట్ల డాలర్ల సైనిక సమీకరణబిల్లును ఆమోదించినది. అర్ ఎస్ 70 సూపర్ సానిక గూఢచారి యుద్ధ విమానాల అభివృద్ధిసమస్యపై సభలో వివాదం చేలరేగినది.

పాలక వ్యవస్థ విజ్ఞప్తిని శాదని రక్షణ శాఖ సిద్ధపరచదలచిన మూడు ఆర్ ఎస్ 70 విమానాలకు మరో రెండు విమానాలను చేర్చడానికి గాను ఆ బిల్లులో 96 ×7 00,000 డాలర్ల మొత్తాన్ని చేర్చినది. అయితే కెన్నెడీ శాని ఆయన కార్యదర్శి శాని ఈ నిధుల కార్యక్రమాన్ని త్రోసివేయవచ్చు. ఈ శాసనం వల్ల రక్షణ వ్యయానికి గరిష్ఠ పరిమితి నిర్ణయమవుతుందే తప్ప కేటాయించిన మొత్తమంతా వినియోగించుకోవాలనేది కాదు.

చాంగ్ కై షెక్ ముఠాతో ఇండియా భుజం కలుపుతున్నదట

చైనా తాజా ఆరోపణ

పెకింగ్ మార్చి 14 (రాయిటర్)

భారత దేశంలో "చాంగ్ కై షేక్ స్పెషల్ ఏజంట్ల ముఠా" కార్యకలాపాలపై చైనా ఆక్షేపణకు ఇండియా ఇచ్చిన సమాధానాన్ని చైనా త్రోసిపుచ్చినట్టు నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఇండియా తనను సమర్థించుకొంటూ చేసిన వాదన అసత్యవ్యవహారంగా ఉన్నదని నవచైనా వార్తాసంస్థ పేర్కొన్నది.

భారతదేశంలోని కోమింటాంగ్ చైనావారి "నిర్మాణాత్మకమైన కార్యకలాపాల"పట్ల వారు ఆమోదించిన చైనా వ్యతిరేక "తీర్మానాన్ని" పెకింగ్‌లోని భారత దౌత్య కార్యాలయ ప్రతినిధులు ప్రచురించడంపట్ల గత డిసెంబరు 29వ తేదీన చైనా ఆక్షేపణ తెలిపింది.

ఇండియా సమాధానాన్ని త్రోసిపుచ్చుతూ చైనా పంపిన లేఖలో ఈ ప్రతినిధిబృందం పేర్కొన్నట్టు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

నేడే చూడండి !

గృహస్థి (జెమినీ కలర్)

ఇప్పుడు దిగ్విజయంగా నడుస్తోంది

ప్యాలెస్-హైదరాబాద్

అజంతా-సికిందరాబాద్

రోజు 3 ఆటలు:

3-30, 6-30, 9-30

అజంతా టాకీసులో స్త్రీలకు ప్రత్యేక స్థలంగలదు

BHAGWATI RAFFLE

S.B.CHARITY FUND, DEWAS (M.P.)

మధ్య ప్రదేశ్ ప్రభుత్వంచే నెం. 2572-2213/1- X/62 - 17-8-62 క్రింత అనుమతి పొందినది.

శ్రీమల్ హర్‌స్మృతి మందిర్‌లో

(అసెంబ్లీ హాలు) దేవాస్ (మ. ప్ర)

ఇండోర్ డివిజన్ కమిషనరు

ఎమ్. పి, శ్రీ వత్సవద్వారా

1963 జనవరి 28వ తేదీన బహిరంగంగా 108వ "డ్రా జరిగినది.

మొదట బహుమతి రు. 50 000 గెలుపొందినవారు : శకుంతలారాణి, కేరాఫ్ రామ్ రతన్, 116 రామ్‌నగర్, షాజహాన్‌పూర్, (యు. పి.) టికెట్ నెం. ఎఫ్.ఎఫ్, 4180.

రెండవ బహుమతి రు. 12,000 గెలుపొందినవారు: శ్రీ జయదయాళ్ తండి తిర్థాసింగ్ జట్, బ్రహ్మపూర్ గ్రామం, మూంగ్ లూర్ పి. ఓ. సహారాన్‌పూర్ జిల్లా యు, పి టికెట్ నెం. ఇ. ఎమ్. 2944.

మూడవ బహుమతి రు. 5,000 గెలుపొందినవారు : శ్రీ కుందన్ సింగ్, కేరాఫ్ పూరణ్ సింగ్, డి. వి. ఓ. ఆఫీసు, వ. రైల్వే. రజౌం (మధ్యప్రదేశ్) టికెట్ నెం. డి. కె. 2922

ఇదే విధంగా 107వ "డ్రా"లో మొదటి బహుమతి రు. 50 000 బీబీసాలో, తేలాకి మహమద్ ఇస్లామ్. సాగర్ పోబ్రా, పి ఓ. పెటియా, చంపారన్ జిల్లా బీహార్, లభించినది. టికెట్ నెం. పాన్. బి. 6587.

రెండవ బహుమతి రు. 12,000 మృత్యుంజయ సర్కార్, 105 అప్పర్ . చిత్ పూర్ రోడ్, కలకత్తా-6, టికెట్ నెం. బి. ఇ. 1901.

1963 మే 19వ తేదీన జరుగబోయే మా గ్యారంటీ అయిన

రు. 50,000

మొదటి బహుమతిని పొందండి

ఆఖరు తేదీ 15-4-63

ఒక టికెట్టుకి రు. 1 -- 12 టికెట్లకు పెయిడ్ పారంకు రు 8

మీ చందాలను పోస్టల్ ఆర్డరుద్వారాగాని మనిఆర్డరుద్వారాగాని పంపండి

ఇష్టమున్నవారు లీఫ్ డిస్ట్రిబ్యూటర్ షిప్. డిస్ట్రిబ్యూటర్ షిప్, లేక ఏజన్సీ కోరం చెంటనే వ్రాయండి.

ఫారములు ఉచితంగా దొరుకును- లేక మీ స్థానిక ఏజంట్లతో సంప్రదించండి,

THE HONY. SECRETARY, S.B.CHARITY FUND, DEWAS (M.P.)

బాజారు సరళి

కొత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ : 41255

200 కిలోగా 9ముల తూకం

గురువారం 14-3-1963

వన్నబియ్యం కొ	50-00	60-00
వన్నబియ్యం పా	60-00	75-00
దొడ్డు బియ్యం	47-00	49-00
వరంగల్ సూపర్ ఫైన్	74-00	81-00
అక్కుళ్ళు కొ	45-00	50-00
19 కెం బి	50-00	54-00
24 కెం బి	64-00	65-00
యం కె. కె.	—	63-00
కుసుమ బి,	49-00	58-00
ఢిల్లీ బోగాలు	62-00	63-00
కె. 12 బి	60-00	61-00
తెల్ల జొన్నలు	40-00	42-00
చట్టి " 2 రు	25-00	32-50
పచ్చ "	31-50	32-50
పసుపు	122-00	123-00
పెద్ద కందులు	48-50	54-50
ఎర్ర కందులు	40-00	43-50
పెసలు	36-00	42-00
మినుములు	58-00	64-00
శెనగలు	41-50	42-50
ఉలవలు	24-50	25-50
వెల్లం	55-00	61-00
మిర్చి	150-00	281-00
చింతపండు కొ	45-00	65-00
చింతపండు ఉల్లిగడ	20-00	24-50
గోధుమలు బి	55-00	60-00
ఎర్ర గోధుమలు	38-00	44-00
మక్క	52-00	55-50
కుసుమలు	44-00	45-00
నువ్వులు	85-00	115-00
యిలాతి పలుకు	62-00	63-00
పెద్ద యిలాతి	90-00	92-00
అముదాలు	53-75	55-75
పత్తి గింజలు	33-00	36-25
సూనా	14-75	15-00
పెద్ద కందిపప్పు	69-00	70-00
చన్న కందిపప్పు	58-00	61-00
మినుప పప్పు	85-00	90-00
పెసర పప్పు	61-00	64-00
శెనగ పప్పు	52-00	54-00
తిరి పెసర పప్పు	73-00	75-00
ఆముదపు పప్పు	40-00	43-00
ఆనియాలు	57-35	70-00
ఇలాతి తాయ		

దెబ్బడ భూమయ్య

ఫోన్